ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 326 పేజీలు : 8+16 వెల : 6.50


లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి తమిళిసై రెడీ!

కొత్త క్రిమినల్ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర

7లో



సోమవారం భారీ పొగ మంచులో మునిగిన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం

# ముంచిన మంచువాన

దేశ రాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాలను కమ్మేసిన పొగమంచు

కంటికెదురుగా కానరాని దృశ్యాలు

**విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం**

శంషాబాద్‌లో పలు విమానాలు నిలిపివేత, దారిమళ్లింపు



**హైదరాబాద్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సోమవారం తెల్లవారుజాము నుంచి పదిగంటల వరకు పొగమంచు తీవ్రత అధికంగా ఉంది. దీనితో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఇక్కడి నుంచి బయలుదేరాల్సిన విమానాలు ఆలస్యంగా వెల్లడంతో పాటు పలు విమానాలను దారి మళ్లించి ఇతర ఎయిర్‌పోర్టులలో ల్యాండింగ్ చేయించారు. మూడు విమానాలను విజయవాడకు సమీపంలోని గన్నవరంలోని ఎయిర్‌పోర్టుకు తరలించారు. చండీగఢ్, గోవా, తిరువనంతపురం నుంచి ఈ మూడు మూడు విమానాలు ఉదయం సమయంలో హైదరాబాద్‌కు చేరుకున్నాయి. రన్‌వే స్పష్టంగా కనిపించక పోవడంతో వాటిని గన్నవరంలో అత్యవసర ల్యాండింగ్ చేయించారు. ఇక బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మరో విమానాన్ని తిరిగి బెంగుళూరుకు మళ్లించి అత్యవసర ≫2

# 29న మేడిగడ్డకు మంత్రుల బృందం

## ప్రాజెక్టు అవకతవకలపై పరిశీలన

## అక్కడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

**హైదరాబాద్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అక్రమాలపై తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడు పెంచింది. బిఆర్ఎస్ పాలనలో జరిగిన ప్రకృతి విధ్వంసం అక్రమాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ మంత్రులు ప్రత్యేక దృష్టిని సారించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా మంథని భూపాలపల్లి నియోజకవర్గాల పరిధిలోని లక్ష ఎకారాలలో అటవీ విస్తీర్ణం పై నిర్ధాక్షిణ్యంగా గొడ్డలివేటు వేసి నిర్మూలించి పర్యావరణ సమతుల్యతపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం కలిగించారు బిఆర్ఎస్ పాలకులు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల జరిగిన ప్రకృతి ధ్వంసం, అదేవిధాంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా చేపట్టిన నిర్మాణాలపై ప్రజలకు వివరించాలని నిర్ణయానికి వచ్చారు. మేడిగడ్డ తోపాటు కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణ ప్రజలకు గుదిబండగా మార్చిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించాలని మంత్రులు కసరత్తు చేస్తున్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈనెల 29న హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి కాళేశ్వరం చేరుకుంటారు. మేడిగడ్డ బ్యారేజి వద్ద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేయనున్నారు. ప్రాణహిత, కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలు కాళేశ్వరంనిర్మాణం వల్ల జరిగిన ఆర్థిక, పర్యావరణ, సామాజిక లాభానష్టాలు బేరిజువేసి ప్రజల్లోకి ≫2

# గ్రూప్-2 పరీక్షలు వాయిదా?

ఇంకా ఎలాంటి ఏర్పాట్లు చేయని టిఎస్‌పిఎస్‌సి 3లో



మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ


# నేడు ఢిల్లీకి సిఎం, భట్టి

## ప్రధాని మోడీతో భేటీ

**పార్టీ అధిష్ఠానంతోనూ చర్చలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్25:** రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారి ప్రధాని నరేంద్రమోడీని కలవబోతున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ≫2

# అందరి చూపు సింగరేణిపైనే!



## అక్కడ పాగా వేసేందుకు కాంగ్రెస్ తీవ్ర కసరత్తు

పోటాపోటీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, కూనంనేని ప్రచారం

పట్టు నిలుపుకొనడానికి బిఆర్ఎస్ తాపత్రయం

**ముగిసిన ప్రచారం, రేపే పోలింగ్.. లోక్‌సభ ఎన్నికలకు ఇది సెమీఫైనల్**

**హైదరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో తన సత్తా చూపాల్సిన అనివార్యత నెలకొంది. త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలకు సెమిఫైనల్‌గా సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలు పరిభ్రమించాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రాష్ట్రప్రభుత్వం ఎన్నికైందని మూడు నెలల పాటు సింగరేణి ఎన్నికలు వాయిదావేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసినా హైకోర్టు తోసిపుచ్చింది. దీనితో తెలంగాణలోని 32 భూగర్భ ఉపరిత బొగ్గు గనులు, 27 అండ్‌గ్రౌండ్ బొగ్గు గనులలో పనిచేసే కార్మికుల సంఘాల గుర్తింపు హోదా ప్రకటించేందుకు ఈనెల 27న సింగరేణి ఎన్నికలు జరుగబోతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంకు చివరి రోజైన సోమవారం బొగ్గుగనుల వద్ద సుడిగాలి పర్యటనతో పార్టీ అనుబంధ కార్మిక సంఘంకు ఐఎన్‌టియుసిని ఓటు వేయాలని ప్రచారంచేశారు. మరోవైపు మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావులు కూడా కార్మిక క్షేత్రాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం గుర్తింపు సాధించేందుకు ప్రయత్నం చేశారు. గత ఏడు ఏళ్ళుగా నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అలియాస్ బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం రెండు పర్యాయాలు గుర్తింపు సంఘంగా హోదా సాధించింది. సింగరేణిలోని 11 డివిజన్లలో 10 డివిజన్లు తెలంగాణ రాష్ట్రసమితి కార్మిక అనుబంధ సంఘం టిబిజికెస్ గెలుపొందింది. కార్పొరేట్ డివిజన్ కొత్తగూడంలో మాత్రమే ఏఐటియుసి మాత్రమే ఉనికి ఆనాడు కాపాడుకొంది. 11 డివిజన్లలో 39809 మంది కార్మికులు ఓటువేసి గుర్తింపు కార్మికసంఘంను ఎన్నుకోనున్నారు. ప్రస్తుతం టిబిజికెఎస్ ఆనాటి శోభను కార్మికుల్లో కలిగిలేదు. ఏఐటియుసి 11 డివిజన్‌లలో పట్టు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్, సిపిఐపార్టీలు ఈ న్నికలలో హోరాహోరిగా ≫2





**HYDERABAD: SECUNDERABAD,** AUTOFIN: 8885040011 | **MADHAPUR,** GEM: 9912458000 | **KHARMANGHAT,** KALYANI MOTORS: 9100102750 | **HIMAYATNAGAR,** MITHRA: 9949213607 | **MEDIPALLY,** MITHRA: 7799886249 | **NACHARAM,** 7386780127 | **SOMAJIGUDA,** RKS: 9848866685 | **MALAKPET,**RKS: 9866819121 | **KUSHAIGUDA,**RKS: 9542117795 | **KOMPALLY,**RKS: 9553395533 | **BACHUPALLY,** SAI SERVICE: 9160851515 | **GACHIBOWLI,** JAYABHERI AUTOMOTIVES: 7799758228 | **HAYATNAGAR,** JAYABHERI: 9281054821 | **VARUN MOTORS - VANASTHALIPURAM,**: 7995024751 | **LB NAGAR**: 7337545084| **BEGUMPET:** 9160350250 | **MADHINAGUDA:** 7981627479 | **HABSIGUDA:** 9052379797 | **B.N.REDDY NAGAR**: 9640491042| **BANJARAHILLS**: 9989474453 | **SERILINGAMPALLY,** PAVAN MOTORS: 7995013112 | **SHAMSHABAD,** ADARSHA AUTOMOTIVE: 9603726633 | **TRIMULGHERRY,** ACER: 9154073240 | **OLD ALWAL,** ADARSHA AUTOWORLD:6309888308 | **KARIMNAGAR:** ADARSHA AUTOWORLD: 7337442380 | VARUN MOTORS: 9640248417 | ADARSHA AUTOMOTIVES: 7799784428 **WARANGAL:** ADARSHA AUTOMOTIVES: 8886236633 | WIN MOTORS: 9160170946 | ADARSHA AUTO WORLD: 8121008962 **NALGONDA:** PAVAN MOTOR: 8790902165 | **NIZAMABAD:** VARUN MOTOR: 8886622323 | **MAHABUBNAGAR:** SRI JAYARAMA MOTOR: 9642826963.




ఒడిశాలోని పూరీ సముద్రతీరంలో క్రిస్మస్ సందర్భంగా సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పం

# గిన్నిస్‌కు 'సైకత' శాంతాక్లజ్

## 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల వెడల్పుతో రూపొందించిన సైకత శిల్పం

### శిల్పి సుదర్శన్ పట్నాయక్‌ను అభినందించిన గిన్నిస్ బుక్

**భువనేశ్వర్, డిసెంబరు 25:** సైకతశిల్పిగా పేరుపడిన ఒడిశా శిల్పిసుదర్శన పట్నాయక్ ఈసారి ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. 20 అడుగుల ఎత్తున క్రిస్మస్‌డే సందర్భంగా ఆయన పూరిలోని బ్లూఫ్లాగ్‌లో భారీ శాంతాక్లాజ్ విగ్రహాన్ని రూపొందించారు. రెండు టన్నుల ఉల్లిగడ్డలను కూడా ఈ విగ్రహం ఏర్పాటుకు వినియోగించినట్లు తెలిపారు. 100 అడుగుల పొడవు, 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు.

ప్రతి ఏటా క్రిస్మస్‌రోజున ఒక ప్రత్యేకతను రూపొందిస్తామని ఈసారి భారీ శాంతాక్లాజ్ విగ్రహాన్ని రూపొందించినట్లుతెలిపారు. అంతేకాకుండా విగ్రహం దిగువభాగంలో పుడమిని హరితంచేయండి, మొక్కలను బహూకరించండి అన్న సందేశం కూడా ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఈ సందేశం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మరిన్ని మొక్కలు నాటాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. పరానయవరణ మార్పులు ఎలా ఉన్నాయో మనందరికీ తెలుసునని అందువల్లనే మరిన్ని మొక్కలు నాటాలన్నారు. ఈ శిల్పాన్ని పూరినతచేసేందుకు ఎనిమిది గంటలుపట్టిందని, ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో మానవాళికి క్రిస్మస్ శుభాకాంక్షలు చెపుతూ ఈ శిల్పం తయారుచేసినట్లు తెలిపారు. ఉల్లిగడ్డలు, ఇసుకతోనే రూపొందించినట్లు చెప్పారు.

# 29న మేడిగడ్డకు మంత్రుల బృందం

గత ప్రభుత్వ విఫల ప్రయోగంపై బలంగా తీసుకొని వెళ్ళి ప్రజల మధ్య తీవ్రమైన చర్చజరిగేందుకు ఒక ప్రయత్నంచేయబోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం కొత్త ఆయకట్టు స్థిరీకరణ వివరాలు కూడా వెల్లడించనున్నారు. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమయ్యే విద్యుత్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిల సమస్యలు, వాటి పరిష్కాలు తదితరఅంశాలపై సమీక్ష చేయనుంది.

పవర్ పాయింట్ ప్రజెంటెషన్ అనంతరం మంత్రులు మేడిగడ్డ,అన్నారం బ్యారేజిలను పరిశీలించనున్నారు. మంత్రుల పర్యటన సంబంధించి నిర్మాణ సంస్థలకు సబ్ కాంట్రాక్టర్లలకు, ఈ నిర్మాణంలో సంబంధం ఉన్నవారందరికి సమాచారం ఇచ్చి సమీక్షలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఇఎన్‌సి ఆదేశించింది.

# అందరి చూపు సింగరేణిపైనే!

పోరాడుతున్నాయి. ఎలాగైనా సింగరేణిపై తమ అనుబంధకార్మిక సంఘం ఐఎన్‌టియుసి పట్టు సాధించాలని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు తీవ్ర ప్రయత్నం చేసింది. సింగరేణి ఎన్నికలు 11 అసెంబ్లీ సెగ్మంట్లలో ఉన్న బొగ్గు గనులలో జరుగతున్నాయి.

పెద్దపల్లి, మంథని, రామగుండం, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలో ఆర్‌కెసి, మందమర్రి, ఎస్‌టిపిబి, భూపాలపల్లి, ఆర్‌జి-1, ఆర్‌జి-2, ఆర్‌జి-3, కొత్తగూడెం, మణుగూర్, శ్రీరాంపూర్ డివిజన్లలో హోరాహోరిగా చివరి ప్రచారం జరిగింది. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘానికి జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల అనుబంధ కార్మిక సంఘాలతో పాటు 13 కార్మిక సంఘాలు పోటీ పడుతున్నాయి. దోస్‌మేరా దోస్ అంటూ చేట్టపట్టాలువేసుకొని 27రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన రెండు జాతీయ పార్టీలు వాటి అనుబంధ కార్మిక సంఘాలైన ఐఎన్‌టియుసి, ఏఐటియుసిలను వేరువేరుగా బరిలో దింపాయి.

టిజిబికెఎస్ మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నది. సోమవారం ఐఎన్‌టియుసి తరుపున రాష్ట్రమంత్రులు రంగం ప్రవేశంచేసి సింగరేణి ఎన్నికలపై సాధరాణ ప్రజల దృష్టిని కూడా ఆకర్షించేలా చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఐఎన్‌టియుసి, ఏఐటియుసి లమధ్య ప్రచారయుద్ధం కొనసాగింది.

ఐఎన్‌టియుసి తరుపన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం తరుపన కూనంనేని సాంబశివరావు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వారిద్దరూ కూడా సింగరేణి ప్రధాన కార్యాలయంలోనే తమ ఎన్నికల ప్రచారం చేస్తుండటంతో ఉద్రిక్తత వాతావర్ణం నెలకొంది. సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగించాలని సింగేణి డైరెక్టర్ బలరాంనాయక్ తెలిపారు.

**సొంత ఇంటి కలపై ఐటి మంత్రి శ్రీధర్‌బాబు ఫోకస్**

సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కలను తీరుస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కార్మికులకు హామి ఇచ్చారు. శ్రీధర్ బాబు ఆర్జీ -3పరిధిలోని ఎల్పీపి, ఓసిపి1, ఓసిపి2 బొగ్గగనుల వద్ద కాంగ్రెస్ అనుబంధ సంఘమైన ఐఎన్‌టియుసి తరుపున సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు.

ఓపెన్ కాస్ట్ గనుల కంటే అండర్ గ్రౌండ్ బొగ్గగనులను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషిచేస్తామని మంత్రి హామి ఇచ్చారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, జి.వివేక్ వెంకటస్వామి, విజయ రమణారావు, తోపాటు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రచారంలో పాల్గొన్నారు.

శ్రీధర్ బాబుతో సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కార్మికుల సమస్యల పరిష్కారం కు హైపర్ కమిటీ వేస్తామని కార్మికుల మనసు గెలుచుకొనే ప్రయత్నం చేశారు. ఏఐటియుసి తరుపన సిపిఐ నాయకులు నారాయణ, చాడవెంకటరెడ్డి వంటి ప్రముఖులు ఉధృతంగా ప్రచారం చేశారు.

**ఇరువై లక్షల రూపాయల వడ్డీలేని రుణం ఇస్తాం : పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సింగరేణి కార్మికులకు ఇంటి స్థలం తోపాటు 20లక్షల రూపాయల వడ్డీలేని రుణం ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామి ఇస్తూ కార్మికుల మనసు గెలుచుకొనే ప్రయత్నం చేశారు. సింగరేణిలో ఖాళీగా వున్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని నిర్మిస్తామని, కారుణ్య నియామకాలు ఏలాంటి డబ్బులు వసూలు చేయకుండా చేపడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ హామి ఇస్తూ ఇల్లందు, కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారం చేశారు. సింగరేణి దినోత్సవం రోజున సెలవు ప్రకటిస్తామని, మహిళా కార్మికులకు అండర్‌గ్రౌండ్ లో దిగకుండా బయటనే ఉద్యోగవిధులు వుండేలా చూస్తామని ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలిపారు.

**లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ప్రాధాన్యత సంతరించిన ఎన్నికలు**

లోక్‌సభ ఎన్నికలు తర్వలో జరుగబోతున్న తరుణంలో సింగరేణి ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత నెలకొంది. ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు విడివిడిగా పోటీ పడుతున్నాయి. ఉత్తర తెలంగాణ పార్లమెంటు స్థానాలపై ఈ కార్మిక సంఘాల ఎన్నికలు ప్రభావం చూపుతాయి.

సింగరేణిలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన ప్రజలు కార్మికులుగా మినిస్టీరియల్ స్టాఫ్‌గా ఉద్యోగాలు చేస్తూ ఉంటారు. ఇటివల అసెంబ్లీ ఎన్నికల తరువాత ఓటర్ల మనోభావాల్లో ఏమైనా మార్పు సంభవించిందా అలాగే కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నదా అనే పరిస్థితికి ఈ ఎన్నికలు దర్పం పడుతుంది.

# న్యూఇయర్ సందర్భంగా జనవరి ఫస్ట్ హాలిడే

### ఫిబ్రవరి 2వ శనివారం వర్కింగ్ డే

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరం సెలవును ప్రకటించింది. జనవరి 1వ తేదిని సాధారణ సెలవుగా పేర్కొంది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 జనవరి 1వ తేదీన కొత్త సంవత్సరం రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఫిబ్రవరి రెండవ శనివారం సెలవును రద్దు చేయాలని నిర్ణయించింది.

# రాష్ట్రంలో తాజాగా 10 పాజిటివ్ కేసులు

## హైదరాబాద్‌లో 9, కరీంనగర్‌లో 1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్25:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 989 కరోనా పరీక్షలు చేయగా 10 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ బులిటెన్ విడుదల చేసింది. కొత్తగా నమోదైన కేసుల్లో హైదరాబాద్‌లో 9, కరీంనగర్ ఒక్క కేసు నమోదైంది. ఒక్కరోజు వ్యవధిలో కరోనా నుంచి ఒకరు కోలుకోగా... మరో 55 మంది ఐసోలేషన్‌లో ఉన్నట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. మరో 12 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్య శాఖ పేర్కొంది. తెలంగాణలో ఇప్పటి వరకు జెఎన్.1 సబ్‌వేరియంట్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్ తెలిపారు. ప్రజలుఎవరూ భయపడాల్సి న అవసరం లేదన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో మాత్రం తెలంగాణలో రెండు జెఎన్.1 సబ్‌వేరియంట్ కేసులు నమోదైనట్లు పేర్కొనడం గమనార్హం. కాగా రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన కరోనా కేసులు 8లక్షల 44వేల 558కి చేరింది. ఇందులో ఇప్పటి వరకు రివకరీల సంఖ్య 8లక్షల 40వేల 392కి చేరింది. కొత్తగా ఎవరూ కరోనా వల్ల మరణించలేదు. మొత్తం మరణాల సంఖ్య 4,111గా నమోదైంది.

# సిఎం రేవంత్‌రెడ్డికి స్వల్ప అస్వస్థత

**హైదరాబాద్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జలుబు దగ్గు, జర్వం తో ఆయన ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు కోవిడ్ కొత్త రకం జెఎన్1 విస్తరిస్తుండటంతో అధికారులు ఆయనకు కోవిడ్ పరీక్షలు కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసంకు పరిమితమై విశ్రాంతి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంకు చేరుకున్న వైద్యులు ఆర్టీపిసిఆర్ టెస్టులతో పాటు వైద్య పరీక్షలు కూడా చేశారు.



క్రిస్మస్ సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలో క్రైస్తవ మత పెద్దలతో సమావేశమైన ప్రధాని మోడీ

# ముంచిన మంచువాన

ల్యాండింగ్ చేయించారు. ముంబయ్ నుంచి వచ్చిన విస్తారాకు చెందిన మరో విమానాన్ని తిరిగి ముంబయ్‌కు పంపించారు, ఎయిర్ ఇండియా, విస్తారా, స్పైస్‌జెట్, స్టార్ అలయన్స్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లకు చెందిన పలు విమానాలను దారి మళ్లించారు. హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పాటు దట్టంగా పొగమంచు అలుముకోవడంతో రోడ్డు మార్గంతో పాటు విమానాలకు కూడా తీవ్రస్థాయిలో అంతరాయం కలుగుతోంది. దట్టమైన పొగమంచు కారణంగా రన్‌వే విజిబులిటీ లేకపోవడంతో విమానాలను దారి మళ్లించినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాలు దారిమళ్లించడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విమానంలో వచ్చే వారిని స్వాగతించేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన వారు అయోమయానికి గురయ్యారు. మస్కట్, రియాద్, ముంబై, జెడ్డా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విమానాలను కూడా దారిమళ్లించారు. వీటిని బెంగళూరు, నాగపూర్, గన్నవరం, ముంబయ్ విమానాశ్రయాలకు మళ్లించారు. మరికొన్ని విమానాలను షెడ్యూల్ మార్చి పొగమంచు తీవ్రత తగ్గిన తరువాత ఎయిర్‌పోర్టుకు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**పలు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం**

దేశ రాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాలను పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలో ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఈ కారణంగా రహదారిపై ప్రయాణాలు అత్యంత కష్టంగా మారాయి. మరోవైపు పాలం విమానాశ్రయంలో ఎదురుగా కొద్ది మీటర్ల దూరంలో ఉన్న వస్తువులు కూడా కనిపించనంత దట్టంగా పొగ మంచు కమ్ముకుంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ఇక్కడ రన్‌వేపై విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. దీంతో అత్యవసరంగా టేకాఫ్ కావాల్సిన విమానాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. పలు జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి వస్తున్న పలు విమానాలను దారి మళ్లించారు. ప్రయాణికులు ఫ్లైట్ స్టేటస్‌ను తరచూ చెక్ చేసుకోవాలని స్పైస్‌జెట్ కోరింది. పొగమంచు వల్ల తమ సేవలపై ప్రభావం పడుతోందని వెల్లడించింది. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లోని వివిధ ఎయిర్‌పోర్టుల్లో కూడా విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. అమృత్‌సర్, ప్రయాగ్‌రాజ్, జైసల్మేర్, ఆగ్రా, గ్వాలియర్ విమానాశ్రయాల్లో ఈ పరిస్థితి నెలకొంది. సఫ్దార్‌గంజ్‌లో 200 మీటర్లు, షిల్లాంగ్ విమానాశ్రయంలో 300 మీటర్ల విజిబిలిటీ ఉంది. ఇక హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తున్న కొన్ని విమానాలను కూడా తక్కువ విజిబిలిటీ కారణంగా దారి మళ్లించారు. దట్టమైన పొగమంచు కారణంగా సోమవారం ఉదయం 6 గంటలకు దిగాల్సి న బెంగళూరు, ముంబై విమాన సర్వీసుల ల్యాండింగ్‌కు ఎటిసి అధికారులు అనుమతించలేదు. మరో మూడు విమాన సర్వీసులను గన్నవరం మళ్లించారు. ఢిల్లీలో చలి తీవ్రత పెరగడంతో నిరాశ్రయులు షెల్టర్లలో తలదాచుకోవాలని అధికారులు సూచించారు. ఆర్కేపురం, మునిర్కా, లోధి రోడ్, రింగ్ రోడ్, ఎయిమ్స్ వద్ద దట్టమైన పొగమంచు కురిసింది. ఇక రాజధానిలో గాలి నాణ్యత అత్యంత దారుణంగా ఉంది. సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్ ఏక్యూఐ సూచి 400 పాయింట్లుగా నమోదైంది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి తె.6.02, మృగశిర రా.10.21,
వర్జ్యం లేదు, దు.ఉ.8.47-9.32,
2) రా.10.50-11.42
శుభసమయం ఉ.7.00-7.40, మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలను ముమ్మరం చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు.

**వృషభం :** ఆర్థికంగా బాగుంది. రావాల్సిన ప్రయోజనాలకు ప్రయత్నాలు ముమ్మరం

**మిథునం :** వృత్తి, ఉద్యోగాల పరంగా పురోభివృద్ధి గోచరిస్తోంది. నిర్మొహమాట వైఖరి లాభిస్తుంది.

**కర్కాటకం :** దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా సంఘటలు చోటు చేసుకుంటాయి.

**సింహం :** కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడానికి గాను సమాలోచనలు ప్రారంభిస్తారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి.

**తుల :** అపార్థాలు పొరపాట్లు చోటు చేసుకోకుండా ముందుచూపుతో వ్యవహరించండి.

**వృశ్చికం :** పెన్షన్ తాలూకు వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి.

**ధనుస్సు :** ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో చికాకులు ఏర్పడతాయి. చాలా వరకు అనుకూలంగానే ఉంది.

**మకరం :** కొనుగోళ్ళు, చిన్నపాటి పెట్టుబడులు, ధనవ్యయానికి కారణం అవుతాయి.

**కుంభం :** అనుకూలమైన బదిలీ లేక ఉపకరించే రాయితీలు లభిస్తాయి. ఋణాలను చేస్తారు.

**మీనం :** న్యాయపరమైన అంశాలు ఆశించిన స్థాయిలో ఉండవు. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు ఢిల్లీకి సిఎం, భట్టి

సిఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి మంగళవారం ఆయన ఢిల్లీ వెళ్లనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయఇ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ ఖరారు కావడంతో మంగళవారం సాయంత్రం 4-30 గంటలకు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలవనున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత మొదటిసారి ప్రధాని నరేంద్రమోడీతో సమావేశం అవుతున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విభజన హామీలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు... కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులపై ప్రధానితో చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో ఎటువంటి గొడవలు, బేషజాలకు పోకుండా సఖ్యతతో మెలగాలని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే అసెంబ్లీ వేదికగా పేర్కొన్నారు. ఢిల్లీ వెళ్తున్న సందర్భంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ పెద్దలను కూడా సిఎం రేవంత్‌రెడ్డి కలవనున్నారు. ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఆసక్తిచూపుతున్న నాయకులు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో తాజా రాజకీయాలు, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులు అంతా నామినేటెడ్ పోస్టుల కోసం వేచి చూస్తున్నారు. దీంతో 50కి పైగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాల్సి నవి ఉండటంతో పార్టీ కోసం పని చేసిన వారితో పాటు టిక్కెట్లు త్యాగం చేసిన నాయకులకు కూడా పదవులు ఇచ్చేందుకు గత కొన్ని రోజులుగా పార్టీలో అంతర్గతంగా కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారంనాడు ఢిల్లీ వెళ్లనున్న సిఎం, డిప్యూటీ సిఎంలు కాంగ్రెస్ పెద్దలతో సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులను వివరించనున్నారు. 28న నాగ్‌పూర్‌లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో సిఎం, డిప్యూటీ సిఎంలు పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసే ముందు కాంగ్రెస్ పెద్దలతో భేటీ సందర్భంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన విషయంపై కాంగ్రెస్ పెద్దలతో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చర్చించనున్నారు. అయితే వీటిని భర్తీ చేయాలంటే ముందుగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉందనే విషయాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఆరు ఎమ్మెల్సీ పోస్టులకు కూడా అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.... వీటన్నింటిపై సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి మంగళవారంనాటి పర్యటనలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో 12కు తగ్గకుండా ఎంపీలు గెలిచేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర నాయకత్వం సమాయత్తం అవుతోంది. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే మార్పు, కొత్తగా ఇన్‌చార్జి బాధ్యతలు దీపాదాస్ మున్షీకి అప్పగించడం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:25/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 471338
2nd Prize Rs.7000/- 17139
3rd Prize Rs.3500/-
14514 21352 44304 52986 68834
73582 89313 89387 91784 97731
4th Prize Rs.200/-
0644 1791 1811 2022 2511 3465 3789
4225 6207 7785
5th Prize Rs.100/-
0543 1052 2223 2258 2811 2860 7765
8510 8778 9778
6th Prize Rs.50/-
0137 1239 2659 4463 6131 8068 8789
0140 1242 2742 4687 6137 8202 8854
0173 1263 2837 4728 6306 8248 8867
0454 1291 3186 4858 6441 8300 9492
0758 1311 3371 5128 6709 8319 9648
0830 1376 3444 5224 6740 8339 9650
0887 1478 3446 5235 7166 8403 9787
0910 1566 3795 5352 7334 8438 9874
0911 1757 4017 5416 7403 8441 9899
0929 2176 4020 5645 7484 8466 9927
1041 2284 4084 5695 7504 8474
1060 2395 4153 5825 7505 8639
1074 2420 4157 5975 7560 8779
1118 2495 4171 6002 7827 8782
1222 2555 4433 6054 7956 8785

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 999925
2nd Prize Rs.7000/- 44459
3rd Prize Rs.3500/-
41388 41829 43103 48039 60978
64345 72640 83189 83255 96111
4th Prize Rs.200/-
0805 1169 2511 3052 3317 4202 6201
8907 9158 9296
5th Prize Rs.100/-
1180 5485 5806 6129 6770 7607 8335
8374 8435 9787
6th Prize Rs.50/-
0107 2010 3613 5170 6095 7475 8888
0167 2030 3720 5190 6109 7497 9047
0388 2194 3795 5220 6232 7636 9102
0586 2256 3797 5448 6233 7683 9365
1305 2291 3907 5459 6237 7873 9423
1403 2398 4124 5488 6349 7885 9445
1425 2425 4308 5640 6618 7988 9569
1519 2590 4327 5703 6642 8029 9764
1553 2997 4405 5754 6732 8130 9777
1573 3051 4406 5798 6941 8543 9908
1675 3210 4429 5912 7240 8585
1712 3262 4780 5970 7322 8618
1763 3275 4860 5996 7324 8665
1839 3282 4875 6015 7413 8767
1920 3574 4970 6024 7420 8769

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:25/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 348747
2nd Prize Rs.7000/- 99372
3rd Prize Rs.3500/-
02176 13657 28796 29755 30910
32462 44559 46860 68817 77537
4th Prize Rs.200/-
2488 4174 4407 4768 5255 5773 6382
7774 9204 9338
5th Prize Rs.100/-
0200 1831 2577 5581 5594 6444 7435
8435 8812 9123
6th Prize Rs.50/-
0027 1422 3786 4952 6291 7148 8917
0033 1676 3913 4956 6410 7370 9174
0190 1957 3970 4990 6416 7453 9266
0419 2295 4033 5035 6443 7475 9314
0421 2325 4034 5038 6500 7587 9334
0445 2334 4070 5104 6530 7847 9412
0498 2400 4086 5212 6666 8098 9507
0602 2506 4155 5393 6727 8370 9598
0760 2536 4325 5491 6805 8401 9615
0810 2627 4411 5702 6910 8437 9674
0950 2889 4414 5747 6951 8456
1073 3296 4437 5776 6986 8486
1165 3565 4459 5816 7033 8507
1280 3592 4719 6067 7118 8659
1281 3671 4737 6195 7126 8671

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 124854
2nd Prize Rs.7000/- 87648
3rd Prize Rs.3500/-
14664 15296 19174 22092 27102
37539 39465 45357 67988 89396
4th Prize Rs.200/-
1125 2255 3259 4167 4210 6529 6608
6866 7527 9982
5th Prize Rs.100/-
0802 2343 3241 4035 5364 5479 8637
9074 9491 9603
6th Prize Rs.50/-
0106 1914 2967 4735 5853 7454 9354
0144 1932 3038 4736 6026 7505 9361
0434 2054 3123 4746 6450 7620 9420
0583 2105 3189 4812 6694 7688 9550
0640 2126 3403 4827 6788 7708 9617
0663 2134 3534 4837 6812 7765 9723
0877 2179 3901 4849 6943 8206 9855
1042 2244 3924 4936 6982 8240 9857
1065 2417 4071 5047 7014 8312 9975
1134 2446 4257 5055 7124 8547 9995
1221 2499 4293 5120 7253 8712
1230 2537 4424 5172 7288 8841
1311 2670 4531 5563 7354 8890
1553 2690 4633 5702 7375 8986
1560 2911 4668 5808 7398 9038

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:25/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 219110
2nd Prize Rs.7000/- 15096
3rd Prize Rs.3500/-
10694 28574 39378 55227 56083
60174 82998 84696 87461 99362
4th Prize Rs.200/-
0253 1956 3265 5129 5445 5612 6119
6869 6902 7263
5th Prize Rs.100/-
1052 1233 1257 2627 5073 5550 6507
6568 8007 9269
6th Prize Rs.50/-
0020 1706 3225 4869 6676 7351 9203
0039 1796 3259 4933 6694 7560 9332
0233 1865 3560 5011 6768 7578 9448
0471 1882 3701 5199 6780 7733 9604
0732 1931 3754 5241 6812 8151 9655
0840 2072 4038 5255 6926 8165 9750
0946 2102 4130 5493 6934 8215 9774
1088 2223 4166 5591 7052 8293 9785
1145 2589 4180 5654 7091 8506 9864
1218 2689 4263 5673 7147 8545 9939
1395 2730 4343 5919 7154 8680
1404 2762 4392 6093 7165 8965
1429 3098 4560 6185 7182 9127
1658 3131 4761 6419 7221 9132
1685 3213 4776 6534 7290 9141

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 843500
2nd Prize Rs.7000/- 96330
3rd Prize Rs.3500/-
00141 17238 17855 18723 59636
75153 82629 83206 90904 92001
4th Prize Rs.200/-
1494 1615 1625 3949 5740 5906 6244
6749 7061 7390
5th Prize Rs.100/-
1414 2079 2093 4145 4669 5091 6908
8192 9613 9615
6th Prize Rs.50/-
0023 1243 3224 4597 5847 7896 9074
0026 1393 3369 4642 6081 7962 9255
0336 1454 3524 4782 6095 8307 9461
0354 1481 3624 4883 6165 8317 9502
0394 1586 3689 5035 6278 8509 9574
0565 1629 3777 5104 6346 8513 9731
0703 1749 3835 5266 6399 8614 9740
0706 1853 3894 5267 6456 8682 9839
0742 2095 3976 5515 6484 8771 9922
0831 2256 4166 5527 6745 8861 9985
0895 2261 4240 5567 7163 8883
0972 2574 4260 5696 7415 8921
1183 2627 4271 5749 7569 8995
1210 2697 4348 5805 7604 9031
1219 2817 4579 5827 7801 9070

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:25/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 569253
2nd Prize Rs.7000/- 74079
3rd Prize Rs.3500/-
10565 10821 30085 46573 54774
57809 68507 86127 97661 98958
4th Prize Rs.200/-
0480 0736 1253 1351 3903 4521 4815
5112 7013 7822
5th Prize Rs.100/-
0678 1020 1109 1257 2375 4624 5623
5694 6508 8591
6th Prize Rs.50/-
0023 1662 2638 3997 5971 7602 9153
0077 1728 2673 4002 6008 7656 9321
0208 1852 2695 4262 6117 7799 9391
0512 1911 2788 4315 6151 7968 9393
0595 1920 2833 4365 6179 8003 9507
0676 1981 2859 4632 6234 8034 9630
0763 2064 3110 4900 6249 8080 9816
0806 2211 3114 4979 6528 8178 9861
0891 2440 3197 5216 6755 8234 9893
0931 2446 3563 5223 6806 8517 9970
1084 2516 3565 5239 7211 8752
1199 2521 3585 5274 7353 8839
1291 2570 3674 5298 7463 8854
1444 2604 3756 5524 7488 8922
1474 2613 3919 5560 7536 9130

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 546411
2nd Prize Rs.7000/- 95410
3rd Prize Rs.3500/-
10414 12607 33279 58087 59916
68141 72870 75973 89069 90576
4th Prize Rs.200/-
1959 2271 2430 2778 2801 4369 4461
4499 6299 7681
5th Prize Rs.100/-
0891 2056 6844 6848 7325 7469 8499
9045 9634 9868
6th Prize Rs.50/-
0002 1088 3533 4940 6406 7958 9553
0059 1215 3661 5171 6574 7973 9569
0232 1282 3689 5280 6585 8125 9591
0237 1771 3698 5351 6667 8126 9674
0375 1804 3970 5621 6727 8132 9707
0525 1808 4055 5642 6832 8239 9778
0537 1822 4112 5668 6887 8372 9848
0544 1882 4146 5720 7116 8706 9911
0629 2167 4270 5975 7131 8749 9942
0746 2352 4277 6053 7152 8982 9977
0753 2466 4296 6054 7343 9039
0773 2576 4742 6079 7359 9168
0840 2996 4760 6101 7512 9412
0923 3101 4783 6163 7573 9498
1007 3277 4885 6284 7914 9551

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:25/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 167439
2nd Prize Rs.7000/- 52715
3rd Prize Rs.3500/-
01391 10596 34325 45942 64383
78137 79309 81975 87141 97182
4th Prize Rs.200/-
1812 2302 5124 5985 6263 6537 8831
9215 9488 9731
5th Prize Rs.100/-
0021 0104 1874 2532 3537 4215 4484
5677 6071 8015
6th Prize Rs.50/-
0017 1566 3340 4816 6129 7366 8884
0064 1725 3693 4845 6155 7536 8903
0107 1795 3705 5004 6253 7572 8989
0330 1830 3803 5279 6634 7723 9278
0479 1877 3908 5311 6678 7823 9332
0489 1932 3925 5385 6732 7881 9715
0497 1984 3930 5462 6870 7960 9723
0549 2178 3948 5589 6883 7963 9765
0813 2210 4029 5612 6955 8044 9894
0819 2222 4219 5723 7009 8097 9962
1054 2489 4436 5733 7107 8216
1104 2680 4627 5875 7210 8226
1121 2728 4709 5981 7220 8324
1229 2864 4720 6005 7311 8713
1366 2919 4753 6066 7333 8834

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 443940
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
00587 10979 14339 30826 31851
38137 41184 51898 81358 83135
4th Prize Rs.200/-
0337 1781 4062 5980 6381 6472 8179
8361 8457 8459
5th Prize Rs.100/-
1183 2360 2540 3248 3910 4712 4966
6340 8208 8757
6th Prize Rs.50/-
0180 2091 3218 5117 6689 8017 9043
0584 2133 3441 5127 6771 8107 9098
0586 2182 3493 5139 6776 8134 9109
0719 2283 3500 5210 6798 8298 9330
0764 2314 3577 5263 6851 8302 9389
0944 2345 3761 5376 7039 8334 9518
0994 2426 3829 5550 7100 8371 9591
1063 2459 3847 5671 7232 8434 9827
1094 2555 3945 5735 7310 8469 9994
1175 2646 3972 5917 7402 8687 9995
1247 2712 3978 6306 7414 8707
1277 2927 4090 6418 7497 8743
1351 3044 4702 6609 7846 8831
1642 3160 4895 6635 7856 8883
1663 3200 4935 6670 7965 8923

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:25/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 735686
2nd Prize Rs.7000/- 68975
3rd Prize Rs.3500/-
13899 24457 35353 46262 57101
57618 68689 79654 81999 92599
4th Prize Rs.200/-
2564 2702 2737 3205 5677 5802 6758
7880 9237 9266
5th Prize Rs.100/-
1858 2649 2916 3685 3818 4583 5406
6992 9911 9975
6th Prize Rs.50/-
0025 1743 2975 4554 6461 7939 9080
0151 1918 3051 4957 6540 8034 9094
0260 1995 3061 5310 6655 8226 9191
0288 2012 3144 5496 6671 8254 9209
0401 2017 3195 5752 6782 8270 9245
0502 2052 3445 5925 7193 8278 9478
0526 2142 3504 5940 7204 8291 9481
0666 2166 3564 6025 7406 8543 9778
0764 2229 3604 6032 7408 8692 9815
1005 2403 3955 6188 7452 8740 9931
1035 2415 4093 6337 7471 8882
1130 2451 4153 6370 7589 8885
1334 2610 4282 6408 7607 8943
1465 2739 4469 6414 7612 9012
1479 2917 4530 6425 7817 9051

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 745982
2nd Prize Rs.7000/- 91279
3rd Prize Rs.3500/-
12506 23883 34898 45569 56109
67725 78790 89707 91580 91891
4th Prize Rs.200/-
0366 1357 1898 1994 2669 3357 5195
5631 7065 7281
5th Prize Rs.100/-
0521 0641 0911 2079 5824 5874 7987
9022 9302 9350
6th Prize Rs.50/-
0040 2393 3778 5237 6240 7845 9397
0475 2676 4084 5263 6366 8042 9418
0618 2805 4087 5264 6443 8043 9483
0662 2813 4411 5302 6457 8084 9496
0800 2868 4438 5322 6632 8457 9560
0996 2911 4679 5419 6863 8532 9720
1100 2954 4686 5518 6927 8575 9754
1168 3105 4707 5539 7038 8715 9810
1336 3122 4803 5603 7066 8908 9882
1532 3244 4863 5606 7571 9089 9927
1569 3273 4990 5873 7576 9114
1971 3277 5071 5886 7629 9178
1987 3292 5153 5964 7738 9267
2098 3375 5160 6010 7748 9378
2374 3680 5207 6113 7755 9385

# తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు వాయిదా?

## ఇంకా ఎలాంటి ఏర్పాట్లు చేయని టిఎస్‌పిఎస్‌సి

## గందరగోళంలో అభ్యర్థులు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడినట్లు సమాచారం. ఇప్పటికే రెండుసార్లు ఈ పరీక్ష వాయిదా పడింది. ఇప్పటి వరకు గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా పలు చర్యలు చేపట్టిన నేపథ్యంలో...చైర్మన్ సహా పలువురు సభ్యులు రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన సభ్యుల స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. కాగా, తెలంగాణలో గ్రూప్ 2 కేటగిరీలోని 783 పోస్టులకు 5 లక్షల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అయితే, గ్రూప్ 2 పరీక్ష నిర్వహించే తేదీని రీ షెడ్యూల్ చేస్తారా లేక కొత్త పోస్టులను కూడా చేర్చి రీవైజ్డ్ నోటిఫికేషన్ ఇస్తారా అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు, గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి ముందుగా ప్రకటించిన తేదీకి కేవలం 10 రోజులు మాత్రమే సమయం ఉండటంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలోనూ ఈ పరీక్ష రెండు సార్లు వాయిదా పడింది. దీంతో ఇంకా ఎన్నిసార్లు ఈ పరీక్షను వాయిదా వేస్తారంటూ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పరీక్ష తేదీ దగ్గర పడుతుండటంతో ఎంతో కష్టపడి ప్రిపేర్ అయిందంతా వృధానేనా అని ప్రశ్నిస్తున్నారు.

# మెదక్ సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ఉదయం 4 గంటలకే ప్రారంభమైన ప్రార్ధనలు

**మెదక్ అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 4 గంటలకు బిషప్ పద్మారావు ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఏసు ప్రభువు జననం నుంచి జీవిత వృత్తాంతం భక్తులకు బోధించారు. శిలువ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మెదక్ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. మెదక్ చర్చిని నిర్మించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వంద దేవాలయాలు నిర్మించి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని బిషప్ తెలిపారు. దీనికోసం కమిటీలు వేశామని, ఈ కమిటీలు విమల్‌కుమార్, సల్మాన్‌రాజ్, ప్రభు, కిరణ్, రవికిరణ్‌ల ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. క్రిస్మస్ వేడుకలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు.



సోమవారం మెదక్ చర్చి ఎదుట భక్తుల సందడి

## దట్టమైన పొగమంచుతో ఘోర ప్రమాదాలు..

# రెండు ఘటనల్లో ఆరుగురు దుర్మరణం



**ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు,**

**చనిపోయిన వ్యక్తిని చూసేందుకు వెళ్లిన మరో నలుగురు మృతి**

**నల్లగొండ జిల్లా నిడమనూరు ప్రాంతంలో దుర్ఘటన**

**నిడమనూరు, డిసెంబరు 25, ప్రభా తవార్త:** నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడు సమీపంలో మిర్యాలగూడ, దేవరకొండ 167 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం తెల్లవారు జామున ఘోరా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో అరుగురు మృతి చెందారు. వేంపాడు స్టేజీ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, పార్వతీపురం స్టేజీ సమీపంలో జరిగిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు.

మృతులంతా బంధువులే కాగా వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు ఉండడం బాధాకరం. దట్టమైన మంచుకారణంగా ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ అదుపు తప్పి టాటా ఏసీ వాహనాన్ని ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు నిడమనూరు మండలం పార్వతీపురం సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం మల్లేవానిగుంటతండాకు చెందిన రమావత్ శివనాయక్(19) మిర్యాలగూడ నుంచి బైక్‌పై సోమవారం రాత్రి 10 గంటలకు స్వగ్రామానికి బయలుదేరాడు. అదే సమ యంలో నిడమనూరు మండలం వేంపాడుకు చెందిన బలుగూరి సైదులు(60) రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతుండగా బైక్‌పై వస్తున్న రమావత్ శివ మంచు కారణంగా సైదులు కనిపించక పోవడంతో బైక్‌తో ఢీకొట్టాడు. దీంతో శివనాయక్ అక్కడికక్కడే మృతి చెందగా, సైదులు తీవ్రంగా గాయపడి అస్పత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యంలో చనిపోయాడు. ప్రమాదం విషయం తెలుసు కున్న శివనాయక్ కుటుంబసభ్యులు పెద్దవూర మండలం నీమా నాయక్‌తండా పంచాయతీ పరిధిలోని పుల్యాతండా, మల్లెవానికుంట తండాకు చెందిన అరుగురు కలిసి తెల్లవారుజామున టాటా ఎసి అటోలో ఘటనాస్థలానికి బయలుదేరారు. పార్వతీపురం స్టేజీ సమీ పంలోకి రాగానే అదే సమయంలో మిర్యాలగూడ నుంచి హాలియా వైపు వస్తున్న అయిల్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న టాటా ఏసీని ఢీకొట్టింది. అందులో ఉన్న రమావత్ గణ్య (40), నాగరాజు (28), రమావత్ పాండు (40), రమావత్ బుజ్జి (38) అక్కడికక్కడే మృతి చెందగా మరోఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని స్థానిక అస్పత్రికి తరలించారు. నలుగురు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిని పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అస్పత్రికి తరలించారు.

పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అస్పత్రికి తరలించారు. నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దేశంలో 63 కొవిడ్ జెఎన్-1 కేసులు

## గోవాలో అత్యధికంగా 34 కేసులు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు 628 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 4,054కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారం కేరళకు చెందిన ఓ వ్యక్తి మరణించగా, మొత్తం మరణాల సంఖ్య 5,33,334కు చేరింది. ఇప్పటి వరకు కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,50,09,248కు పెరిగిందని తెలిపింది. కేరళలో ఒక్క రోజులో 128 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టీవ్ కేసుల సంఖ్య 3,128కు చేరింది. తాజా మరణంతో కలిపి ఇప్పటి వరకు రాష్ట్రంలో 72,064 మంది చనిపోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

మరోవైపు కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్1 కేసులు ఆదివారం నాటికి 63కు చేరుకున్నాయి. ఇందులో గోవాలో అత్యధికంగా 34 కేసులు, మహారాష్ట్రలో 9, కర్ణాటకలో 8, కేరళలో 6, తమిళనాడులో రెండు, తెలంగాణలో రెండు చొప్పున నమోదయ్యాయి. మహారాష్ట్రలో కొత్తగా 50 కోవిడ్ కేసులు రాగా, అందులో కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్.1 కేసులు 9 వెలుగు చూసినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. తాజాగా నమోదైన 9 జెఎన్.1 రకం కేసులతో కలుపుకుంటే కొత్త ఉపరకం కేసుల సంఖ్య 10కి చేరినట్లు వివరించింది. కొత్త వేరియంట్‌లో సోకిన వారిలో థాణేలో ఐదుగురు, పుణె నగరంలో ఇద్దరు కాగా, పుణె జిల్లాలో ఒకరు, అకోలా సిటీలో ఒకరిలో జెన్.1 వేరియంట్ గుర్తించినట్లు తెలిపింది. అయితే, జెఎన్.1 వేరియంట్ సోకిన అందరూ కోలుకుంటున్నట్లు చెప్పింది. తాజా కేసులతో కలిపి రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకు నమోదైన కోవిడ్ కేసుల సంఖ్య 81,72,135కు చేరింది. జెఎన్.1కేసులపెరుగుదలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ చెప్పారు. ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేశామని, పరీక్షలను పెంచామని తెలిపారు. దేశంలోమ కేసులుమ పెరిగినప్పటికీమ, అందులో 92శాతం మంది రోగులు ఇంట్లోనే చికిత్స పొందుతున్నట్లు వివరించారు. ఆసుపత్రిలో చేరేవారి సంఖ్యలోమ పెరుగుదల లేదని, చేరిన వారంతా ఇతర ఆరోగ్యమ సమస్యలతో వచ్చిన వారేనని చెప్పారు.

# అల్ప్రాజోలం స్మగ్లింగ్ డాన్ నర్సింహాగౌడ్ అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** అతని పేరు సుక్కా నర్సింహా గౌడ్. నివాసం గచ్చిబౌలి. 28 యేళ్లుగా కల్తీకల్లు తయారీకి వాడే అల్ప్రా జోలం అనే నిషిద్ధ మత్తుపదార్థాన్ని పలు రూపాలుగా విక్రయిస్తున్న డాన్. ఇతని నేర సామ్రాజ్యం తెలంగాణలోని అనేక ప్రాంతాలలో విస్తరించి వుంది. నర్సింహా గౌడ్‌పై నిఘా వుంచిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు సోమవారంనాడు అతని కుమారుడు రాజశేఖర్ గౌడ్‌తో పాటు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ట్యాబ్లెట్ల రూపంలో వున్న ఏడు కిలోల అల్ప్రాజోలంను జప్తు చేశారు. ఇదే సమయంలో గడచిన 13 ఏళ్ల కాలంలో 11 కోట్ల రూపాయల అక్రమాస్తులను సంపాదించినట్లు గుర్తించారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా మీడియాకు వెల్లడించారు. నర్సింహా గౌడ్ 1995 నుంచి ఈ మత్తు దందాలో వున్నాడు.

మొదట ఢిల్లీకి చెందిన భాటియా అనే వ్యక్తి నుంచి ఇతను అల్ప్రాజోలం కొనేవాడు. కిలో అల్ప్రాజోలంను రెండు లక్షల 40 వేల రూపాయలకు ఖరీదు చేసి దీనిని తెల ంగాణలో మూడున్నర లక్షల రూపాయలకు అమ్ముతున్నాడు. భాటియా చనిపోయాక ప్రమోద్ సింగ్ అనే వ్యక్తి నుంచి అల్ప్రాజోలంను కొంటున్నాడు. ఢిల్లీ నుంచి ఇతను అల్ప్రాజోలంను మెట్రో కొరియర్ సర్వీస్ అనే సంస్థ నుంచి రప్పించుకుంటున్నాడు. కాగా అల్ప్రాజోలం దిగుమతి అయిన తరువాత దీనికి సంబంధించిన డబ్బులను హ వాలా ద్వారా పంపేవాడు. ప్రతీ నెల 30 నుంచి 40 కిలోల అల్ప్రాజోలంను నర్సింహా గౌడ్ తెప్పించుకునేవాడు. ఢిల్లీతో పాటు విఠల్ గౌడ్ అతని కుమారుడు నరేంద ర్ గౌడ్‌ల నుంచి కూడా నర్సింహా గౌడ్ కొన్నిసార్లు అల్ప్రాజోలం తెప్పించుకునేవాడు. వీరికి పలురూపాల్లో నగదు చెల్లించేవాడు.

కాగా తాను తెప్పించుకునే సరుకును నర్సింహా గౌడ్, గుండుమల్ల వెంకటయ్య, గొల్ల మల్లేష్ అలియాస్ రాము అనే వ్యక్తులకు సరఫరా చేసేవాడు. వీరి ద్వారా అల్ప్రాజోలం తెలంగాణలోని పలు ప్రాంతా లలో గల కల్లు కంపొండ్లకు వెళ్లేది. నర్సింహా గౌడ్ అతని కుమారుడు రాజశేఖర్ గౌడ్ అరెస్టయ్యాక అతని వద్ద నుంచి సరుకు తీసుకునే గుండుమల్ల వెంకటయ్య, గొల్ల మల్లేష్‌లు పారి పోయారు. వీరి వద్ద 17 కిలోల అల్ప్రాజోలం వుంది. వీరు పారిపోతున్న సమయంలో ఏడు కిలోల అల్ప్రాజోలంను నర్సింహా గౌడ్‌కు ఇచ్చారు. ఈ ఏడు కిలోల అల్ప్రాజోలంతో నర్సింహా గౌడ్ అతని కుమారుడు రాజశేఖర్ గౌడ్‌లు దొరికిపోయారు. ఈ ఏడు కిలోల అల్ప్రాజోలంను నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ పట్టణం, సింగోటంలలో గల కల్లు దుకాణాలకు సరఫరా చేసేందుకు తన వద్ద నర్సింహా గౌడ్ వుంచుకున్నాడు. కాగా అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం అమ్మకాల వల్ల నర్సింహా గౌడ్ గడచిన 13 ఏళ్ల కాలంలో 11 కోట్ల రూపాయల అక్రమ ఆస్తులను సంపాదించాడు. 2010లో అంకిరెడ్డి పల్లిలోఓ 14 లక్షల రూపాయలతో ఆరెకరాల వ్యవసాయ భూమిని నర్సింహా గౌడ్ కొన్నాడు. 2015లో కొండాపూర్‌లో మూడున్నర కోట్ల రూపాయలతో మూడంతస్తుల భవనాన్ని నర్సింహా గౌడ్ కొన్నాడు. దీని త రువాత 2017లో ఏడు కోట్ల 80 లక్షల రూపాయలతో కొండాపూర్‌లో ఖాళీ ప్లాట్లను కొన్నాడు. 2019లో నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్‌లో 90 లక్షల రూపాయల తో తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిని నర్సింహా గౌడ్ ఖరీదు చేశాడు. 2022లో కొల్లాపూర్‌లోనే రెండు కోట్ల రూపాయలలో రెండు ఎకరాల భూమిని కొన్నాడు. 2023లో నాగర్ కర్నూలులోని పెంట్లవల్లి గ్రామంలో కోటి 60 లక్షల రూపాయలతో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని నర్సింహా గౌడ్ కొన్నాడు. ఈ ఆస్తులతో పాటు కొల్లాపూర్‌లో బాలాజి వాసవి రైస్ మిల్లులో కోటి 80 లక్షల రూపాయలతో 20 శాతం షేర్లు కొన్నాడు. దీని తరువాత బేగంపేట్‌లోని కపిల్ చిట్స్‌లో 20 లక్షల రూపాయలను పెట్టు బడిగా పెట్టాడు. దీని తరువాత గద్వాల్‌లో తన బావమరిది సందీప్ గౌడ్ పేరిట ఒక వెంచర్‌లో 70 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టాడు. కొల్లాపూర్‌లోని వార్డు మెంబర్ సత్యం యాదవ్‌కు పది లక్షల రూపాయలు, చంద్రుడు సేత్ అనే వ్యక్తికి 20 లక్షల రూపాయలు ఇచ్చాడు. కాగా ఈ అక్రమాస్తులను టి. నాబ్ అధికారులు జప్తు చేసేందుకు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారు.

గతంలో మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడిన నేరగాళ్ల ఆస్తులను టి.నాబ్ జప్తు చేయడం తెలిసిందే. ఇదే తరహాలో నర్సింహా గౌడ్ అక్రమాస్తులను జప్తు చేసేందుకు టి.నాబ్ అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ఇదే సమయంలో పరారీలో వున్న ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు. నర్సింహాగౌడ్ మత్తు సామ్రాజ్యం గురించి ఆరా తీస్తున్నారు.

> కొడుకును కూడా పట్టుకున్న టి.నాబ్..
> ఏడు కిలోల అల్ప్రాజోలం జప్తు
> 28 యేళ్లుగా మత్తు సామ్రాజ్య నిర్వహణ
> రూ.11 కోట్ల అక్రమాస్తుల సంపాదన

# తెలంగాణలో మరింత పెరిగిన చలి తీవ్రత

## పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. మూడు రోజుల పాటు వాతావరణ కేంద్రం రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈశాన్యం, ఉత్తర దిశల నుండి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు భారీగా మంచు కురుస్తుండటంతో చలి తీవ్రంగా ఉంటోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలోన ఉదయం 11 అయితేనే కాని బయటకు రాలేని పరిస్థితి ఉత్పన్నమైంది. రాష్ట్రంలోని కోహిర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోవడం పట్ల ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండు మూడు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# డిప్యూటీ సిఎం భట్టితో కోదండరామ్ భేటీ



**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ భేటీ అయ్యారు. సోమవారం సచివాలయంలో భట్టితో మర్యాదపూర్వకంగా సమావే శమైన కోదండరాం వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులతో పాటు ఆర్థిక అంశాలపై కూడా ఇద్దరు నేతలు చర్చించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కోదండరాంతో పాటు భట్టిని కలిసిన వారిలో టీజేఎస్ నాయకులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య ఉన్నారు.

# ప్రపంచ శాంతి సదస్సుకు రావాలని ఆహ్వానం

## సిఎం రేవంత్‌తో కెఎ పాల్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ శాంతి సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ కోరారు. సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసరంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి సదస్సు నిర్వహనకు కావాల్సిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కేఏపాల్ తెలిపారు. సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం ఆహ్వానించినట్లు వివరించారు. పలు దేశాల నుంచి వేల మంది ప్రతినిధులు ఈ సందస్సుకు హాజరు కానున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు.

# ఆర్టీసి బస్సుల్లో పురుషులకు రిజర్వ్‌డ్ సీట్లు?

**కర్ణాటక తరహాలో అమలుకు యోచన**

**ప్రతీ 55 సీట్లలో 20 సీట్లు రిజర్వ్‌పై కసరత్తు**

**డిపో మేనేజర్ల అభిప్రాయాలు సేకరిస్తున్న ఉన్నతాధికారులు**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణం పథకం టీఎస్ఆర్టీసీకి చుక్కలు చూపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. దీంతో ఈ పథకం ప్రారంభం నుంచే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో భారీ సంఖ్యలో ప్రయాణించడం ప్రారంభించారు. నానాటికీ పెరుగుతున్న మహిళల ఉచిత ప్రయాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు టీఎస్ఆర్టీసీపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో ఒకప్పుడు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రిజర్వ్ చేసిన మాదిరిగానే కొన్ని సీట్లను పురుషులకు కేటాయించే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉన్నట్లు సమాచారం. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాలతో పెరుగుతున్న రద్దీతో పురుషులు బస్సెక్కే పరిస్థితి ఉండటం లేదు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజూ ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం కార్లు, జీపులు, ఆటోలు వంటి ప్రైవేటు రవాణా వ్యవస్థపై ఆధారపడే మహిళలు ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. దీంతో పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల టిక్కెట్ తీసుకుని ప్రయాణిస్తున్నప్పటికీ తమ సీట్లను సైతం మహిళలే ఆక్రమిస్తుండటంపై పురుషులు కండక్టర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. మరికొన్ని చోట్ల పురుష, మహిళా ప్రయాణికుల మధ్య వాగ్యుద్ధాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దీంతో మహిళల తరహాలోనే పురుషులకు సీట్లు రిజర్వ్ చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తు న్నారు. ఇందుకోసం ప్రతీ బస్సులో మొత్తం 55 సీట్లలో కనీసం 20 సీట్లు రిజర్వ్ చేసే సాధ్యాసాధ్యాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి అధికారులు సమాచారం కోరారు. ముఖ్యంగా డిపో మేనేజర్ల అభిప్రాయాలను సంస్థ ఉన్నతాధికారులు సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంతా వచ్చాక పురుషులకు సీట్లు రిజర్వ్ చేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు, ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయిస్తే వ్యతిరేకత వస్తుందా అనే అంశంపై సైతం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలుకు ముందు టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇదే తరహా పథకం అమలులో ఉన్న కర్నాటకలోనూ అధ్యయనం చేసి వచ్చారు. కర్నాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్టీసీని నాలుగు విభాగాలుగా విభజించారు. అక్కడ కొన్ని చోట్ల ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు రిజర్వ్ చేయడంతో పాటు మరికొన్ని చోట్ల పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతున్న అంశాలనూ పరిశీలించారు. దీంతో సమస్య మరింత తీవ్రతరం కాకముందే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం.

# సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది


**కార్మికులకు అండగా కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి నిలుస్తుంది**

**సింగరేణి వ్యాప్తంగా ఐఎన్‌టీయూసీని గెలిపించండి**

**కార్మికుల సంక్షేమం..సమస్యల పరిష్కారానికి నాదే బాధ్యత**

**రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల సమస్యలపట్ల అనుబంధ గుర్తింపు సంఘం తెబొగకాసం పూర్తి నిర్లక్ష్యం వహించిందని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ కార్మికులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసరఫరాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇల్లెందులోని జేకే ఉపరితలగనిలో సోమవారం ఎన్నికల ప్రచారం ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని గుర్తింపు సంఘంగా తెబొగకాసం గెలుపులో తానే కీలకభూమిక పోషించానన్నారు. గుర్తింపు సంఘంగా తెబొగకాసం గెలిచినప్పటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోకపోగా కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కార్మికులు పూర్తి మద్దతు తెలిపి 11 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారని సింగరేణి వ్యాప్తంగా రేపు జరగబోయే ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా గెలిస్తే కార్మికుల సమస్యలు, సంక్షేమంపై తానే బాధ్యత తీసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడి అండగా నిలస్తానని అన్నారు. భారాస అనుబంధ తెబొగకాసం గుర్తింపు సంఘంగా కార్మికులకు ఒనగూర్చిందేమీ లేదని కారుణ్యనియామకాల పేరుతో రూ.లక్షలు దండుకున్నారని ఆరోపించారు. ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ తెలంగాణకే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ అండగా నిలవడంతో పాటు సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి చేసేందుకు కొత్త గనుల ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులను సైతం భారాస ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని సంస్థ నిధులను సంస్థ ప్రాంతాల అభివృద్ధికి కాకుండా సిరిసిల్ల, సిద్ధపేట, గజ్వేల్ నియోజక వర్గాలతో పాటు హైదరాబాద్‌కు తరలించారని అన్నారు. భద్రాచలంలో వరదలు ముంచెత్తిన సమయంలోను సింగరేణి నిధులను మాత్రమే వినియోగించారు తప్ప ప్రభుత్వ ఏమాత్రం సహకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 2లక్షల ఉద్యోగాల్లో సింగరేణి కూడా ఉందన్నారు. సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటు లేకపోవడంతో కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కొత్తగనుల ఏర్పాటుతోపాటు నియామకాల ప్రక్రియ, సింగరేణి ప్రాంతాలకే సీఎస్ఆర్ నిధులను కేటాయించి సింగరేణి ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. గతంలోనే ఎన్నికలు జరగాల్సినప్పటికీ ఓటమి భయంతో కోర్టుకు వెళ్లి ఎన్నికల ప్రక్రియ ఆపారని ఇప్పటికైనా ఓటమి తప్పదని ఐఎన్‌టీయూసీ గెలుపు తథ్యమని అన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలతో కార్మికులతో పాటు తాను మోసపోయానని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మాయమాటలకు తావులేకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత తీసుకుంటానని కార్మికులకు భరోసా కల్పించారు. ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని విస్తరణతో ఇక్కడ విదులు నిర్వహించే కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ అవ్వకుండా ఇక్కడే విధులు నిర్వహించే విదంగా పూర్తి బాధ్యత తీసుకోవడంతో పాటు కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉద్యమ పార్టీలతో సింగరేణి కార్మికులకు ఇబ్బందులే తప్ప మరోటిలేదని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు కాంగ్రెస్‌పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీలో చేరిన పలువురు కార్మికులను ఆయన కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. కారుణ్య నియామకాల కోసం కార్మికులు రూ.లక్షలు లంచాలుగా ఇవ్వాల్సిన అవసరం లేదని ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా గెలిస్తే ఒక్కరూపాయి ఊడా లేకుండా నియామకాలు చేపడ తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం, నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, దొడ్డ డానియోల్, పులి సైదులు, ఎస్‌కే జానీ, మహబూబ్, కొండూరి చిన్న, గోచికొండ సత్యనారాయణ, బోలా కుమార్‌సింగ్, జె.వెంకటేశ్వర్లు, మాధవ్, కళ్లెం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

వార్త


ప్రతి ఆధ్యాత్మిక ధోరణి వెనుక రాజకీయ భావన దాగి ఉంటుంది.

-థామస్ మాన్

# మాటలు కాదు చేతలు కావాలి!

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు, ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు సాహసించక పోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో మోసాలకు గురవుతున్నా తమకర్మకు తామే బాధపడి మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. ఇటీవలకాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు రాజకీయాలకు అతీతంగా అన్నదాతలు ముందుకు వస్తున్నారు. అవి ఆయా సందర్భాలను బట్టి అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరగడం లేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా చూసినా అధిక మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయే వారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారంటే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకమో అయితే రైతులు నిస్సహాయులైపోతున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఏ పరిస్థితిలో వదిలిపెట్టే ప్రసక్తి లేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తూనే ఉన్నారు. మొన్న తెలంగాణ నూతన ముఖ్యమంత్రి నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు. రైతులను మోసం చేసేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. ఇప్పుడే కాదు గత రెండు, మూడు దశాబ్దాలుగాముఖ్య మంత్రులు,మంత్రులు ఈ హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కొందరు నకిలీ విత్తనాల వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు. అందులో కొందరు జైళ్లకు పోయి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు ఈ నకిలీ విత్తన వ్యాపారులకు ప్రభుత్వమన్నా, చట్టాలన్నా ముఖ్యంగా అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లాయని చెప్పొచ్చు. అందుకే యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. కొన్ని నిషేధించిన విత్తనాలను కూడా నిరాటంకంగా అమ్ముకుంటున్నారు. కూరగాయల విత్తనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలను ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతుంది. ప్రస్తుతం తెలంగాణలో రబీ సీజన్ ఆరంభమైంది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా ఈ నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా రైతులు ఈ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అసలు విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఉన్న చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప నకిలీవో, నాణ్యమైనవోననే విషయం బయటపడే అవకాశాలు లేవు.కానీ కీలకమైన ఈ పరీక్షలు అవసరం మేరకు జరగడం లేదు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమేకాక అన్నదాతలను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశాల్లో తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారు అధికశాతం ఉన్నారు. నకిలీలపై ఉక్కుపాదం మోపుతామని రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావల్సింది చేతల్లో చూపాలి.

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.



స్వామి చిన్మయానంద

తెలివైన మనసు, వయసు తీసుకుపోయిన దానిని గురించికాక, అది వదిలిపెట్టిన దానిని గురించి విలపిస్తుంది.



విలియం వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## తక్షణమే పదోన్నతులు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో పాఠశాలవిద్యాశాఖలో వివిధ స్థాయిల్లో అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిఒ నెం.5 ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల పదోన్నతులు ఇచ్చినప్పటికీ కేవలం రెండో మల్టీజోన్‌లో కోర్టుకేసు కారణంగా ఇవ్వలేదు.దీనివల్ల 750 జిహెచ్ఎమ్ పోస్టులు ఖాళీగా ఉంటూ విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో టీచర్‌ల ప్రమోషన్లు చేసి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఏ శాఖలో లేని విధంగా విద్యాశాఖలోనే ఏ పోస్టులో నియమింపబడిన టీచర్లు అదే పోస్టులోనే రిటైర్ అవుతున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వెంటనే రెండో మల్టీజోన్‌లో ఆగిపోయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌ల పదోన్నతులు చేపట్టి విద్యా ప్రమాణాలు కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## రెజ్లింగ్ సమాఖ్యపై వేటు

భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గం అత్యుత్సాహ నిర్ణయంతో కేంద్రం స్పందించి సస్పెన్షన్ విధించింది. ఇటీవల జరిగిన డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ కొత్త ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యారు. కొత్త కమిటీపై తీవ్రంగా స్పందించిన రెజ్లర్లు తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్న ట్లు ప్రకటించారు. రెజ్లర్ల పోరాటంతో పాటు సమాఖ్య ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ తక్షణమే స్పందించడం స్వాగతించదగ్గ నిర్ణయం.అయితే సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలు ఉంటేనే మహిళా రెజ్లర్లకు మెరుగైన రక్షణ ఉంటుందన్న మహిళా రెజ్లర్ల డిమాండ్ నెరవేరాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## దళిత దివ్యాంగులకు దళితబంధు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో దళితబంధు దరఖాస్తులు స్వీకరించడంతో గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా దళిత దివ్యాంగులు, దళిత తెలంగాణ ఉద్యమకారులు, దళిత ఉన్నత విద్యావంతులు దరఖాస్తులు చేసుకొని బ్యాంకులలో ఖాతాలు తెరిచి గ్రౌండింగ్ వర్క్‌పూర్తి చేశారు. ముఖ్యమంత్రి దీనికి నిధులు విడుదల చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## బుసలు కొడుతున్న ర్యాగింగ్

హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం అయిన హన్మకొండ జిల్లాలో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైనటువంటి విద్యనందిస్తున్న కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది.ఒకప్పుడు కాకతీయ మెడికల్ కాలేజీ, నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎక్కువగా ర్యాగింగ్ జరిగేది. ర్యాగింగ్ చేయబడ్డ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడాగలవు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ మహిళా హాస్టల్స్‌లో అధికంగా ర్యాగింగ్ జరుగుతున్నది. అన్ని విభాగాలకు పాకుతుంది.ముఖ్యంగా మహిళాహాస్టల్‌లోనే ఈ ర్యాగింగ్ అనేది సాగుతున్నట్లు తెలుస్తుంది.మొత్తం 84మంది సీనియర్స్ విద్యార్థినిలు ర్యాగింగ్ చేసినందుకుగాను వారిని సస్పెండ్ చేయడం యూనివర్సిటీ చరిత్రలోనే మొట్టమొదటిసారి .

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

## ఆన్‌లైన్ గేమ్స్‌తో బహుపరాక్!

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది.అదేమిటంటే కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లి దండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయలనుపోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు.ఈ సంఘటనకు కేవలం ఆవిద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం.దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలోఉండి బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## పోటీతత్వం పెరగాలి

దక్షిణాది రాష్ట్రాలకు ప్రోత్సాహకం అవసరం అయితే డిలిమిటేషన్‌లో లోకసభఅసెంబ్లీ ఎన్నికలసీట్ల పెంపు అనేది ఆయా రాష్ట్రాలు సామాజికంగా ఆర్థికంగా సాధించిన ప్రగతిపైన ఆధారపడి చేయాలి.పేదరికం తగ్గింపులో చేపట్టిన చర్యల ఆధారంగా చేపట్టాలి. జనాభా ఆధారంగా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేసిననేపథ్యంలో ఆయా రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధిని ఆధారంగా చేసుకుంటే రాష్ట్రాల మధ్య పోటీతత్వం నెలకొని రాష్ట్రాలు ముందడుగు వేస్తాయి.

-నైనిక, హన్మకొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కల్తీకాటుతో ప్రజారోగ్యం విలవిల

**ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరి కట్టకపోతే మున్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైన చర్య. ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో ఆరోగ్యసమస్యల మధ్య ఆర్థిక ఇబ్బందుల మధ్య మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారు అనారోగ్యం పాలైతే వారి బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలి. అయితే ఇలాంటి సలహాలు వినడానికి ఇంపుగానే ఉంటున్నాయి. అలసత్వం పనికి రాదు. ప్రభుత్వాలు, ప్రజలు సమిష్టిగా సమస్యను పరిష్కరించడంలో తోడ్పాటునందించాలి. పలురకాల ఆరోగ్య సమస్యలకు "కల్తీ" పాత్ర వహిస్తున్న నేపథ్యంలో కల్తీ నివారణ విషయంలో తగిన శ్రద్ధతీసుకోవాలి. నిత్యావసర వస్తువులే కల్తీకి లక్ష్యంగా చేసుకోవడం జరుగుతున్నది. సరఫరా తక్కువగా ఉండి,డిమాండ్ ఎక్కువగా ఉండి, మధ్య, దిగువగా ఉండి,మధ్య, దిగువ తరగతి ప్రజలు కొనలేని స్థితిని ఆసరాగా చేసుకుని సృష్టించిన అనైతికమైన ప్రక్రియకు వినూత్న పర్యాయపదమే "కల్తీ". లాభాపేక్షతో కొంత మంది స్వార్థపరులు పేద ప్రజల బడ్జెట్‌కు వీలుగా,ఆహార పదార్థాల్లో హానికరమైన పదార్థాలు కలపడం,ఆకర్షణ కోసం,అసలు రంగును తలపించే విధంగా కృత్రిమమైన రంగులు మిళితం చేసి,రుచికోసం,నిల్వకోసం రకరకాల రసాయనాలను కలిపి, అత్యంత చాకచక్యంగా ప్రజల ముందు కల్తీప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నారు.కాయాకష్టం చేసి అష్టకష్టాలు పడి సంపాదించిన డబ్బుతో కల్తీసరుకులను కొని, రోగాలను కొని తెచ్చుకుంటున్నాం.నిత్యావసరాలు నిత్యనరకప్రాయంగా మారిపోయాయి.పాలు కల్తీ, నీరు కల్తీ,కూరగాయలు,పండ్లు,బియ్యం అన్నీ కల్తీ మయమే. కల్తీకి అనర్హమైన వస్తువంటూ ఏదీ లేదు.అంగట్లో కల్తీని కొని ముంగిట్లోకి తెచ్చుకుంటున్నాం. కల్తీని ఆరగించి, శరీర అవయవాలను రోగాలతో నింపి పూర్ణాయుష్షును అల్పాయుష్షుగా మార్చేస్తున్నాం.'రవి గాంచని చోటు కవి గాంచును' అనే కల్తీ విషయంలో అక్షర సత్యం.కల్తీని చవిచూడని ఆహార పదార్థామంటూ ఈ భూప్రపంచలో లేనేలేదు. కల్తీ వ్యాపారుల ఘరానా మోసానికి ఘోరంగా బలైపోతున్నాం. ఈ తప్పేవరిది. శిక్షెవరికి? కల్తీ కారకులు కోటీశ్వరులౌతుంటే, అమాయకులేమో బలిపీఠం మెక్కుతున్నారు. ఈ దారుణ కల్తీ ఘోరకృత్యాలు ఇంతింతై వాటుడింతై..అన్నట్టుగా దినదిన ప్రవర్థమానమై వెలుగొందుతున్నాయి.విపణి వీధులన్నీ కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.అయినా చలనం లేని వ్యవస్థ చేష్టలుడిగి చూస్తున్నాది. కల్తీరాయుళ్ల స్వార్థచింతనకు రెక్కలొచ్చాయి. అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైన మార్కెట్ వ్యవస్థలో చెమటోడ్చి,కష్టించిన రైతన్న శ్రమ ఫలితమంతా దగాకోరుల భోషాణాల్లో స్వర్ణకాంతులీనుతున్నది. ఆరుగాలం కష్టించిన రైతన్న అప్పుల తిప్పలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే,పంటచేలో తయారైన నికార్సయిన సరుకంత స్వార్థపరుల చేతుల్లో కల్తీగా మారి, కాలకూట విషంలా జనం ఊపిరి తీయడం ఘోరం. మానవ జీవితమే కల్తీమయమైన దారిలో పయనిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో ఆద్యంతాలు కనుగొనడం కూడా అసాధ్యమైన అవినీతి ప్రక్రియగా మారిన కల్తీ గురించి ఎంత చెప్పినా తక్కువే. సంపూర్ణ పౌష్టికాహారంగా పేరొందిన 'పాలు' హానికారకాలతో విషతుల్యమౌతున్నాయి. పాలల్లో పలురకాల టాక్సిన్లు కలపడం ద్వారా ప్రజారోగ్యం పడకేస్తున్నది. మనకు లభిస్తున్న పాలతో 60శాతం పైగా కల్తీనిండి ఉన్నది. చిన్న పిల్లలు ఇలాంటి పాలు త్రాగడం ద్వారా బాల్యంలోనే అనేక రోగాలకు గురౌతున్నారు. పాలలో యూరియా, అమ్మోనియం సల్ఫేట్ వంటి హానికారకాలను కలపడంవలన కేన్సర్, జీర్ణకోశవ్యాధులు ప్రబలుతున్నాయి. పాల చిక్కదనానికి స్టార్చ్, పాలు త్వరగా చెడిపోకుండా కాస్టిక్ సోడా కలుపుతున్నారు.



పాల చిక్కదనాన్ని ఎస్.ఎస్.ఎఫ్.స్కేలు ద్వారా గుర్తిస్తారు. వాషింగ్ సోడా, బేకింగ్ సోడా వంటివి పాలతో కలిపి కలుషితాలు, కృత్రిమ పాల తయారీలో యూరియా, డిటర్జెంటులను ప్రధానంగా వినియోగిస్తున్నారు. బెల్లంతో చాక్‌పొడర్, వాషింగ్ సోడా, టీ పొడిలో వాడేసిన టీపొడి, ఇనుపరజను కలపడం, కాఫీపొడిలో చింతగింజల పౌడర్‌ను కలపడం, అద్భుతమైన రుచికోసం చకోరీని కలపడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులు,పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కందిపప్పులో కేసరి పప్పులో కలవడం వలన బ్రెయిన్ కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. రంగు కోసంమెటనిల్ రంగు కలపడం వలన పలు రోగాలు వస్తున్నాయి.కృత్రిమ రంగుల వలన లివర్, కిడ్నీ వ్యాధులు తలెత్తుతున్నాయి. ఆవాల్లో బ్రహ్మ జెముడు, మిరియాల్లో బొప్పాయి గింజలు,కారంలో రంపపు పొడి లేదా ఇటుకల చూర్ణ, గోధుమ పిండిలో గంజిపొడి, వేరుశనగలో పత్తి గింజల నూనె, యాలకుల్లో ఎండిన ఆకుల చూర్ణం వంటి ఇతర పదార్థాలను మిళితం చేసి కల్తీకి పాల్పడుతున్నారు. కల్తీ గోధుమ పిండి వలన ఉదర సంబంధ వ్యాధులు ఏర్పడుతున్నాయి.పక్వానికి రాని పండ్లను కార్బైడ్ వంటి రసాయనాలతో మగ్గబెట్టడం వలన కలిగి దుష్ఫలితాల గుంచి అవగాహన చేసుకోవాలి. అధిక ధరలు గల నూనెల పేరుతో నాసిరకం నూనెల తయారీ, తక్కువ ధర గల నూనెలతో కల్తీమయం చేసి, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బ్రాండెడ్ నూనెలుగా విపణిలో చెలామణి చేస్తున్నారు. ఒకసారి వినియోగించిన నూనెలను మరలా వినియోగించే విధంగా నరికొత్త పద్ధతుల్లో నూనెలను కల్తీ చేస్తున్నారు. మనం ఉపయోగించే నూనెల్లో దాదాపు 10 నుంచి 20 శాతం వరకు కల్తీమయమేనని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి కూడా కల్తీమయమైపోతుంది. కల్తీ ఆహార పదార్థాల వాడకం వలన కేన్సర్, పక్షవాతం,పలురకాల చర్మ సంబంధమైన సమ్యలు ఏర్పడుతున్నాయి. శరీర అవయవాలు చెడిపోయి అకాల మరణాలు సంభవిస్తున్నాయి.కల్తీ ఆహారపదార్థాల నుండి ప్రజలను రక్షించడానికి 1954లో అమల్లోకి వచ్చిన ఆహారకల్తీ చట్టం లక్ష్యాలు నెరవేరలేదు. సరికొత్త చట్టం ఆవశ్యకత,అమలులో చిత్తశుద్ధి అవసరం.డబ్బుపోయినా సరిపెట్టుకోవచ్చు.ఆరోగ్యాలు చెడి,రోగాలతో ఆసుపత్రుల పాలైతే ఆదుకునే నాథుడెవరు? ఖరీదైన వైద్యానికి తట్టుకోలేక, కిడ్నీలుచెడి, కేన్సర్,అల్సర్,ఉదర,శ్వాసకోశ వ్యాధులు పట్టి పీడిస్తే, వైద్యం చేయించుకునే స్థోమత లేక గతిస్తున్న మధ్య తరగతి ప్రజల దయనీయ గాథలు కంటికికనబడవు. చిరుప్రాయంలోనే కంటిచూపు పోవడం, పక్షవాతం, గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు ప్రబలుతుంటే భావితరాల భవితవ్యం ప్రశ్నార్థకమౌతున్నది. మనం త్రాగే నీరుకూడా కల్తీమయం, వ్యాపారమయమైపోయింది. పూర్వకాలంలో చెరువుల్లో,బావుల్లో నీటినిత్రాగి ఆరోగ్యంగా ఉండే మనం ప్రస్తుతం స్వచ్ఛమైనజలం పేరుతో విక్రయించేనీటిని తాగుతున్నాం.సరైన నాణ్యతా ప్రమాణాలు లేని నీటిని వినియోగించడంవలన ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తుతున్నాయి.నీటిలో ఉండే ఉప్పు,సీసంవంటి హానికారకాలతో పాటు ఆరోగ్యానికి ఉపకరించే ఖనిజాలు ఆర్.ఓ ప్రక్రియలో తొలగించబడతాయి.అయితే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వ్యాపార దృక్పథంతో నీటిని అమ్మడంనేరం, స్వచ్ఛమైన నీటిలో పిహెచ్ విలువ 7గా ఉంటుంది. వివిధ దేశాల్లో వినియోగించే స్వచ్ఛజలం పిహెచ్ విలువల్లో స్వల్ప మార్పులుంటున్నాయి.మన దేశం లో ప్రస్తుతం ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న ఆర్వోప్లాంట్లను తరచూ తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను కాపాడాలి. నీటిని పరీక్షించే కిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. భారతదేశం లాంటి ఎన్నోదేశాల్లో కల్తీ నియంత్రణ చట్టాలున్నాయి. వీటికితోడు వినియోగదారులు చట్టబద్ధమైన హక్కులపైన పోరాడితే ఒరిగేదేమీఉండదు. ప్రజల భాగస్వామ్యం, సమిష్టి బాధ్యత లేని ఏ ఉద్యమమైనా విఫలంగాకతప్పదు. ఆహార పదార్థాల కల్తీవిషయంలో కూడా ప్రజాస్పందన అవసరం. ప్రాణాలకు పెను ముప్పుగా ఏర్పడిన కల్తీ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరికట్టకపోతే మున్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైనచర్య.ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.

# గృహ కార్మికుల వ్యధలు తీరేదెన్నడు?

ఐ.ప్రసాదరావు

జమన కంటికి కనిపించే అనేక అసంఘటిత రంగంలో పనిచేసేవారిలో గృహ కార్మికులు ఒకరు. ప్రపంచ వ్యాప్తంగా 76 మిలియన్ల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు ప్రపంచ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) గణాంకాలు చెబుతున్నాయి. మనదేశంలో సుమారు 40లక్షల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల్లో చంటి పిల్లల సంరక్షణకు, ఇల్లు శుభ్రం చేయడానికి, పాత్రలు కడగడానికి, బట్టలు ఉతకడానికి, ఇస్త్రీ చేయడానికి, ఇంటికి కాపలా కాయడానికి, పెంపుడు జంతువుల సంరక్షణ నిమిత్తం, గార్డెనింగ్ చేయడానికి వృద్ధులను, అనారోగ్యవంతులకు సేవలు అందించడానికి, కారు డ్రైవర్లుగా, బయట నుంచి వస్తువులు తేవడానికి, కిరాణా, కూరగాయలు తేవడానికి ఇలా పలు పనులు చేయడానికి కొన్ని లక్షల మంది వివిధ కుటుంబాల్లో గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు ఈ ఉపాధిని వ్యక్తిగతంగా ఏదైనా సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పొందుతున్నారు. ముఖ్యంగా 24.7 సెలవులు, హక్కులు, సరైన వేతనాలు, సౌకర్యాలు లేకుండా పనిచేస్తూ తమ దైనందిన జీవితాన్ని దీనంగా గడుపుతున్నారు. కనీస వేతన చట్టం, పనిగంటలు కూడా వీరికి తెలియవు అంటే అతిశయోక్తికాదు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు, బడుగు బలహీన వర్గాల నుంచి అందునా బాలికలు మహిళలు ఈ వృత్తిచేపడుతూ తమ జీవిత అవసరాలు తీర్చుకోవడానికి గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల వయస్సు నుంచి వృద్ధాప్యం ఉన్నవారు వరకు ఈ వృత్తిలో ఉండుట గమనార్హం. పగలు రాత్రి తేడా లేకుండా, పనిగంటలు లేకుండా నెలకు ఇరవై వేల నుంచి నలభైవేల వేతనాల మధ్య పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కనీస వేతన చట్టం, మెటర్నిటీ చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం అమలు చేయాలి. ముఖ్యంగా అవగాహన కల్పించాలి. కేర్ సర్వీస్‌లో సేవలు అందిస్తున్న ఈ గృహ కార్మికుల పట్ల పలువురు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వీరికి సరైన వేతనాలు, పనిగంటలు, సక్రమంగా పనిచేయడానికి సరైన వసతులు ఏర్పాటు చేయాలి. గృహ కార్మికుల్లో మూడోవంతు అనగా 76.2 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. కేవలం ఒక వంతు మాత్రమే మగవారు గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిలో అధికశాతం అనగా 81 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. గృహకార్మికుల సంరక్షణకు సరైన చట్టాలు చేయాలి. అమలు చేయాలి. పోలీసులు, న్యాయవ్యవస్థ వీరి రక్షణకు కావలసిన చర్యలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాల ద్వారా వీరికి అవగాహన కల్పించాలి. పనిచేయించుకునే యజమానులు, సంస్థలు కూడా గృహ కార్మికుల సంరక్షణకు సరైన చర్యలు చేపట్టాలి. గృహకార్మికులు బానిసలు కారు అనే భావన మరువరాదు.అలాగే వివిధ రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లిన గృహకార్మికుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా గృహ కార్మికులుగా మన దేశ ప్రజలు కూడా మారకూడదు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందరికి అందుబాటులోకి తేవాలి. నైపుణ్యాలు అభివృద్ధిపరచాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అవసరమైన మేరకు సంక్షేమ పథకాలు అందించాలి. పరిశ్రమలు స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా ఈ గృహకార్మిక వ్యవస్థను సాధ్యమైనంత వరకూ తగ్గించవచ్చు. బడ్జెట్లో ఎక్కువ నిధులు మంజూరు చేయడమే చాలా సమస్యలకు పరిష్కారం. ఆత్మనిర్భర్ భారత్‌గా భవిష్యత్తులో భారత్ వెలుగొందుతుంది.

# కాంగ్రెస్ నెత్తిన పాలుపోసిన బిజెపి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

బిజెపి హిందుత్వ అజెండాను అమలు చేయడంలో, నాటి టిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవడంలో సరైన వ్యక్తిగా బిజెపి జాతీయ నాయకత్వం సంజయ్‌వైపు మొగ్గుచూపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షపదవి కోసం లక్ష్మణ్,డికె అరుణ, జితేందర్ రెడ్డి తీవ్రంగాపోటీ పడ్డారు. 2023లో రాష్ట్రంలో అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం, పార్టీ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించే నేతగా కరుడుగట్టిన హిందుత్వవాదిగా, దూకుడు స్వభావం గల ఓబిసి నాయకుడిగా బండి సంజయ్‌ను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నియమించారు. బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనదైన శైలిలో, భాగ్యలక్ష్మి టెంపుల్ వేదికగా బిఆర్ఎస్‌తో నువ్వా,నేనా అన్నరీతిలో పోటీపడి నాలుగు సీట్లను 48కి తెచ్చిన ఘనత బండి సంజయ్‌దే అన్న పేరుంది.ఆయన అధ్యక్షుడుగా దుబ్బాక, హుజురాబాద్ గెలుపు బిజెపిలో బండి గ్రాఫ్ అమాంతం పెరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ నేతలు అందులో మోడీ, అమిత్‌షా సైతం అభినందించే స్థాయికి ఎదిగారు. 2014లో కేవలం 4.2 శాతం ఉన్న పొత్తులో భాగంగా ఐదు సీట్లు సంపాదించింది.అదే 2018లో కాంగ్రెస్ ఓట్ షేర్ 28.4శాతం మాత్రమే. బిజెపి ఓట్‌షేర్ ఏడు శాతానికి పెరిగిన ఒకే ఒక సీటుకు పరిమితం అయింది.2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19.4శాతానికి పెరగడంతో బిజెపిజాతీయ నాయకత్వానికి ఆశలు చిగురించాయి.బండి సంజయ్ అధ్యక్షుడు అయిన తర్వాత కెసిఆర్‌కు ధీటైన వ్యక్తిగా ప్రజలు విశ్వసించడం మూలాన ఓట్‌షేర్ గ్రేటర్ ఎన్నికల నాటికి 35.5 శాతం పెరిగింది. 2023 ఎన్నికల్లో అధికారం తమదే అన్న ధీమాతో ముందుకు సాగింది. పెరుగుడు విరుగుడు కొరకే అన్నట్లుగా తెలంగాణబిజెపిలో అంతర్గతకుమ్ములాటలు పెరిగినాయి. అమృతమహోత్సవ కాలంలో ఎన్నడూలేని విధంగా ఎదుగుతున్న దశలో పార్టీ అధ్యక్షుడుబండి సంజయ్ వ్యవహారశైలిపై అప్పటికే సీనియర్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు కోకొల్లలు.ఇంకా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత పార్టీలో అధ్యక్షుడే టార్గెట్‌గా అసమ్మతి గొంతెత్తారు. ట్విట్టర్ వేదికగా రఘునందన్ రావుకు జితేందర్ రెడ్డి మద్దతు ప్రకటిస్తున్నట్టుగా తెలిపారు. కట్ చేస్తే ఎన్నికల్లో పుస్తెల తాడు అమ్మి గెలిచిన అని చెప్పే ఎంపి బండి సంజయ్‌కు ఓ పేపర్‌యాడ్ ఇచ్చేందుకు వంద కోట్ల రూపాయలు ఎక్కడినుండి వచ్చాయంటూ ప్రశ్న లేవనెత్తారు. అధ్యక్షుడంటే పవర్ సెంటర్ కాదని కేవలం సమన్వయకర్త అని ధర్మపురి అరవింద్ బండిమీద నిప్పులు చెరిగారు. ఆధిపత్యపోరు బిజెపి బలహీనం కావడానికి కారణం అయింది.దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ గెలుపు తర్వాత నిజంగానే బిజెపివైపు గాలి వీస్తోందని భావించి ఈటెల రాజేందర్ పార్టీలోకి వచ్చారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో యుద్ధ వాతావరణం మరిపించే విధంగా హోరాహోరి జరిగిన పోటీలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందే సరికి,ఇక కెసిఆర్‌ను ఢీకొట్టే బండి సంజయ్ అంటే జనాలు నమ్మారు. ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఖాళీ చేసి బిజెపి పక్కన చేరినారు.దక్షిణాదిన బిజెపిని ఎలాగైనా అధికారంలోకి తేవాలని అధిష్టానం అనేక ప్రయత్నాలు చేస్తుంటే, తెలంగాణ బిజెపిలో నాయకుల మధ్య ముసలం పుట్టింది. ఓబిసిలుగా చెప్పుకునే ఈటెల ఒకవైపు, అరవింద్ ఒకవైపు బండి సంజయ్ పక్కలో బల్లెంలా మారడం,బండి సంజయ్ మూలంగా గెలుపు పక్కన పెడితే అసలు ఎన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు దక్కవనే ఉచిత ప్రచారం అధిష్టానం నమ్మింది. ఓబిసి బిడ్డ బండికి ఉద్వాసన పలికింది. బండి సంజయ్ అధ్యక్ష పదవిపోవడం జీర్ణించుకోలేదు.దానితో లుకలుకలు మొదలైనాయనే విమర్శ ఉంది.బండి సంజయ్ మార్పుతో కాంగ్రెస్ నుంచి వచ్చిన వలస నేతలు సొంత గూటికి ఒక్కొక్కరు ఎలక్షన్ల సమయానికి చేరుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో గోషామహల్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే ప్రవక్తపై ఉద్దేశించిన వ్యాఖ్యలకుగాను గత యేడాది ఆగస్టులో రాజాసింగ్‌పై ఆపార్టీ నాయకత్వం సస్పెన్షన్ వేటేసింది. ముస్లిం ఓటుబ్యాంక్ కోసం హిందూత్వ పార్టీగా చెప్పుకునే బిజెపి సైతం రాజాసింగ్ సస్పెన్షన్ ప్రజలు జీర్ణించుకోలేదు. తెలంగాణ బిజెపిలో అగ్నిపర్వతం బద్ధలైనట్లుగా ఒక్కసారిగాఅంతర్గత కుమ్ములాటలను తెరపైకి తెచ్చాయి.త్వరలో బిజెపిఅధ్యక్షుడు మారిపోతున్నాడంటూ మీడియాలో వార్తల్లు. ఆరోపణలకు ఆజ్యంపోసినట్టుగా కిషన్ రెడ్డికి పట్టంకట్టారు. ఓబిసి అయినందునే ఆరుగాలం కష్టపడి పార్టీగ్రాఫ్ పెంచిన సంజయ్‌ను తొలగించి సూర్యాపేట సభలో అమిత్‌షా గెలిపిస్తే బిసిలను సిఎంగా చేస్తామని చెప్పిన మాటలను విశ్వసించలేదు.తులసివనం లాంటి బిజెపితో గంజాయి మొక్కలాంటి వ్యక్తులుచొరబడ్డారని అందుకే కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపి గెలవడం కష్టమని బిజెపి నాయకురాలు వ్యాఖ్యానించారు. బిజెపికి ఓబిసిలంటే గిట్టదనే ప్రచారం ఉంది. బండి రెడ్డి, వెలమ కులం అయితే ఇవి ఏమి అడ్డొచ్చేవి కాకపోయేవని బిసి సమాజం తప్పుపట్టింది. అందుకే ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని నమ్మి పట్టం కట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ఓటమికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేలవమైన నాయకత్వం కారణమనే భావన అందరిలో నెలకొంది.బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉంటే కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.బిజెపి జాతీయనాయకత్వం తీసుకున్న నిర్ణయంతో పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. విచిత్రమేమిటంటే నలుగురు ఎంపిలు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తే ఏఒక్కరిని అసెంబ్లీ గేట్ తాకనీయలేదు.దీనికికారణం రాష్ట్రనాయకత్వం స్వయంకృతా పరాధాలే. ఏడు దశాబ్దాల తర్వాత బిజెపికి జవసత్వాలు నింపిన బండి సంజయ్ మారడానికి బిఆర్ఎస్ పార్టీయే కారణమని బిజెపి నాయకులు సైతం చెవులు కొరకడం కన్పించింది. కవలం రెండుశాతం లోపే ఓట్ షేరింగ్ తేడా ఉన్నందున బండి సంజయ్ అధ్యక్షులుగా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు.

# 28 మందితో మధ్యప్రదేశ్ కేబినెట్

## 11 మంది ఒబిసి మంత్రులే..18 మందికి కేబినెట్ బెర్త్‌లు




**భోపాల్, డిసెంబరు 25:** మధ్యప్రదేశ్ కొత్తకేబినెట్ కొలువుదీరింది. మొత్తం 28 మంత్రులు సోమ వారం ప్రమాణ స్వీకారంచేసారు. వీరిలో 11 మంది ఒబిసి కేటగిరికి చెందినవారే కావడం గమనార్హం. గవర్నర్ మంగుభాయ్ పటేల్ వీరందరిచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌తో పాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు జగదీష్ దేవ్‌డా, రాజేంద్ర శుక్లాలు కూడాప్రమాణం చేసారు. అలాగే కేంద్ర మాజీ మంత్రులు ప్రహ్లాద్ పటేల్; బిజెపి జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియాలుకూడా మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. వీరిలో 18 మంది కేబినెట్ బెర్త్‌ల్లోకి రాగా మిగిలిన 10 మంది జూనియర్ మంత్రులు లేదా సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. కొత్తకేబినెట్‌లో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు.

మాజీ సిఎం ప్రతిష్టాత్మకంగాప్రారంభించిన లాడ్లీ బెహనా యోజనా పథకంతోనే ఓటుబ్యాంకు భారీ ఎత్తున పెరిగిందని భావిస్తున్న బిజెపి కేవలం ఐదుగురికి మాత్రమే మహిళలకు అవకాశాలిచ్చింది. కొత్తకేబినెట్‌లో 12 మంది ఒబిసికి చెందినవారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌కూడా ఒబిసి కేటగిరికి చెందినవారే కావడం గమనార్హం. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసుకోవాలని భావిస్తున్న బిజెపి వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని అందరికీ సమాన అవకాశాలిచినచంది. ప్రమాణ స్వీకారంచేసిన వారిలో నిర్మలా భూరియా, నారాయణ్ కుష్వాహా, నాగర్‌సింగ్ చౌహాన్‌లు కూడా ఉన్నారు. భూరియా గతంలో జూనియర్ ఆరోగ్యమంత్రిగా పనిచేస్తే కుష్వాహా జూనియర్ హోంమ ంత్రిగాపనిచేసారు. గిరిజన నాయులు సంపతీయ ఉయ్‌కే, విజయ్‌షా, కరణ్‌సింగ్ వర్మ, రాకేష్‌సింగ్; విశ్వాస్ సారంగ్, రాకేష్ శుక్లా,చైతన్య కశ్యప్, ఇందర్‌సింగ్ పర్మార్, ఉదయ్ ప్రతాప్‌సింగ్‌లు కూడా ఉన్నారు. వీరితో పాటుగానే ప్రధుమన్‌సింగ్ తోమర్ గత కేబినెట్‌లో ఇంధన మంత్రిగాపనిచేసారు. జలనవరులశాఖలో పనిచేసిన తులసీ రామ్ సిలావత్, రెవెన్యూ, రవాణా మంత్రిగాపనిచేసిన గోవింద్‌సింగ్ రాజ్‌పుత్, ఐదల్‌సింగ్ కన్సానాలు ఉన్నారు. వీరు నలుగురు కూడా కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియాకు మద్దతుగా నిలిచి పార్టీని వీడి బిజెపిలోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీరివల్లనే కమల్‌నాథ్‌ప్రభుత్వం మధ్యప్రదేశ్‌లో కుప్పకూలింది.

ఇక జూనియర్ మంత్రులు స్వతంత్ర వ్యవహారాల కేటగిరిలో కృష్ణగౌర్, ధర్మేంద్ర భావ్ లోధి, దిలిప్ జైస్వాల్, గైతమ్ తేత్వాల్, లఖన్‌పటేల్; నారాయణ్ సింగ్ పవార్‌లు ప్రమాణంచేసారు. సహాయ మంత్రులుగా నరేంద్ర శివాజీ పటేల్, ప్రతిమా బాగ్రి, దిలీప్ అహిర్‌వార్, రాధాసింగ్‌లు కూడా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. కొత్తపాత ముఖాలతోనే కొత్తకేబినెట్‌ను ఏర్పాటుచేసారు. మూడేళ్ల క్రితం కాంగ్రెస్‌నుంచి బిజెపిలోకి దూకినవారికి కూడా బిజెపి ఈసారి ప్రాధాన్యతనిచ్చింది. అలాగే చౌహాన్‌ప్రభుత్వంలో పనిచేసిన సీనియర్లకు కూడా పెద్దపీటవేసింది.

గత కేబినెట్‌లో పనిచేసి ఎన్నికల్లో ఓటమి పాలయినవారు 12 మందివరకూ ఉన్నారు. ఇతరత్రా పోటీచేసి గెలిచినవారిలో ఆరుగురికి మంత్రిపదవులు దక్కాయి. వీరిలో భూపేంద్రసింగ్, గోపాల్ భార్గవలున్నారు. వీరిలో భార్గవ తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భోపాల్‌లో మంత్రివర్గం మొత్తం 35 మందికి మించకుండా ఉండాలి.

కొత్తగా ఉఎన్నికైన వారికి మంత్రిపదవులు ఇవ్వడంలో హైకమాండ్‌తోను, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాతోను విస్తృత స్థాయి చర్చలుజరిపిన తార్వతనే వారికి ఛాన్స్ ఇచ్చారు. మొత్తం 230 స్థానాల్లో బిజెపి 163 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకే పరిమితం అయిన సంగతి తెలిసిందే. కేవలం ఎంపిలోనే కాకుండా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో కూడా కాంగ్రెస్‌ను గద్దెదించి బిజెపి మళ్లీ పగ్గాలుచేపట్టింది.



## బీజింగ్‌లో రికార్డుస్థాయిలో హిమపాతం!

**బీజింగ్, డిసెంబరు 25:** ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో సుదీర్ఘంగా హిమ పాతం, చలిని బీజింగ్ చవిచూసింది. డిసెంబరు 11వ తేదీ నుంచి ఇక్కడ 0 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవడం మొదలైంది. దాదాపు 300 గంటలు నిరంతరంగా మైనస్ డిగ్రీల్లోనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆదివారం బీజింగ్‌లోని నాంజియావ్‌లో ఉష్ణోగ్రత 0 డిగ్రీల సెల్సియస్ దాటింది. 1951 తర్వాత ఇంత సుదీర్ఘకాలం డిసెంబర్‌లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ సారి చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పడిపోయి -40డిగ్రీలకు కూడా చేరుకొన్నాయి. ఈ నెలలో చైనాలో చలి తీవ్రత దారుణంగా పెరిగింది. ఉత్తర చైనాలోని పలు నగరాల్లో గృహాలకు వెచ్చదనాన్ని ఇచ్చే సౌకర్యాలను పూర్తి సామర్థ్యం మేరకు వాడుకున్నారు.

హెనాన్ ప్రావిన్స్‌లో మంచు కారణంగా హీటింగ్ వ్యవస్థలు మొరాయించాయి. ముఖ్యంగా వాంగ్ ఫెంగ్ పవర్ ప్లాంట్‌లో సమస్య కారణంగా జియావ్‌ఝూ నగరంలోని హీటింగ్ వ్యవస్థలో సమస్యలు ఎదురయ్యాయి. పుయాంగ్, పింగ్‌డింగ్ షాన్ నగరాల్లోని ప్రభుత్వ భవనాల్లో హీటింగ్ వ్యవస్థలు నిలిచిపోయాయి. ఈ ప్రావిన్స్‌లో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు ఈ వారం -15 డిగ్రీలుగా ఉన్నాయి.

ఇక బీజింగ్ మెట్రో వ్యవస్థ కూడా చలికి తీవ్రంగా ప్రభావితమైంది. మంచు పరిస్థితుల కారణంగా ఇటీవల రెండు మెట్రో రైళ్లు ఢీకొనడంతో వందల మంది గాయపడ్డారు. గన్సు ప్రావిన్స్‌లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కూడా మంచు కారణంగా సహాయక చర్యలు మందకొడిగా సాగుతు న్నాయి. ఇప్పటి వరకు ఈ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 149కి పెరిగింది. గత వారం ఇక్కడ 6.2 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం విదితమే. భూకంపం కారణంగా 2లక్షల ఇళ్లు దెబ్బతినగా, 15వేల గృహాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు 1,45,000 మంది నిర్వాసితులయ్యారు. తాజాగా దేశంలో హిమపాతం వీరి సమస్యలను మరింత పెంచింది.

## దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరం

### క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఏసుక్రీస్తు జీవిత సందేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ కొనియాడారు. దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందడానికి యేసుక్రీస్తు పనిచేశారని చెప్పారు. సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారని కొనియాడారు. ఈఆలోచనలు దేశ అభివృద్ధికి మార్గ నిర్దేశం చేస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ మాట్లాడారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని మనం క్రిస్మస్‌గా జరుపుకుంటాం. ఆయన అందించిన జీవిత సందేశం, విలువలను గుర్తుంచుకోవడానికి ఇది ఒక సందర్భం. దయ, సేవ ఆదర్శాలతో ఆయన జీవించారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందే సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన కృషి చేశారు. ఈ ఆదర్శాలు మనదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా పనిచేస్తాయి అని ప్రధాని మోడీ అన్నారు. ప్రసంగంలో భాగంగా పోప్‌ను కలిసిన సమయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. చిరస్మరణీయ క్షణంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి సామాజిక సామరస్యం, సోదరభావం, వాతావరణ మార్పు, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలపై చర్చించామని ఆయన చెప్పారు.

## మహారాష్ట్ర మంత్రికి కొవిడ్ పాజిటివ్

**ముంబై, డిసెంబరు 25:** మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ధనుంజయ్ ముండేకు కొవిడ్ సోకినట్లు ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ తెలిపారు. అయితే వైరస్ ఇన్‌ఫెక్షన్ గురించి ఎవరూ భయపడనవసరం లేదని పవార్ అన్నారు. 'నా కేబినేట్ సహచరుడు ధనుంజయ్ ముండేకు కొవిడ్ పాజిటివ్ వచ్చింది. నాగ్‌పూర్‌లో జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరి రోజు ముండేకు కొవిడ్ నిర్ధారణ అయింది. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని పవార్ తెలిపారు. 'కొవిడ్ నిర్ధారణ అయితే వెంటనే మంత్రి హోం ఐసోలేషన్‌కు వెళ్లి చికిత్స తీసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం వేట

### రంగంలోకి ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే



**జమ్మూకాశ్మీర్, డిసెంబర్ 25:** భారత భూభాగంలో భారత సైనికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల నలుగురు జవాన్లు అమరులైన ఘటనతో మరింత అప్రమత్తమైన ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తోంది. డిసెంబర్ 21వ తేదీన రాజౌరీలో జరిగిన ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకునేందుకు చేపట్టిన గాలింపు ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాజౌరీ, పూంఛ్ సెక్టార్‌లలో కొనసాగుతున్న ఉగ్రకార్యకలాపాలపై భారత సైన్యం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్వయంగా కాశ్మీర్ చేరుకుని సమీక్ష నిర్వహించనున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరీ, పూంఛ్ జిల్లాలో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా ఇండియన్ ఆర్మీ గాలింపు చేపట్టింది. దీనికోసం ఉగ్రవాదుల మధ్య కనెక్షన్లు ఉండకూడదని ఇవాళ మూడోరోజు కూడా ఇంటర్నెట్ సేవలను బంద్ చేశారు.

మరోవైపు ఇక్కడ కూంబింగ్ ఆపరేషన్లను కూడా సైన్యం ముమ్మరం చేసింది. ముఖ్యంగా ఇటీవల సైనిక వాహనాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతాలపై భద్రతా దళాలు కీలకంగా దృష్టి సారించాయి. ఇటీవల పూంఛ్ జిల్లాలోని దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతంలో సైనికులను తరలిస్తున్న రెండు వాహానాలపై నలుగురైదుగురు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు భారత జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతంలో ముగ్గురు పౌరులు సైనిక కస్టడీలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన ఇండియన్ ఆర్మీ, అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దీనికి బాధ్యతగా కొందరు అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. సైన్యం చేపట్టిన దర్యాప్తు 72 గంటల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇక ఉగ్రదాడిలో మరణించిన సైనికులు వీరేంద్రసింగ్, గౌతమ్‌కుమార్ భౌతిక కాయాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి నివాళులు అర్పించారు.

ఇటీవల రెండు సైనిక వాహనాలపై ఉగ్రదాడి జరిగి నలుగురు జవాన్లు అమరులైన రాజౌరీ సెక్టార్‌లో సోమవారం ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే పర్యటించనున్నారు. ఈ ప్రాంతంలో సైన్యం చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల తీరును ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. ఈ క్రమంలోనే ఉగ్రదాడిలో మృతి చెందిన సైనికులకు ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే నివాళి అర్పించనున్నారు. ఇక జమ్మూలోని నగ్రోటలో ఆర్మీ వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో ఆర్మీ చీఫ్ సమీక్ష జరపనున్నారు. ఏడాది వ్యవధిలోనే ఇక్కడ జరిగిన దాడుల్లో దాదాపు డజను మందికిపైగా సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్, మేజర్‌స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఇజ్రాయెల్, గాజా యుద్ధంతో బెత్లెహేంలో క్రిస్మస్ వేడుకలు రద్దు




**బెత్లెహేం, డిసెంబరు 25:** ఇజ్రాయిల్ గాజాలమధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న యుద్ధం కారణంగా గాజాపట్ల సానుభూతి తెలుపుతూ క్రీస్తు జన్మస్థలం బెత్లెహేంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు రద్దయ్యాయి. గాజాలో పెరుగుతున్న మరణాలు, విధ్వంసం ప్రపంచదేశాలను కలవరపరుస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నగరంలోనూ క్రిస్మస్ వేడుకలు నిలిపివేసారు.

అయితే అక్కడకు చేరుకున్న లాటిన్ మతపెద్దమాత్రం గాజాలోని పాలస్తీనియన్లపట్ల సానుభూతి పలుకుతూ శాంతి సందేశం ఇచ్చారు. ఓపక్క భీకరయుద్ధం జరుగుతున్న తరుణంలోక్రిస్మస్ వేడుకలకు ప్రజలే దూరంగా ఉంటున్నారు. క్రీస్తు జన్మస్థలం అయిన బెత్లెహేం నగరం పూర్తిగా ఎడారిగా మారిపోయింది.

క్రిస్మస్ ట్రీలు ఏర్పాటుకాలేదు. చర్చి పెద్దలు కూడా ఎలాంటి అనవసర వేడుకలు నిర్వహించవద్దని, గాజా ప్రజలకు సానుభూతిగా కొనసాగాలని సందేశం ఇచ్చారు. జెరూసలమ్ చర్చి పెద్ద పీయర్‌బాట్టిస్టా పిజ్జాబాల్లా బెత్లెహేంకు వచ్చారు. సాంప్రదాయంగా ధరించే నలుపు, తెలుపు దుస్తులు ధరించి ఆయన శాంతి సందేశం ఇచ్చారు. మా హృదయాలన్నీ గాజాచుట్టూనే ఉన్నాయని, గాజాలోని క్రైస్తవ ప్రజానీకానికి ఎలాంటి హాని కలుగకూడదన్నదే తమ అభిమతమని అన్నారు.

సిస్టర్ నబిల్లా సలాహ్ గాజాలోని కేథలిక్ హోలిచర్చినుంచి వచ్చిన ఆమె మాట్లాడుతూ అన్ని క్రైస్తవ వేడుకలను రద్దుచేసినట్లు తెలిపారు. ట్యాంకులు, బాంబులు, తుపాకులమోతమధ్య మా చర్చిగంటలను ఎలా మోగించగలమని, ఎలా వేడుకలు నిర్వహించుకోగలమని ఆమె ప్రశ్నించారు. ఎవరికీ సంతోషం లేదని, క్రిస్మస్ ట్రీలు లేవని, ఎలాంటి అలంకరణలు లేవని, ఫ్యామిలీ డిన్నర్‌లు ఎకనకడా లేవని ఆమె వాపోయింది.

## హమాస్ సొరంగంలో బందీల మృతదేహాలు

**జెరూసలెం, డిసెంబరు 25:** హమాస్ చెరలో ఉన్న మరో ఐదుగురు బందీలు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను హమాస్‌కు చెందిన సొరంగంలో గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించేందుకు ఇజ్రయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఐడిఎఫ్ దళాలు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలోనే హమాస్‌కు చెందిన ఒక సొరంగంలో ఐదుగురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ రక్షణ దళాలు గుర్తించాయి. వీరికి ఇజ్రాయెల్ సైన్యం నివాళులర్పించింది. మృతదేహాలను ఇజ్రాయెల్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

కాగా ఈ సొరంగానికి సంబంధించిన విడియోను కూడా సైన్యం ఎక్స్‌లోపోస్టుచేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం ముగ్గురు బందీలనుకాల్చేసిన విషయంవిదితమే. ఇది తమకు అంతులేని విషాదమంటూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## షాపులన్నీ కన్నడ భాషలో బోర్డులు పెట్టాల్సిందే

### బెంగళూరు చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు

**బెంగళూరు, డిసెంబరు 25:** బెంగళూరు మహానగరంలోని అన్ని షాపులు కూడా వారి బోర్డుల్లో కనీసం 60శాతం కన్నడభాషలో ఉండాలని మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలు జారీచేసింది. హిందీ వర్సస్ కన్నడ వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో బెంగళూరు కార్పొరేషన్ షాపర్లకు ఈ ఆదేశాలు జారీచేసింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికే కమిషనర్ తుషార్ గిరినాథ్ ఈమేరకు సోమవారం అందరికీ ఉతనతర్వులు జారీచేస్తూ ఆదేశాలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కన్నడ రక్షా వేదికసంస్థ కార్యక్రమంలోప్రసంగిస్తూ కన్నడ భాషపైఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నగరంలో 1400 కిలోమీటర్లమేర ప్రధాన రోడ్లు, ఉప మార్గాలు ఉన్నాయని, అన్నింటిలోను వాణిజ్య కార్యకలాపాల షాపులు ఉన్నాయని, వీటిని జోన్ల వారీగా సర్వేచేసామని తెలిపారు. సర్వే తర్వాత వారికి నోటీసులు జారీచేసామని, 60 శాతం కన్నడభాషలో బోర్డులుండాలని చెప్పామన్నారు. వారికి వచ్చేఏడాది ఫిబ్రవరి 28వరకూ గడువు ఇచ్చామని, కన్నడ భాషలోనే నేమ్‌ప్లేట్‌లు ఉండాలని, అలా చేసిన తర్వాత వాటిఫోటోలతో నివేదికలను సంబంధిత జోనల్ కమిషనర్లకు పంపించాలనిసూచించారు. గడువు తేదీ తర్వాత వాటి లైసెన్సులు సస్పెండ్‌చేయడం జరుగుతుందని లేదా పూర్తిగా రద్దు అయినా చేస్తామనిచీఫ్ కమిషనర్ చెప్పారు. కర్ణాటకలో కొన్ని షాప్‌ల సైన్‌బోర్డులు కొన్ని కన్నడ భాషలోను మరికొన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఉన్నాయి. షాప్‌కీపర్లు ప్రస్తుత ఉత్తర్వులను పెద్దగా పట్టించుకోవడంలేదు ఎందుకంటే అందరూ మూడుభాషల్లో నేమ్‌ప్లేట్లు పెడుతున్నందున ఇబ్బంది ఏముంటుందని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పగ్గాలుచేపట్టినప్పటినుంచి కూడా రాష్ట్రంలో ఎవ్వరైనా సరే కన్నడ భాషను నేర్చుకోవాలని, మనందరం కన్నడిగులమని, ఈప్రాంతంలో విభిన్న భాషలు మాట్లాడేవారంతా కూడా ఉన్నారని, వారంతాకూడా కన్నడ భాషను నేర్చుకోవాల్సిందేనని అన్నారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లలో స్థానిక భాషను నేర్చుకోకుండా అక్కడ మనుగడ కష్టంగా మారుతోంది. అయితే కన్నడ నాడులో మాత్రం కన్నడ మాట్లాడలేక పోయినా మనగలుగుతున్నారని అన్నారు. మన భాషను ఇతరులకు నేర్పడం కంటే వారిభాషలను ముందు మనం నేర్చుకుంటున్నామన్నారు. అంతకు ముందు కూడా సిద్ధరామయ్య తన హయాంలో కన్నడాభాషను విరివిగా ఉపయోగించాలనికోరారు. అంతేకాకఉండా బెంగళూరులోని మెట్రో స్టేషన్లలో హిందీపేర్లను టేపులు వేసి కప్పిన ఆందోళన కూడా తెలిసిందే.

## పట్టాలు తప్పిన అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్

**అజ్మీర్(రాజస్థాన్), డిసెంబరు 25:** రాష్ట్రంలోని అజ్మీర్‌జంక్షన్‌లో అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్‌లోని నాలుగు కోచ్‌లు ఈ ఉదయం 7.50 గంటలకు మదార్ రైల్వే యార్డ్ వద్దసేఫ్టీబ్రేక్‌లను వదులుతున్నపుడు బోల్ ఓవర్ కారణంగా పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు, డిఆర్‌ఎం స్పాట్‌కు చేరుకుని నాలుగు కోచ్‌లను మళ్లీ పట్టాలపైకి తెచ్చే ఏర్పాట్లు ముమ్మరంచేసారు. ఎలాంటిప్రాణనష్టం జరగలేదని సిపిఆర్‌ఒ కెప్టెన్ శశికిరణ్‌చెప్పారు. రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలగలేదన్నారు. రెండోలైను గుండా రైళ్లు వెళుతున్నాయని చెప్పారు. నిర్వహణ నిమిత్తం రైలు మదార్‌యార్‌నడకు వెళుతుండగా 12988 అనే నెంబరుగల రైలు పట్టాలు తప్పిందని సమాచారం వచ్చిందన్నారు. కాగా ఇదేనెలలో ముంబయికి 100 కిలోమీటర్ల దూరంలో ఉనన కసారా సెంట్రల్‌రైల్వే నెట్‌వర్క్ లోని టిజిఆర్-3 స్టేషన్‌మధ్య 24వ తేదీన గూడ్స్‌రైలులోని ఏడు లోడ్ అయిన వ్యాగన్లు పట్టాలు తప్పాయి.

అంతకుముందు కూడా బాంద్రా టెర్మినస్ జోధ్‌పూర్ సూర్యనగరిఎక్స్‌ప్రెస్‌పట్టాలు తప్పింది. జోధ్‌పూర్ డివిజన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్రా సెక్షన్‌మధ్య పట్టాలు తప్పింది.ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 11 కోచ్‌లు దెబ్బతి న్నాయి. జోధ్‌పూర్ డిజవిన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్ర సెక్షన్‌మధ్య ఈ ఘటన జరిగింది.

## క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజ కుటుంబీకుల భోజనం ఇదే!



**శాండ్రింగ్‌హామ్, డిసెంబరు 25:** క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజకుటుంబం విందు వినోదాలతో చాలా ఖరీదైన వంటకాలను ఆరగిస్తారని చాలా మంది అనుకుంటుంటారు. కానీ అది నిజం కాదని మాజీ చెఫ్ డారెన్ మెక్‌గ్రాడీ తెలిపారు. బ్రిటన్‌లోని సామాన్యుల ఇళ్లలో పండుగ రోజు ఏ వంటలైతే ఉంటాయో అవే రాజకుటుంబీకులూ స్వీకరిస్తారని తెలిపారు. ఈ విషయంలో వాళ్లు చాలా సంప్రదాయంగా వ్యవహరిస్తారని వివరించారు. 1980, 1990లలో శాండ్రింగ్‌హామ్‌లో క్రిస్మస్ వేడుకల్లో రాజకుటుంబీకులకు డారెన్ మెక్‌గ్రాడీ స్వయంగా వంట చేసి వడ్డించేవారు. ఇటీవల ఆయన 'ఓకే' అనే మ్యాగజైన్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే..

క్రిస్మస్ ముందురోజు రాజకుటుంబీకులంతా శాండ్రింగ్‌హామ్‌కు చేరుకోవడంతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఆ రోజు మధ్యాహ్నం తేనీరు, రుచికరమైన శాండివిచ్‌లు, కేక్‌లతో విందు భోజనాలు ప్రారంభమవుతాయి. తర్వాత కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ పలకరింపులుంటాయి. రాత్రి భోజనంలో చేపల వంటకాలు, సలాడ్, శాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌లో పెంచిన లేడి మాంసం వంటివి వడించేవాళ్లం. డెజర్ట్ కింద 'టార్టే టాటిన్' లేదా రాణి ఎలిజబెత్-11కు అత్యంత ఇష్టమైన 'చాకొలెట్ పర్ఫెక్షన్ పై' ఉండేవి. డ్రింక్స్ విషయంలోనూ రాయల్ ఫ్యామిలీ చాలా సంప్రదాయంగా ఉండేది. సాయంత్రం 'జిన్', 'దుబోనెట్'తో డ్రింక్స్ ప్రారంభిస్తారు. రాయల్ సెల్లార్‌లోని సైనికుడొకరు రాత్రి భోజన సమయంలో షాంపైన్, ఫైన్ వైన్స్ సర్వ్ చేసేవారు. భోజన సమయంలో కుటుంబీకులంతా కొన్ని నియమాలను కచ్చితంగా ఆచరించేవారు. రాణి వచ్చే వరకు ఎవరూ కూర్చునేవారు కాదు. అలాగే ఆమె తినడం ప్రారంభించేవరకు మిగతా ఎవరూ భోజనాన్ని స్వీకరించేవారు కాదు. వీటిలో చాలా నియమాలు ప్రస్తుత రాజు ఛార్లెస్-111 హయాంలోనూ కొనసాగుతాయని అనుకుంటున్నా. తర్వాత అదే రోజు రాత్రి నేను సాఫ్ట్ డిస్కోకు డిజెగానూ వ్యవహరించేవాణ్ని. రాత్రి ఒంటిగంట వరకు అది కొనసాగేది. ఒకసారి ఈ డిస్కో వేడుకకు ప్రిన్సెస్ డయానా కూడా వచ్చారు. క్రిస్మస్ రోజు ఉదయం అల్పాహారంతో భోజనాలు ప్రారంభమయ్యేవి. రాజకుటుంబంలోని మహిళలంతా వాళ్ల పడక గదుల్లోనే తర్వాతి కార్యక్రమాలకు సిద్ధమవుతూ అల్పాహారాన్ని స్వీకరించేందరు. మధ్యాహ్నం సరిగ్గా 1:15 గంటలకు భోజనానికి కూర్చునేవారు. స్థానికంగా నోర్ఫోక్ ప్రాంతంలో పెంచిన టర్కీ కోళ్లతో చేసిన వంటకం ఇందులో ప్రధాన ఆకర్షణ.

రాణి ఎలిజబెత్-11కు వడ్డించే వంటకాల్లో అల్లం ఉపయోగించేవాళ్లం కాదు. అలాగే ఘాటుగా ఉండే ఉల్లిని కూడా వాడేవాళ్లం కాదు. ప్రజలతో మాట్లాడేటప్పుడు ఎలాంటి వాసన రావొద్దని ఆమె ఉల్లికి దూరంగా ఉండేవారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 2:30 వరకు వంట చేసేవాళ్లం. తర్వాత రాణి ప్రసంగానికి హాజరయ్యేవాళ్లం. ప్రస్తుత రాజు ఛార్లెస్-111 కూడా ఈ సంప్రదాయాలన్నింటినీ కొనసాగిస్తారని అనుకుంటున్నా. ముఖ్యంగా సేంద్రియ ఆహారాన్ని ఆయనెక్కువగా ఇష్టపడతారు. పైగా దిగుమతి చేసుకున్న వాటి కంటే స్థానిక వస్తువులు, సరుకులు, కూరగాయలనే ఉపయోగించాలని ఆయన చెబుతుంటారు.

అయితే రాయల్ కుటుంబంలో ఇప్పుడు కొంతమంది తమ వ్యక్తిగత ఆహార అలవాట్లకు అనుగుణంగా వంటి చేయించుకుంటున్నారు. కానీ నేను పనిచేసిన సమయంలో అలా ప్రత్యేకమైన నియమాలేమీ ఉండేవి కాదు. క్రిస్మస్ రోజు రాణి సమక్షంలో ఏది వడ్డిస్తే అందరూ అది తినాల్సిందే. ఒకవేళ నచ్చకపోతే మానేయడం తప్ప నచ్చిన వంటకం వడ్డించడం అనే సంప్రదాయం ఉండేది కాదు. క్రిస్మస్ రోజు రాత్రి ఏదైనా స్వీట్‌తో విందు భోజనాలు ముగిసేవి.

## దేశంలో కరోనా తాజాకేసులు - 628

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 628 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,09,248కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,860మంది కోలుకోగా 4054మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,334కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,135కి చేరగా,80,23,418మంది వరకు కోలుకున్నారు.1,48,564 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,13,721కి చేరింది.అందులో 68,38,529 మంది కోలుకున్నారు. 72,064 మంది మరణించారు.

# దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలనకు ఆధ్యుడు భారతరత్న అటల్ బిహారి వాజపేయి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సరికొత్త నిర్వచనాన్ని చెప్పారన్నారు. ప్రధానిమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కూడా అటల్ బిహారి వాజ్‌పేయి చూపిన మార్గంలో, సేవ, సుపరి పాలన, పేదల సంక్షేమ బాటలో నడుస్తుందన్నారు. 1999లో వాజపేయి



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ తదితరులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని సందర్భంగా డిసెంబరు 25న దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకుం టున్నామన్నారు. అంతోద్య నినాదంతో భారతదేశంలో సుపరిపాలనకు నేతృత్వంలోనప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. మోడి ప్రభుత్వం ప్రతి గ్రామానికి అప్టికల్ ఫైబర్ సేవలను అందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. రెండు లక్షలకుపైగా గ్రామపంచాయతీలను బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసిందన్నారు. వాజపేయి టెలికమ్యునికేషన్ విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధాని మోడి ఆర్థిక వ్యవస్థలో సాంకేతికతను తీసుకుని వచ్చి జన్‌ధన్ ఆధార్ మొబైల్(జెఎఎం)ని అమలు చేశారని, ఈ జామ్ ద్వారా దేశ ఆర్థిక సేవల రంగంలో చారిత్రాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు.

వాజపేయి సర్వశిక్ష అభియాన్ స్ఫూర్తితో మోడి ప్రభుత్వం కనీసం పది లక్షల మంది విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సాహిస్తూ సైంటిస్టులుగా తీర్చిదిద్దేందుకు 10వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దేశ వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నారు. డిసెంబరు 2000లో వాజపేయి ప్రభుత్వం పేద కుటుంబాల కోసం అంత్యోదయ అన్నయోజనను ప్రవేశపెట్టిందన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మోడి ప్రభుత్వం వన్ నేషన్ వన్ రేషన్ కార్డును తీసుకుని వచ్చిందన్నారు. వాజపేయి భారతీయ భాషలను ప్రోత్సాహించేవారు, నరేంద్రమోడి కూడా నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ప్రాంతీయ భాషల్లో విద్యాబోదనను ప్రోత్సహించాలని నిర్ణయించారన్నారు.

**బిజెపి కార్యాలయంలో వాజపేయి జయంతి వేడుకలు**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలను నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వాజపేయి జయంతితో పాటు సుపరిపాలన దినోత్సవం కూడా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. తన జీవితంతలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా, ఉన్నత విలువలు కలిగినటువంటి వ్యక్తిగా, నిజాయితీతో పాలన అందించిన గొప్ప నాయకుడు అన్నారు. 1977లో భారత రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా సేవలు అందించి చరిత్రలో నిలిచారన్నారు.

ఒక్క సీటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోవాల్సి వచ్చినా నిజాయతీగా వ్యవహరించిన గొప్ప నాయకుడు వాజపేయి అన్నారు. తోకజాడించిన పాకిస్తాన్‌పై కార్గిల్ విజయం సాధించడంతో పాటు రాజస్థాన్‌లో పోఖ్రాన్ అణుపరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థాలు దాటారన్నారు. పేద ప్రజల హౌజింగ్ స్కీం అయిన వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనతో పేద ప్రజలకు కోట్లాది ఇండ్లు కట్టించిన మహానుభావుడు, ఇప్పటికీ ఆ ఇండ్లే కనబడుతున్నాయన్నారు. కుగ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా రోడ్లు నిర్మించారన్నారు.

రామజన్మభూమి మందిర ఉద్యమానికి గళాన్ని అందించి, అయోధ్య రామమందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన వాజపేయి కలలను నేడు నరేంద్రమోడి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లుందన్నారు.

# వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తితో స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం

## స్వదేశీ జాగరణ మంచ్ అఖిల భారత సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** స్వదేశీ జాగరణ మంచ్ అఃల భారతీయ సమావేశాలు సోమవారంతో ముగిసినట్లు తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని తెలిపారు. ఈనెల 23న ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయని, ఈ సమావేశాల్లో తెలంగాణాకు చెందిన ప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న స్థితి గతులతో పాటు స్వావలంబి భారత అభియాన్, వికసిత భారత్ సంకల్పయాత్ర, దేశ ఆర్థిక, పురోగతి, నూతన వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం లాంటి అంశాలపై కులంకశంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పట్ల స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధుల వారి రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అంవాల గురించి తర ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాద స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలలో స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్వదేశీ వ్యాపారుల ప్రోత్సాహం లాంటి అంశాలు ప్రాధాన్యంగా కార్యాచరణను వేగవంతం చేయడానికి ఈ సమావేశాలు ప్రతినిధులు అందరికి స్పష్టమైన దిశానిర్ధేశం చేశాయన్నారు.

# వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి



శరత్ (ఫైల్)

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** వీధికుక్కలు మరోచిన్నారి ప్రాణాలను బలి తీసుకున్నాయి. అంబర్‌పేటలో నాలుగేళ్ల బాలుడు కుక్కల దాడిలో మృతి చెందిన ఘటనలు ఇంకా మన కళ్లముందు మెదలాడుతుండగానే..నగరంలో మరోదారుణం చోటుచేసుకుంది. షేక్‌పేటలో వీధికుక్కల దాడిలో 5నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి 17 రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆ చిన్నారి ప్రాణాలు విడిచాడు. స్థానికుల వివరాలు ప్రకారం..అంజి, అనూష దంపతులు షేక్‌పేట వినోబానగరంలో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 8వ తేదీన తమ 5 నెలల కుమారుడు శరత్‌ను గుడిసెలో పడుకోబెట్టి..అంజి, అనూషలు పనుల కోసం బయటికి వెళ్లారు. కాసేపటికి వచ్చి చూసేసరికి చిన్నారికి తీవ్రంగా గాయపడి..ఏడుస్తూ కనిపించారు. వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా..అక్కడి వైద్యులు నిలోఫర్‌కు పంపారు. నిలోఫర్ సిబ్బంది సూచనలతో చిన్నారిని మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. ఉస్మానియా వైద్యులు చిన్నారి శరత్‌కు శస్త్రచికిత్స చేసి..ఎన్ఎస్ ఐసియూలో ఉంచారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి 17రోజులపాటు మృత్యువుతో పోరాడి..చివరకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. కుమారుడి మరణంతో అంజి, అనూష దంపతులు కన్నీరు మున్నీరు అయ్యారు. మూడు వీధికుక్కలు గుడిసెలోకి చొరబడి చిన్నారిపై దాడి చేసినట్లు సీసీ కెమెరాల్లో గుర్తించారు. ఈ ఘటనపై స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. వీధి కుక్కలు చిన్నారులపై దాడిచేస్తున్నా..ఏ మాత్రం పట్టనట్లే ఉన్నారని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లోకసభ ఎన్నికల్లో 14 స్థానాలు కాంగ్రెస్ చేజిక్కుతాయి

## పార్టీ నాయకురాలు విజయశాంతి ధీమా

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుందని ఆ పార్టీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌వేదిక పలు అంశాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పోలుస్తూ విజయశాంతి చురకలు అంటించారు. రేవంత్‌రెడ్డి సెలవు రోజున కూడా పనిచేస్తున్నారని, కానీ కెసిఆర్ పనిదినాన రోజున కూడా సెలవు తీసుకున్నారంటూ విమర్శించారు. పనిదినాలు సెలవు దినాలుగా, సెలవు దినాలు ఎట్లానూ సెలవు దినాలుగా నడిచిన గత సిఎం కెసిఆర్ ప్రభుత్వం, పని దినాలు పని చేసే దినాలుగా, సెలవు దినాలు కూడా ప్రజల కోసం అవసరమైనప్పుడు పనిచేయాల్సిన దినాలుగా నడుస్తున్న ఇప్పటి సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ప్రభావం లోకసభ ఎన్నికల్లో కనిపిస్తుందని, 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.

# 'ప్రజాపాలన'ను విజయవంతం చేయాలి

## దాన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాల్సింది అధికారులే

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ప్రజాక్షేత్ర పరిధిలోని తీసుకుపోవాల్సిన బాధ్యత అధికారులపై ఉం టుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి సమ న్వయ సమావేశం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయ డంలో అధికారులదే కీలకపాత్ర ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ సభల్లో దివ్యాంగులకు, మహిళలకు ప్రత్యేక దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయా లన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు 100 రోజుల్లో వంద శాతం అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ విజయ వంతానికై తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహకు వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్ అధకారుల, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




అధికారులకు సూచనలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

# భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ టిక్కెట్ల పేరిట టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో భాగంగా వైజాగ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు టికెట్లు ఇప్పిస్తానని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని మోసం చేసి ఐదు లక్షల రూపాయలకు పైగా నగదును కాజేసిన నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భం గా ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. హరియాణాలోని గురుగాంకు చెందిన మహమ్మద్ రియాజ్ (34) ఓ చీటర్. గతంలో కొన్ని కార్పొరేట్ కంపెనీలలో పనిచేసిన ఇతను ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను కొనేవాడు. దీంతో తానే ఓ గోల్‌మాల్ కంపెనిని ఏర్పాటు చేసి వెబ్‌సైట్ ద్వారా అమాయకులను మోసం చే యసాగాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడిని ఇతను ఇలాగే ఐదు లక్షల 26 వేల 360 రూపాయల ను కాజేశాడు. టికెట్లు ఇప్పిస్తానని నమ్మించిన రియాజ్ ఆ తరువాత పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారం గా సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చే బట్టి రియాజ్‌ను హరియాణాలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు.

# ఇచ్చే హామీలన్నీ నెరవేరుస్తాం

## ఆ రెండు యూనియన్లకు ఓటువేస్తే బూడిదలో వేసినట్టే

## గడియారం గుర్తుకే ఓటేయండి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబరు 25:** మీ అమూల్యమైన ఓటు గడియారం గుర్తుకు వేసి గెలిపించాలని ఇచ్చిన మాటప్రకారం తప్పకుండా హామీలు నెరవేర్చుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల శ్రేయస్సు కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అన్ని రకాలుగా కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. మీ డిమాండ్లను ఖచ్చితంగా తీర్చుతానని క్యాబినెట్‌లో నేను ఉన్న ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని అన్నారు. ఆ రెండు యూనియన్ల టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు ఓట్లు వేయవద్దన్నారు. మాజీ ముఖ్య మంత్రి, గత ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని చెప్పినప్పటికి నిర్వహించలేదని అన్నారు. కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసేందుకు ఇష్టపడలేదన్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చేది లేదు సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. డబ్బులు ఇస్తేనే కారుణ్య నియామకాలు జరిగాయని ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క రూపాయి ఖర్చులేకుండా కారుణ్య నియామకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయనివ్వం అన్నారు. కొత్త మైన్స్ ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే ఖాళీ ఉన్న ఉద్యోగాలు పూర్తిచేస్తామని అన్నా రు. ఐఎన్‌టీ యూసీ 6 గ్యారంటీలను తుచా తప్పకుండా నెరవేర్చు తామని అన్నారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బాగుండాలని, సింగరేణి కార్మికులకు మంచి జరగాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని 24 గంటలు అందుబాటులో ఉంటా అన్నారు. ఎప్పుడైనా తలుపు తట్టవచ్చునని కార్మికులను కట్టికిరెప్పలా కాపాడుకుంటా అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంకు ముందు ఉంటానని సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శి సి.త్యాగరాజన్, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ శంకర్‌నాయక్, వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**బొగ్గుగనులపై మంత్రి పొంగులేటి ప్రచారం**

**కొత్తగూడెం:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జరగబోయే యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 షాఫ్ట్, జీఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ ద్వారా ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు ప్రారంభించి నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను అడ్డుకోవడం, సింగరేణి ఉద్యోగులందరికీ సొంతింటి కల 250 గజాలు ఇంటి స్థలం, రూ.20 లక్షలు వడ్డీలేని రుణం ఇప్పిస్తామన్నారు. ఈ ప్రచారంలో త్యాగరాజన్, కనకరాజు, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

# అత్యుత్సాహం ప్రదర్శించిన డీఎస్పీ

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి ఘోర అవమానం!



తనను అడ్డుకోవడంతో పోలీసులు, ఎస్‌అండ్‌పిసి సిబ్బందిని నిలదీస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీ బుధవారం జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమాలు సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుండటంతో చివరిరోజు కావడంతో అన్ని కార్మిక సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ తరపున ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చారు. అయితే ఆయన పర్యటనను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన కొత్తగూడెం డీఎస్పీ, సింగరేణి ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చిన టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులను పోలీసులు, ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది గేటు వద్ద ఆపివేసి మంత్రి పొంగులేటి పర్యటన, ప్రచారం జరుగుతోందని, ఎవరూ లోనికి వెళ్లవద్దని, కావాలంటే ఆయన పర్యటన ముగిసిన తర్వాత మీరు ప్రచారం చేసుకోండని వారిని అక్కడే ఆపివేశారు. ఆ తర్వాత ఏఐటీయూసీ నాయకులు హెడానడఫీస్‌కు రాగా ఈ సమయంలో ప్రచారం చేయకూడదని, మంత్రి ప్రచారం ఉందని, బందోబస్తులో భాగంగా మీరంతా వెనక్కి వెళ్లిపోవాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెడ్డాఫీస్‌కు చేరుకోవడంతో ఆయనను చూసిన ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది హెడ్డాఫీస్ గేట్లు మూసివేశారు. ఇది చూసిన ఎమ్మెల్యే ఆగ్రహానికి లోనయ్యారు. ఎందుకు ప్రచారం చేసుకోనివ్వడం లేదని, ఎందుకు అడ్డుకుంటున్నారని చెప్పినా కానీ డీఎస్పీతో పాటు ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది అడ్డుకోవడం సరికాదని, వారికో న్యాయం, మాకో న్యాయమా అని నిలదీశారు. ఎంత చెప్పినా కానీ ఎమ్మెల్యేను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్న విషయం తెలుసుకున్న డైరెక్టర్ (పా) బలరాం వెంటనే హెడ్డాఫీస్ ప్రధాన గేటు వద్దకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందిని నిలదీశారు. ఎలాంటి గొడవలు జరగకుండా ఆయన నచ్చజెప్పారు. అందరి ముందు ఎస్ఎస్‌వోను మందలించారు. ఎమ్మెల్యే కూనంనేనిని హెడ్డాఫీస్‌లోకి తీసుకెళ్లారు. నియోజకవర్గ ఎమ్మెల్యేను అవమానించడం సరైంది కాదని నియోజకవర్గ ప్రజలు, సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పర్యటన ఉంటే ఎమ్మెల్యేను అవమానించడం సరికాదని చెప్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి ప్రతులు దగ్ధం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 25, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 1927 డిసెంబరు 25న మనుస్మృతిని దగ్ధం చేసిన రోజును పురస్కరించుకుని సోమవారం ఆనేక మంది ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి పత్రులను దహనం చేశారు. ఈ సందర్భంగా పివొడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, బి.ఎన్.రత్న, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ సి.హెచ్.బాలకృష్ణ, దళిత నేతలు జి. శంకర్, ఎం.నర్సింగ్‌రావు తదితరులు మాట్లాడుతూ మానవజాతికి అత్యంత ప్రమాదకరమైన మనుస్మృతిని ప్రతి ఒక్కరూ దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. మను అనే వ్యక్తి మనుషుల మధ్య చిచ్చు పెట్టడానికి భారత సమాజాన్ని వర్ణాలుగా, కులాలుగా విభజించి, కొన్నికులాలను మాత్రమే పాలకులుగా ఉండటానికి వీలుగా మనుస్మృతిని రచించడం జరిగిందని ఆరోపించారు. సమాజంలో సమానత్వం రావాలంటే మను భావజాలాన్ని పూర్తిగా నిర్మూలించాలని, అప్పుడే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని, దీని కోసం దేశభక్తి కలిగిన ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులి కల్పన, డా.నిమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



లోక్‌సత్తా ఇష్టాగోష్టిలో మాట్లాడుతున్న లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

# యువతతోనే మార్పు సాధ్యం

## లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** యువత ఆలోచనా విధానంతోనే పరిపాలనలో మార్పులే తేగలుగుతారని వారితోనే మార్పు సాధ్యమని ఈ నేపథ్యంలో దేశం గురించి కానీ రాష్ట్రం గురించి కానీ పాలకుల్లో మార్పులు తెచ్చేలా లోక్‌సత్తా పని చేయాలని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా సోమవారం ఆయన హుస్నాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా హుస్నాబాద్ ప్రాంత లోక్‌సత్తా కార్యాలయంలో సమావేశమై ప్రసంగించారు. పలు రాజకీయ పార్టీలు తమ విజయం కోసం ప్రజల అవసరాలను తాకట్టు పెట్టేలా ఎన్నో లెక్కకు మించిన వాగ్ధానాలు చేస్తూ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తూ దిగజార్చే విధంగా ఉంటున్నాయని విద్యవైద్యం లాంటి రంగాలు అన్ని వర్గాలకు లాభించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యక్తిప్రయో జనాల కోసం కాకుండా సామాజికంగా సామూహికంగా లాభం ఒనగూర్చే విధంగా ఉండేలా అపుడే అభివృద్ధి దిషలో పయనిస్తామని ఇందుకు గాను యువతలో చైతన్యం రగిలించేలా లోక్‌సత్తా కొత్తశక్తితో పని చేయాల్సిన అవసరం ఉందని జయప్రకాశ్ నారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు బండారు రామ్మోహన్‌రావు, పందిళ్ల శంకర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, పార్థసారథి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొవిడ్ కట్టడికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలి

### అవసరమైతే కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తాం

### కొవిడ్ కొత్త వేరియంట్‌పై కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** కరోనా కొత్త వేరియంట్ జెఎన్1 కేసుల సంఖ్య పెరుగుతుందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కరోనా మహమ్మారిపై రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అవసరమైతే కోవిడ్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తామన్నారు. కొత్త వేరియంట్ జేఎన్ 1 వ్యాప్తి వేగంగా ఉంటుందన్నారు. అయితే ప్రమాదకరం కాదని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నారని తెలిపారు. కోవిడ్ కట్టడికి ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## ప్రజాపాలన ముగిసే వరకు జిహెచ్‌ఎంసి సిబ్బందికి సెలవులు రద్దు

### కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఈనెల 28వ తేది నుంచి జనవరి 6వ తేది నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమం దృష్ట్యా సిబ్బంది, ఉద్యోగుల సెలవులను రద్దుచేస్తున్నట్లు జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్‌రోస్ తెలిపారు. గ్రేటర్ పరిధిలో 30 సర్కిళ్లు ఉన్నాయని, ఇందుకోసం 30 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు దరి చేరే వరకు అధికారులు పనిచేయాలన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### ఓటమితో కుంగిపోవద్దు, జనవరి 3 నుంచి సమీక్షా సమావేశాలు

### బిఆర్‌ఎస్ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

### చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి పేరు ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, అందుకు సమాయత్తం కావాలని పార్టీ నేతలను బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించారు. అసెంబ్లీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నేతలతో కెటిఆర్ సోమవారం తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్‌లోని నాలుగు నియోజకవర్గాలతో లక్షా 90వేల మెజారిటీ వచ్చిందని, ఈ మెజారిటీనీ కాపాడుకుంటూ లోకసభ ఎన్నికల్లో పోటీకి ప్లాన్ ప్రకారం ముందుకు పోవాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్దని, పరాజయం చెందిన బిఆర్‌ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లని వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని కెటిఆర్ స్పష్టం చేశారు. 2024 జనవరి 3 నుంచి బిఆర్‌ఎస్ పార్టీ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, 26లోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. సమీక్ష అనంతరం చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తనను బిఆర్‌ఎస్ తరఫున చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయమని కెటిఆర్ చెప్పినట్లు పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ఏం చేయలేదని, పార్టీ ఖాళీ అవుతుందని కాంగ్రెస్, బిజెపి చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు.

# కొత్త క్రిమినల్ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** లోక్‌సభ రాజ్యసభల్లో ఆమోదం పొందిన మూడు కొత్త క్రిమినల్ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. దీనితో భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులు చట్టంగా మారాయి. పార్లమెంటు శీతకాల సమావేశంలో ఈ మూడు బిల్లులను పార్లమెంటు ఉభయసభలు ఆమోదించాయి. అనంతరం ఈ బిల్లులు రాష్ట్రపతి ఆమోదంకోసం పంపించారు. బిల్లులను పరిశీలించిన తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఆమోద ముద్రవేసారు. బ్రిటిషన్ వలన పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న మూడు కీలక బిల్లులకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులను లోక్‌సభ కూడా ముందురోజు మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లులను కేంద్రహోంమంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఐపిసి1860, కోడ్‌ఆఫ్‌క్రిమినల్ ప్రొసీజర్ యాక్ట్ 1898, ఎవిడెన్స్ యాక్ట్ 1872 ఇండియన్ చట్టాలస్థానంలో ఈమూడు బిల్లులను తీసుకొచ్చారు. ఈ బిల్లులు చట్టరూపం దాల్చితే ఎఫ్‌ఐఆర్‌నమోదు ప్రనరకియ మొదలు తీర్పువరకూ అన్నీ ఆన్‌లైన్ అవుతాయి. దేశవిద్రోహ చట్టం రద్దయిపోయింది. రాజద్రోహాన్ని దేశద్రోహంగా మార్చారు. దేశ సార్వభౌమాధికారి, సమగ్రతకు భంగం కలిగించే చర్యలకు కొత్తచట్టంప్రకారం శిక్షలుంటాయని ఆనాడు ఉభయసభల్లో కేంద్రం వివరించింది. దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లు, కోర్టులు డిజిటైజ్ అవుతాయనిచెప్పారు. వీటిల్లో చండీగఢ్‌మొదటిగా డిజిటైజ్ అవుతుందని బ్రిటిష్ పాలనలో గాంధీజీ, తిలక్, సావర్కర్ వంటి వారిని జైళ్లకు పంపించిననిబంధనలు తొలగించడం సంతోషాన్ని కలిగించిందని హోంమంత్రి అన్నారు. బిల్లులపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులుసభలో లేనప్పటికీ మంత్రి ఆపార్టీపై విమర్శలుచేసారు. ఇటాలియన్ అద్దాలు ధరించినవారు భారత పార్లమెంట్ కొత్తక్రిమినల్ చట్టాలను రూపొందించడాన్ని సగర్వంగా భావించలేరంటూ కాంగ్రెస్ నేత సోనియానుద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలుచేసారు.




# వార్డుల్లో ప్రజాపాలనకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయండి

### పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా ఈనెల 28వ తేది నుంచి ప్రారంభం కానున్న వార్డు సభలకు ఏర్పాట్లు పూర్తిచేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పురపాలక శాఖ సంచాలకులు హరిచందన, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలన సన్నద్ధపై సమీక్షించారు. దరఖాస్తుల స్వీకరణ, వాటికి రశీదు ఇవ్వడం, కంప్యూటరీకరణ చేయడం తదితర అవసరమైన పనుల కోసం బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. వార్డు సభల తేదీలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని ముందకు వెళ్లాలన్నారు. కార్యక్రమంపై ఏరోజుకు ఆ రోజు నివేదికను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలన్నారు. ఈనెల 28వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు ప్రజాపాలన కార్యక్రమం జరగనుంది. ప్రతి పట్టంణం, గ్రామం, తండాలలో ప్రజాపాలనను నిర్వహిస్తున్నారు.

అధికారులు ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు, ఒక గ్రామంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు గ్రామంలో సభలు నిర్వహిస్తారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు ఈ గ్రామసభల్లో రశీదు ఇస్తారు. దరఖాస్తులను నింపేందుకు ఇబ్బంది లేకుండా ఒకటిరెండు రోజులు ముందే ప్రజలకు ఫారాలను ముందే అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.

## గ్యారంటీలపై షరతులు ఎందుకు?

### పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు అందరికీ గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మాట చెప్పి, కేసీఆర్ ప్రభుత ం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాట దాట వేస్తుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ హామీలను నమ్మి అధికారం కట్టాబెట్టారని కానీ అధికారంలోకి వచ్చాక నిబంధనల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. గత పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతోనే కాలం గడిపిందని ప్రస్తుత మంత్రి జూపల్లికృష్ణారావుకు అవగాహన ఉందని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి చేయాలని కోరారు. జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకోవాలని ప్రాజెక్టుపై మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఇటీవల దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుబి మోగించిందని కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడని, మోడీ చేతిలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు.

## బెల్ట్‌షాప్‌ల నిర్వాహకులపై కేసులకు వెనుకాడొద్దు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు డిసెంబరు 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో బెల్ట్ షాపుల మూసివేతపై మునుగోడు మండలకేంద్రంలోని క్యాంప్ ్యలయంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా బెల్ట్‌షాప్‌లమూసివేత బాధ్యత దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు. బెల్ట్‌షాప్ యజమానులు వినవిపక్షంలో కేసులు నమోదుచేయడానికి వెను కాడవద్దని అన్నారు. అధికారులకు అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్స్ తదితరులు హాజరయ్యారు.

# మళ్లీ సమగ్ర కుటుంబ సర్వే..

### జనవరి మొదటి వారంలో మొదలుపెట్టే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జనవరి మొదటి వారంలోనే మొదలు పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. పథకాల అమలు మరింత పారదర్శకంగా అమలు చేసే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతానికి భిన్నంగా సమగ్ర సర్వేలో 32 రకాల సమాచారం సేకరించి ప్రతి కుటుంబానికి సంబంధించి సూక్ష్మ పరిశీలనకు రేవంత్ సర్కార్ సూచన ప్రాయ నిర్ణయం తీసుకుంది. గ్యారంటీల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఈ ప్రక్రియను మొదలు పెట్టాలని కొత్త సర్కార్ యోచన చేస్తుంది. సర్వేల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. 2024 నూతన సంవత్సరం మొదలుకొని రాష్ట్ర ప్రజలకు ప్రయోజనాలు అందజేయనున్నారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఐదు గ్యారంటీల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ దరఖాస్తుల సమయంలోనే సమగ్ర కుటుంబ తరహా సర్వేను నిర్వహించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ సర్వే ద్వారా ఒక్కోకుటంబం వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. ప్రతీకుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఉద్యోగం, వ్యాపారం, ఆదాయం, వాహనాలు, గ్యాస్ కనెక్షన్లు తదితర వివరాలతో పాటు రేషన్ కార్డు వివరాలను అధికారులు సేకరించనున్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం అదధికారంలోకి వచ్చిన తర్వాత 2014 ఆగస్టు 19న ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది. అయితే... ఆ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండానే పంటల బీమా పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పంటల బీమా పథకాన్ని రైతు యూనిట్‌గా అమలు చేసేందుకు వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోందని, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చాక పంటల బీమా పథకంపై ఒక నిర్ణయానికి వస్తామని ఓ సీనియర్ అధికారి తెలిపారు. అధికార పార్టీ కాంగ్రెస్ అమలుకు శ్రీకారం చుట్టిన ఆరు గ్యారంటీలతో పాటు మిగతా హామీలన్నీ అమలు చేసేందుకు సమగ్ర సర్వే అత్యంత కీలకం కానుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.

# ఆరు హామీలకు దరఖాస్తులు.. మరి కొత్తరేషన్ కార్డుల మాటేమిటి?


మీడియాతో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్

### 10 లక్షలకుపైగా దరఖాస్తులు పెండింగ్

### రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించాలి

### ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతేకు నిధులెట్లా ఇస్తారు?

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధానమైన 6 హామీలను అమలు చేసేందుకు దరఖాస్తులను స్వీకరణకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వాగతించారు. అయితే తెల్ల రేషన్ కార్డే అందుకు ప్రధాన అర్హతగా పేర్కొనడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాయని, ఇంకా లక్షలాది కుటుంబాలు కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వేచి చూస్తున్నారని ఆయన చెప్పారు. తక్షణమే కొత్త రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి 6 పథకాలను అమలు చేసేం దుకు అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. మాజీ ప్రధాని, వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని సోమవారం కరీంనగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాజపేయి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తులు, పార్టీలున్న ఈరోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు అని కొనియాడారు. అంతకుముందు దేశాన్ని నడిపిన పాలకులు ఎంపీలను కొనుగోలు చేసి ఐదేళ్లపాటు ప్రభుత్వాన్ని నడిపి ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిన దాఖలాలున్నప్పటికీ, నేను ప్రజల వద్దకే వెళతానే తప్ప ఇట్టాంటి నీతిమాలిన పనులు చేయబోనంటూ ఏకంగా అత్యున్నత ప్రధానమంత్రి పదవినే వదులుకుని తిరిగి ఎన్నికల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నిజాయితీపరుడు వాజ్‌పేయి అన్నారు. ఆయన జీవితం నేటి రాజకీయ నేతలకు, పాలకవర్గాలకు ఆదర్శనీయమన్నారు. దేశాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ నేతల పాలనలో ప్రభుత్వం లబ్ధిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే వారికి అందేదని ఆరోపించారు. పాలనలో అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఏరుగా లబ్ధిదారులకు అందజేయాలనే మహా సంకల్పంతో జీరో బ్యాలెన్స్‌తో కొట్లాది మంది పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించిన ప్రజలకు నేరుగా వారి ఖాతాలోకే నగదు బదిలీ చేస్తున్న గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు. గ్యాస్ సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు సహా అనేక నగదు బదిలీ పథకాలన్నీ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి పడుతున్నాయంటే అది మోడీ కృషి అని అన్నారు. 2 వందల 25 కోట్లకుపైగా కరోనా డోసులతో దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన ప్రాణదాత మోడీ అని తెలిపారు. అలాంటి వ్యక్తి మళ్లీ ప్రధాని కావడం ఈ దేశానికి అవసరం అని, అందుకే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ అందించి ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 6 గ్యారం టీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అందుకోసం దరఖాస్తులను ఆహ్వా నించడాన్ని బీజేపీ పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా దరఖాస్తులకే పరిమితం కావొద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో నమ్మించి మోసం చేసిందన్నారు. హామీలిచ్చి చేతులు దులుపు కోవడం వల్లే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని బండి సంజయ్ అన్నారు.


సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో ప్రముఖ సినీనటుడు చిరంజీవి మర్యాద పూర్వకంగా కలుసుకున్న దృశ్యం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చిరంజీవి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీ నటుడు చిరంజీవి కలిశారు. సిఎం నివాసానికి సోమవారం సాయంత్రం వెళ్లిన చిరంజీవి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి చిరంజీవి అభినందనలు తెలిపారు. రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనను చిరంజీవిని కలవడం ఇదే తొలిసారి. సోమవారం ఉదయం సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు అమెరికా నుంచి వచ్చిన పైళ్ల మల్లారెడ్డి కూడా సిఎంను కలిశారు.

## జయశంకర భూపాలపల్లి జిల్లాలో కరోనా కలకలం

### ఒకే కుటుంబంలో నలుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ

### ఆందోళన అవసరం లేదని జిల్లా వైద్యాధికారి వెల్లడి

**గణపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కరోనా భారిన పడ్డారు. మొదట ఆకుటుంబంలోని వృద్ధురాలికి కోవిడ్ నిర్ధారణ అవ్వగా, కుటుంబంలోని మిగతా నలుగురు కూడా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకున్నారు.

ఆ నలుగురికి కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. దీంతో ఐదుగురిని ఇంట్లోనే అధికారులు ఐసోలేషన్‌లో ఉంచారు. పూర్తి వివరాల మేరకు..గాంధీనగర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు అనారోగ్య సమస్యతో హన్మకొండలోని ఓప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈక్రమంలో వజ్రానికి జ్వరం తగ్గకపోవడంతో రక్త పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈసందర్భంగా వృద్ధురాలిని ఐసోలేషన్‌కి తరలించి వృద్ధురాలి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురి కుటుంబ సభ్యులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వైద్యులు సూచించారు. కరోనా భారిన పడ్డ ఐదుగురి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తెలిపారు. సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు మాస్కులు తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఎవరికైనా జ్వరం భారిన పడినట్లయితే ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు మందులను అందజేస్తారని తెలిపారు.

## సిసిఎస్‌కు చిక్కిన సైబర్ నేరగాడు


సిసిఎస్‌కు చిక్కిన సైబర్ నేరగాడు.

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళకు విదేశాల నుంచి ఖరీదైన బహుమతి వచ్చిందని నమ్మించి ఆమె నుంచి ఐదు లక్షల 98 వేల 725 రూపాయలను కాజేసిన మోసగాడిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలిఘర్‌కు చెందిన హర్ష్ కుమార్ (24) ఓ మోసగాడు. ఇతను చైనాకు చెందిన సైబర్ నేరగాళ్లకు సహకరిస్తూ కమీషన్ పొందుతుంటాడు. ఇదే సమయంలో క్రిప్టో కరెన్సీ వ్యాపారం చేస్తూ అందులోనూ కమీషన్ పొందుతున్నాడు. దీంతో పాటు వెబ్‌సైట్ల ద్వారా కొందరి సెల్ నంబర్లను తీసుకుని వారికి ఫోన్‌లు చేస్తూ విదేశాల నుంచి మీకు ఖరీదైన బహుమతులు వచ్చాయని నమ్మిస్తూ వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఆనక పత్తా లేకుండా పోతాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళను ఇతను ఇదే విధంగా ఐదు లక్షల 98 వేల 725 రూపాయలను కాజేసి మోసం చేశాడు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టి నిందితుడిని అలిఘర్‌లో అరెస్టు చేశారు. అనంతరం అతన్ని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. నిందితుడి వద్ద నుంచి ఒక ఫోన్, మరో లాప్‌టాప్ జప్తు చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి గవర్నర్ తమిళిసై సన్నద్ధం?

### ప్రధాని మోడీ, కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాతో సమావేశానికి ఢిల్లీకి పయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గవర్నర్ తమిళిసై సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు బిజెపి అధిష్ఠాన పెద్దలతో చర్చించేందుకు సోమవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారని సమాచారం. ఈ మేరకు మంగళవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోమ్ మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు. గతంలో తమిళనాడులో ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ జాతీయ కార్యదర్శిగా కూడా పదోన్నతి సాధించారు. అయితే తమిళనాడులో రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఆమె భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె తన గవర్నర్ పదవికి రాజీనామా చేయనున్నారు. మేరకు జనవరి మూడో వారంలో తెలంగాణ రాష్ట్రానికి కొత్త గవర్నర్ రానున్నారు.

## 28న రాష్ట్రానికి కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా

### కొంగరకలాన్‌లో సమావేశం..1200 మందికిపైగా నేతల హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలపై బిజెపి దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో 28వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణాకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లో పార్లమెంటు ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుల వరకు 1200 మందితో భేటి కానున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై దిశానిర్దేశనం చేయనున్నారు.

తెలంగాణలో కనీసం పది పార్లమెంటు సీట్లు గెలుపే లక్ష్యంగా బిజెపి ప్రణాళికలను రూపొందిస్తుంది. గత లోకసభ ఎన్నికల్లో నాలుగు ఎంపి సీట్లు గెలిచిన బిజెపి, తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు గెలిసింది. ఇదే ఊపుతో పార్లమెంటు ఎన్నికలకు బిజెపి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పార్లమెంటుకు సీనియర్లు కిషన్‌రెడ్డి, డికె అరుణ, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు, జితేందర్‌రెడ్డి, చాడా సురేష్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బూరనర్సయ్యగౌడ్‌లు సిద్ధమవుతున్నారు.

## సైబరాబాద్‌లో సన్‌బర్న్ న్యూఈయర్ వేడుకల వివాదం

### అనుమతి లేకుండా టిక్కెట్లు అమ్మినందుకు నిర్వాహకులపై చీటింగ్ కేసు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలోని మాదాపూర్‌లో కొత్త తరహాలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు సన్‌బర్న్ షో, ఈ సంస్థకు అనుబంధంగా వున్న బుక్ మైషో అనే సంస్థపై పోలీసులు సోమవారం చీటింగ్ కేసు నమోదు చేశారు. సన్‌బర్న్ నూతన సంవత్సరం సందర్భంగా ఈ నెల 31న రాత్రి హైటెక్ సిటీ సమీపంలో కార్యక్రమం నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోగా దీనికి అనుమతులు లభించకున్నా నిర్వాహకులు ఆన్‌లైన్‌లో టికెట్లు అమ్మకాలు మొదలు పెట్టడం, వేలాది టికెట్లు అమ్ముడు పోవడంతో ఈ వ్యవహారం సిఎం రేవంత్‌రెడ్డి పేషీ వరకు వెళ్లడం తెలిసిందే. ఇదికాస్త పెద్ద దుమారం రేపడంతో ఆదివారం కలెక్టర్లు, ఎస్‌పిలతో సిఎం నిర్వహించిన సమావేశంలో సన్‌బర్న్ నిర్వహించతలపెట్టిన కార్యక్రమం గురించి చర్చకు వచ్చింది. ఈ సంస్థకు అనుమతులు ఎవరు ఇచ్చారని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించగా సన్‌బర్న్‌కు అనుమతి ఇవ్వలేదని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి వెల్లడించారు. ఈ విషయంలో కఠినంగా వుండాలని సిఎం ఆదేశించడంతో బుక్‌మై షో నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి మాదాపూర్ పోలీసులను ఆ దేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు మాదాపూర్ పోలీసులు మొదట బుక్‌మై షో నిర్వాహకులను పోలీసు స్టేషన్‌కు పిలిచి తీవ్రంగా మందలించారు. ఇదే సమయంలో సన్ బర్న్ సంస్థ తరపున బుక్‌మై షోలో టికెట్లు విక్రయిస్తున్న సుమంత్ అనే వ్యక్తితో పాటు ఆ సంస్థ ఎండి, నోడల్ అధి కారిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ సంస్థ పేరును బుక్‌మై షో సంస్థ నిర్వాహకులు వాడుకున్నారని పోలీసులు తెలిపారు.









క్రిస్మస్ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# సంక్రాంతికి రాబోతున్న మిషన్ చాప్టర్ 1...

2.0, పొన్నియన్ సెల్వన్ వంటి సినిమాలను నిర్మించి అందరి మన్ననలు అందుకుని ఇపుడు ఇండియన్ 2, రజనీకాంత్ 170 చిత్రాలతో ఆడియెన్స్‌ను వావ్ అన్పించటానికి సిద్ధమవుతున్న నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ సినమాలనే కాదు.. డిఫరెంట్ కంటెంట్ చిత్రాలనుకూడ ప్రేక్షకులను అందించటానికి లైకా ప్రొడక్షన్‌సన ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఆ కోవలో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రాబోతున్న మరో డిఫరెంట్ మూవీ మిషన్ చాప్టర్ 1, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్, నిమిషా సజయన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో అబి హాసన్, భహరత్ బొప్పన్న, బేబి ఇయల్ ప్రధానపాత్రల్లో మెప్పించనున్నారు.. టాలెంటెడ్ డైరెక్టర్ విజయ్ తెరకెక్కిస్తున్న ఈచిత్రానికి ఎం. రాజశేఖర్ , ఎస్ స్వాతి నిర్మాతలు ఈసినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి

ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. లైకా ప్రొడక్షన్స్ కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ హీరోగా నటిసునతన్న తాజా భారీ బడ్జెట్ మూవీ మిషన్ చాప్టర్ 1... తాజాగా లైకా ప్రొడక్షన్‌సన నుంచి రాబోతున్న క్రేజీ చిత్రాల జాబితాలో చేరింది. ఈచిత్రానికి ఎం.రాజశేఖర్, ఎస్.స్వాతి నిర్మాతలు,. చిత్రాన్ని కేవలం 70 రోజుల్లో లండన్, చెన్నై, సహా పలు లొకేషన్స్‌లో శరవేగంగా చిత్రీకరించటం గొప్ప విషయం.. 2.0లో నటించిన అలరించిన ముద్దుగుమ్మ ఎమీ జాక్సన్ మిషన్ చాప్టర్ 1 చిత్రంలో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె జైలర్ పాత్రలో మెప్పించబోతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన విలక్షణ నటి నిమిషా సజయన్ ఈమూవీలో ఓ కీలకపాత్ర పోషించారు.. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. సినిమాను నాలుగు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

# సెన్సార్ పూర్తిచేసుకున్న 'ఉమాపతి'

ప్రేమ కథలు ఎపుడు వచ్చినా ఆడియెన్స్ ఆదరిస్తుంటారు.. ప్రస్తుతం ఉన్న తరుణంలో గ్రామీణ ప్రేమ కథలు రావటం అరుదుగా మారింది.. ఇపుడు ఆ లోటు తీర్చేందుకు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రం రాబో తోంది.. ఈసినిమాలో అనురాగ్ హీరోగా నటించారు..చిన్నా పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ హీరోయిన్‌గా నటించింది. క్రిషి క్రియేషన్స్ బ్యానర్‌మీద ఈచిత్రాన్ని కే.కోటే శ్వరరావు నిర్మించారు.. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహించారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు, టీజర్ ఇలా ఆకట్టుకున్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్ సైతం ఆకట్టుకుంది.. ఇక తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. పూర్తి కుటుంబ సమే తంగా చూడదగ్గ అందమైన ప్రేమ కథా చిత్రమని కొనియాడారు. ఈచిత్రాన్ని యుబైఎ సర్టిఫికెట్ అందించారు. డిసెం బర్ 29న ప్రేక్షకుల ముందుకు రాబో తోంది... ఫిదా వంటి బ్లాక్ బస్టర్ మూవీకి పనిచేసిన సంగీత దర్శకుడు శక్తికాంత్ కార్తీక్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



# ఆర్జీవీ 'వ్యూహం' ప్రీరిలీజ్ ఈవెంట్

ఏపి సిఎం జగన్ రాజకీయ జీవితంలోజరిఇన కొన్ని ఘటనలను ప్రతిబింభిస్తూ ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ రూపొందించిన చిత్రం వ్యూహం.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రంలోజగన్ పాత్రలో అజ్మల్ నటించారు.. వైఎస్ భారతి పాత్రలో మానస కన్పించనుంది.. ఈచిత్రం ఈనెల 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్యే మాల్లాది విష్ణు, ఎమ్మెల్యే ఆదీష్‌రాజ్, వైకాపా నేత ఫాతిమా, తెలుగు సేన అధ్యక్షుడు సత్యారెడ్డి, సంగీత దర్శకుడు కీర్తన, ఎమ్మెల్యే వెల్లంపల్లి, మంత్రి రోజా, మంత్రి అంబటి రాంబాబు, మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, క్రికెటర్ అంబటి రాయుడు, దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.



vaartha.com



లేటెస్ట్ ఫొటో షూట్: నోరా ఫతేహి

# కాకర్ల కృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు

తెలుగుసినిమా రంగంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా ప్రవేశించి, తర్వాత నిర్మాతగా మారి కాకర్ల కృష్ణ అంచెలంచెలుగా ఎదిగారని నటుడు మాగంటి మురళీమోహన్ అన్నారు. 1974లో కె.సత్యం దర్శకత్వంలో సూపర్‌స్టార్ కృష్ణ, అంజలీదేవి, చంద్రకళతో కాకర్ల కృష్ణ రూపొందించిన ఇంటింటి కథ సినిమా విడుదలై 50 సంవత్సరాలు.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో కృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు జరిపారు.. కాజా సూర్యనారాయణ, పరుచూరి గోపాలకృష్ణ, కోమటిరెడ్డి లక్ష్మి ఆధ్వరనయంలో నిర్మాత కాకర్ల కృష్ణను ఫిలిం నగర్ దైవసన్నిధానం వేదపండితులు ఆశీర్వదించారు. మురళీమోహన్ మాట్లాడుతూ, కృష్ణ,నేను 1940లో జన్మించామని, ఇద్దరం సినిమా పరిశ్రమలో క్రిందిస్థాయి నుంచిఎదిగామని అన్నారు. రాజేంద్రప్రసాద్‌గారి జగపతి సంస్థలో కృష్ణ ప్రొడక్షన్ మేనేజర్‌గా విజయవంతమైన సినిమాలకు పనిచేశారని గుర్తుచేసుకున్నారు..



ఆ తర్వాత ఇంటింటి కథ సినిమాతో నిర్మాతగా మారారని, ఆ తర్వాత ఏడంతస్తుల మేడ, ఊరంతా సంక్రాంతి, రాగదీపం వంటి సినిమాల్లో భాగస్వామిగా పనిచేశారని అన్నారు. హైదరాబాద్ వచ్చిన తర్వాత రాజేంద్రప్రసాద్‌గారి నేతృత్వంలో ప్రారంభమైన ఫిలింనగర్ దైవసన్నిధానంలో నాతోపాటు కృష్ణ కమిటీలో ఉండి దేవాలయానికి సేవలందించారని తెలిపారు.. పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, కృష్ణ మా అందరికీ ఆత్మీయులని అన్నారు. ఆయన స్వర్ణోత్సవం జరగటం ఎంతో సముచితంగా, సంతోషంగా ఉందన్నారు.. కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ, ఫిలిం నగర్ గృహనిర్మాణ సంస్థ , ఫిలింనగర్ దైవ సన్నిధానంలో మాతోపాటు పనిచేశారని తెలిపారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కానూరి దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, మా నాన్న గారు రంజిత్‌కుమార్‌గారు, కృష్ణగారు మంచి మిత్రులన్నారు. ఆయన స్వర్ణోత్సవం మా అందరికీ పండుగలా ఉందని తెలిపారు. కృష్ణ మనుమడు త్రికాంత్ ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో నిర్మాత అభిషేక్, రామ సత్యనారాయణ, ప్రతాని రామకృష్ణగౌడ్, కెమెరామెన్ నవకాంత్, నిరంజన్, మేకప్ మాధవరావు, చాయాగ్రహకుడు హరనాథ్, జర్నలిస్టులు భగీరథ, ఉమామహేశ్వ రరావు, గోరంట్ల సురేష్, గోపాలరావు, బాలరాజు, సాంబశివరావు తదితరులు మాట్లాడారు.

# జనవరిలో 'లిటిల్ మ్యూజీషియన్స్' ఉత్సవాలు

దివంగత గాన గంధర్వుడు, పద్మభూషణ్ ఎస్పీ బాలు ఆశీస్సులతో 1999లో ప్రారంభమైన లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీ 25 వసంతాలను పూర్తిచేసుకుంటోంది... గురు రామాచారి ఆధ్వరనయంలోతెలుగు సినీ ఇండస్ట్రీకి గాయనీ, గాయకులను అందించిన అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకలను జనవరి 21న హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించబోతున్నారు. సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.. గురు రామాచారి మాట్లాడుతూ, అకాడమీ నుంచి



ఇప్పటికే చాలా మందిని ప్రొఫెషనల్ సింగర్స్ వచ్చారన్నారు. ఈ ప్రయాణంలో మమల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, దిల్ సినిమా పాటకు రామాచారిగారే పాటను చక్కగా సమకూర్చారన్నారు. అప్పటి నుంచి ఆయనతోపరిచయం ఉందన్నారు. ఎంతోమందిచిన్న పిల్లలకు సంగీతం పట్ల మక్కువ పెంచారన్నారు.. ఈ వేడుకలను జనవరి 21న నిర్వహిస్తున్నారని,ఈ అకాడమీలో ఉచితంగా సంగీతం నేర్పిస్తున్నారని చెప్పారు. ఇండస్ట్రీ నుంచి వేడుకలకు ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని, అందరూహాజరై సక్సెస్ చేయాలని కోరారు.. అకాడమీ నుంచి సింగర్స్‌గా రాణిస్తునన రమ్యా బెహరా సహా పలువురు గాయనీ, గాయకులు పాల్గొన్నారు.

# ఇది చాలా బ్యూటిఫుల్ ఫిల్మ్

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్ గమ్.. మానస చౌదరి హీరోయిన్.. ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిసునతన్న ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీలుక్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది.. హీరోలు అడివి శేష్, విశ్వక్‌సేన్,సిద్దు జొన్నలగడ్డ, డైరెక్టర్ నందిని రెడ్డి పాల్గొన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ, ఈ వేదికపై ఉన్న చాలా మందితో నా ప్రయాణం మొదలైందన్నారు. నా మొదటి హిట్ రవికాంత్ మొదటి సినిమా అలాగే శ్రీచరణ్



మొదటి సినిమా కూడ అన్నారు. రోషన్ బబుల్‌గమ్‌తో డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని, బబుల్‌గమ్ బ్యూటిఫుల్ మూవీ అన్పిస్తోందన్నారు.. మంచి టీంతో కలిసి చేసిన సినిమా అన్నారు. ఈచిత్రాన్ని అందరూ సపోర్ట్ చేయాలన్నారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ట్రైలర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని అన్పించిందన్నారు. రోషన్ కమర్షియల్ హీరోగా ఉన్నాడని అన్నారు. అన్నిఅంశాలు బాగున్నాయని తెలిపారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రోషన్ చాలా లక్కీ అని అన్నారు.. ఆయన విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. అతని నటన చూస్తే కొత్తవాడని అన్పించటం లేదన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రవికాంత్ పేరేపు, హీరో రోషన్, డైరెక్టర్ శశికిరణ్ తిక్క, నందిని రెడ్డి, హీరోయిన్ మానస చౌదరి, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, శ్రీచరణ్ పాకాల మాట్లాడారు.

# థ్రిల్లర్‌గా 'అగ్లీ స్టోరీ' మూవీ గ్లింప్స్

లక్కీ మీడియా, రియాజియా సంస్థ సంయుక్తంగా ప్రణవ స్వరూప్ దర్శకత్వంలో నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం అగ్లీ స్టోరీ.. ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్ రిలీజై ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈసందర్భంగా దర్శకుడు స్వరూప్ మాట్లాడారు. లక్కీమీడియా రియాజియ సంస్థ సంయుక్తంగా నిర్మిస్తున్న అగ్లీ స్టోరీ మూవీతో 2024 హిట్టు కొట్టబోతున్నామని అన్నారు.. నిర్మాతల బెక్కం వేణుగోపాల్‌గారు, సుభాషిని గారు కొండా లక్ష్మణ్‌గాను నన్ను నా కథను నమ్మి ఈసినిమాను నిర్మించారని తెలిపారు. వారు నాకు ఇచ్చిన సహకారంతో ఎక్కడా



కాంప్రమైజ్ అవ్వకుండా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామన్నారు. గతంలో రిలజ్ అయిన ఫస్ట్‌లుక్ చాలా మంచిస్పందన రాబట్టుకుందన్నారు.. ఇపుడు రిలీజ్ అయిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు.. టీజర్ క్లైమాక్స్‌లో నందు చెప్పిన డైలాగ్ ఇమేజినేషన్‌లో ఉన్న ప్రేమ రియల్ లైఫ్‌లో ఉండదు.. అనే డైలాగ్‌కు చాలా మంచి స్పందన వస్తోందన్నారు.. ఇలాంటి డైలాగులు యూతనను ఆకట్టుకునే విధంగా ఇంకా ఎన్నో ఉండబోతున్నాయని తెలిపారు.. ఈ గ్లింప్స్ ఇచ్చిన రెస్పాన్స్‌తో ముందుముందు వచ్చే టీజర్ ట్రైలర్, సినిమాను ఇంకా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రిలీజ్ ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్‌కు వెళ్తున్నామని, అతి త్వరలో టీజర్, ట్రైలర్‌తోమిమ్మల్ని కలుస్తామన్నారు.

# బాబీ చే 'ముఖ్య గమనిక' ఫస్ట్ సింగిల్

ఐకాన్ స్టార్ అల్లు అరుజన్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ముఖ్యగమనిక... లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు విజయవంతమైన చిత్రాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన వేణు మురళీధర్‌నుదర్శకుడిగా పరిచయంచేస్తునానరు.. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫస్ట్‌లిరికల్ సాంగ్... ఆ కన్నుల చూపుల్లోనా... రిలీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు..బన్నీ గారిని ఎపుడు కలవటానికి వెళ్లినా ఇన్నోసెంట్‌గా ఒక అబ్బాయి వచ్చి తీసుకెళ్లి కూర్చోబెట్టటం, టీ, కాఫీలు గురించి అడుగుతూ ఉండేవాడని, విరాన్ అల్లు అర్జున్‌గారికి బంధువులు అవుతారని నాకు నిజంగా తెలియదు అన్నారు. అంత మంచి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ పెట్టుకుని వాళ్ల సహాయం తీసుకోకుండా కేవలం వారి ఆశీస్సులు మాత్రమే తీసుకుని ఇండిపెండెంట్‌గా ప్రయత్నిస్తున్నాడంటే ఇది ఆయన సక్సెస్‌కి పెద్ద పిల్లర్ అని అన్నారు. ఈ సినిమాతో విరాన్‌కి బంగారు భవిష్యత్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. హీరో విరాన్ మాట్లాడుతూ, దర్శకుడు బాబీగారు పవర్ బాబీగా తెలుసని, ఇలాంటి మంచి మనిషిని ఇండస్ట్రీలో లేరన్నారు.. ఎన్ని జన్మలెత్తినా మీరు చేసిన సపోర్ట్ నిజంగా మర్చిపోలేనని అన్నారు.. మీలాంటి ఎంకరేజ్ చేస్తేనే కొత్త ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇండస్ట్రీకి వస్తారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు మురళీధర్, నిర్మాత రాజశేఖర్, సంగీత దర్శకుడు కిరణ్ తదితరులు మాట్లాడారు.



# తోటి మహిళలకు స్ఫూర్తి ..

2023 స్త్రీ శక్తి

చరిత్రలో మొదటి వ్యక్తిగా నిలిచిపోయే అవకాశం ఒక్కరికే వస్తుంది. వీళ్లంతా అటువంటి ప్రత్యేకమైన వ్యక్తులే! తమ శక్తి, సామర్థ్యాలతో తోటి మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నారు.

**సైగలతో న్యాయం...** కేరళలోని


సారా

కొట్టాయంకు చెందిన సారా బధిరురాలు. తండ్రి చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి గృహిణి. బెంగళూరు సెయింట్ జోసెఫ్ న్యాయ కళాశాలలో ఎల్ఎల్బి పూర్తి చేసింది. కర్ణాటక బార్ కౌన్సిల్‌లో సభ్యురాలు. సుప్రీంకోర్టులో జరిగిన ఓ కేసు విచారణలో సైగలభాషతో వాదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సైన్ లాంగ్వేజ్‌లో వాదనలు జరగటం దేశంలో ఇదే మొదటిసారి. ఈమె వాదనను ఇండియన్ సైన్ లాంగ్వేజ్ వ్యాఖ్యాత సౌరవ్‌రాయ్ చౌదరి అనువదించారు. 'ఈ విజయంతో నాలాంటి వారందరిలో స్ఫూర్తి నింపాలనే నా కల నెరవేరింది. ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింద'ని చెబుతోంది సారా.

**దుబాయ్ సిరిమంతురాలు...** చదువులో తమ తలరాతను మార్చుకున్న వాళ్లెందరో.. ఆ కోవకే చెందుతారు జులేకా హాస్పిటల్ గ్రూప్ ఛైర్మన్


జులేకా

జులేకా దౌడ్. ఈమెది నాగపుర్. పేద కుటుంబం. తండ్రి కూలీ. కుటుంబ పరిస్థితుల్ని అర్థం చేసుకున్న జులేకా కష్టపడి చదివారు. నాగ్‌పూర్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్, గైనకాలజీలో స్పెషలైజేషన్ పూర్తి చేశారు. 1964లో ప్రాక్టీస్ కోసం యూఎస్ వెళ్లిన.. తొలి భారత మహిళా వైద్యురాలిగా రికార్డుకెకాక్కరు. 1992లో జులేకా హాస్పిటల్ గ్రూప్‌ను ప్రారంభించి, అడ్వాన్స్‌డ్ హెల్త్‌కేర్ సర్వీసులను అందిస్తున్నారు. 10వేలకు పైగా ప్రసవాలు చేశారు. ఈమె కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 2019 'ప్రవాసి భారతీయ సమ్మాన్' అవార్డుతో సత్కరించింది. 'ఫోర్బ్స్ మిడిల్ ఈస్ట్ ఆఫ్ 100 ఇండియన్ లీడర్స్ ఇన్ యుఎఇలో చోటు దక్కించుకున్న 84 ఏళ్ల జులేకా ప్రస్తుతం రూ.3632 కోట్ల రెవెన్యూతో దుబాయ్‌లోనే అత్యంత సంపన్న భారతీయ మహిళగా రికార్డు సృష్టించారు.

**తండ్రి చూపిన బాటలో..** అమ్మాయిలు ఫలానా పనే చేయాలి. అనే మూస ధోరణికి స్వస్తి


సీమా

చెబుతూ మన దేశంలోనే మొదటి మహిళా వోల్వో పైలట్‌గా రికార్డు సృష్టించింది సీమా ఠాకూర్. సీమా తండ్రి హిమాచల్ రాష్ట్ర రవాణా విభాగంలో పనిచేసేవారు. చిన్నప్పుడు ఆగి ఉన్న బస్‌లో నాన్న ఒళ్లో కూర్చుని స్టీరింగ్‌ను అటూ ఇటూ కదుపుతూ అల్లరిచేసేది సీమీ. అలా డ్రైవింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఈమె.. నాన్న మరణాంతరం ఆయన స్థానంలోకి అడుగుపెట్టి.. హిమాచల్ రోడ్‌వేస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా నియమితురాలైంది. హిమాచల్‌లోని క్లిష్టమైన రహదారుల్లో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తోంది. రొహ్రూ నుంచి సిమ్లా మీదుగా ఢిల్లీకి 500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 12 గంటల్లో చేరుకుంది. దృఢ సంకల్పంతో అడుగులు వేస్తే మహిళలు ఏ రంగంలో అయినా రాణించగలరని నిరూపిస్తోంది సీమ.

**ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకొచ్చి...** మగవాళ్లకి


సురేఖా

మాత్రమే సాధ్యమనుకున్న రంగంలో మూడు దశాబ్దాల క్రితమే అడుగుపెట్టి ఆసియాలోనే మొదటి మహిళా రైలు డ్రైవర్‌గా గుర్తింపు పొందారు మహారాష్ట్రకు చెందిన సురేఖాయాదవ్. తల్లిసోనాబాయి. తండ్రి భోస్లే. కరాడ్‌లోని గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసిన సురేఖ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మొట్ట మొదటి లోకో పైలట్‌గా ఎంపికై మరోసారి చరిత్ర సృష్టించారు.

**ఫైర్ ఫైటర్‌గా...** దిశది గోవాలోని పెర్నెం. చిన్నప్పటి నుంచి సాహసాలంటే ఇష్టం. ఆ మక్కువతోనే యూనిఫాం ధరించి, దేశ సేవకు అంకితమయ్యే ఉద్యోగమే చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే విమానాశ్రయాల్లో అగ్నిమాపక సేవలందించే 'ఏరోడ్రోమ్ రెస్క్యూ ఫైర్ ఫైటింగ్ యూనిట్‌కు ఎంపికై గోవాలోనే తొలి మహిళా ఫైర్‌ఫైటర్‌గా ఘనత సాధించింది. ఇటీవలే మరో మెట్టెక్కి


దిశ.

'క్రాష్ ఫైర్ టెండర్ ఆపరేటర్‌గా సర్టిఫికేషన్ పొందిన దిశ.. ఈ ఘనత సాధించిన మహిళా ఫైర్‌ఫైటర్‌గా చరిత్రకెక్కింది.

**గోల్ కొట్టింది.....** ఈ ఏడాది జరిగిన ఆసియా క్రీడల్లో సిల్వర్ దక్కించుకుని, భారత మొట్టమొదటి మహిళా గోల్ఫర్‌గా చరిత్ర సృష్టించింది. అదితి అశోక్. నాన్న అశోక్ గోల్ఫ్ క్రీడాకారుడు. ఆయన స్ఫూర్తితో ఐదున్నరేళ్ల వయసులోనే క్రీడల్లోకి అడుగుపెట్టిన అధితి. కొన్నాళ్లకే బెంగళూరు గోల్ఫ్ క్లబ్, కర్ణాటక గోల్ఫ్ అసోసియేషన్ తరఫున ఎన్నో పోటీల్లో పాల్గొంది. 2015 వరకు అమెచ్యూర్ గోల్ఫర్‌గా రాణించిన ఈమె.. ఏషియన్ యూత్ గేమ్స్, యూత్ ఒలింపిక్స్, ఆసియా క్రీడలు.. ఈ మూడింటిలో పాల్గొన్న తొలి, ఏకైక భారత గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2016లో జరిగిన లేడీస్ యూరోపియన్ టూర్‌లో


అదితి

విజయం సాధించి.. ఈ ఘనత అందుకున్న తొలి గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2017లో మహిళల ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ (ఎల్‌పిజిఎ) ప్లేయర్‌గా అర్హత పొందిన మొదటి ఇండియన్‌గానూ రికార్డులకెక్కింది అదితి. ❑

# 10వ పాశురం

నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్
నాత్త త్తుళాయ్‌ముడి నారాయణన్, నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్‌వీళ్న్ద కుమ్భకరణనుమ్
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో
ఆత్త అనన్దలుడై యాయ్! అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్!



## తిరుప్పావై

**పదవ పాట**

మంచినోము నోచి, స్వర్గఫలముల దోచన
గొల్లభామలందు గొప్పదానవమ్మ
అతిశయమ్ము వీడి అరుదెంచవమ్మ
మనసార మా తోటి మాటలాడమ్మ
కుంభకర్ణుడు ఓడి నిదురనీకిచ్చెనా?
అతినిద్ర పోతగున అతనినే మించి
శ్రీకృష్ణుదాచిన ఓ చిన్నదానా
పట్టి ఇచ్చెను తులసి పరిమళాలు
మా గొప్ప గోష్ఠికి మణివినీవమ్మ
పరిశుభ్రముగ వచ్చి తలుపు తెరువమ్మా!

**భావం:** ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరవకపోయినను మాతో మాట్లాడరాదా, నిదురలో నీచే ఓడిపోయినందుకు కుంభకర్ణుడు తన సొత్తు అయిన గాఢనిదురను నీకు కప్పంగా ఇచ్చాడా? అధికమైన నిదురమత్తును వదులు, మైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో, కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళాశాసనములు పాడిన 'పర'యను వాయిద్యమును మనకి చ్చును. మాకందరకు మణిరత్నం లాంటి దానివి అని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు.

**ఫలం:** అన్ని కష్టాలు తీరుట కొరకు. ❑

## ముత్యాల ముగ్గు




15చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు



-సాయి శరణ్య
కెఆర్ఆర్ హిల్స్



సి . రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్



15 చుక్కలు
3 వరుసలు
3 వరకు
సరి చుక్కలు

# గుడ్డు పెంకులతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించ డానికి.. ఇలా పలు రకాలుగా ఉపయో గపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..



**ముఖానికి మెరుపు ....** చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చర్మనికి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

**సున్నితమైన చర్మమా? ...** సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు. మంచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది. ❑

# చదివింది గుర్తుండాలంటే...

చదివింది గుర్తుండా లంటే పదే పదే చదవాలంటారు. కానీ అందరికీ నచ్చక పోవచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే ..

**చూడకుండా రాయాలి:** చదివింది మర్చి పోకుండా ఉండాలంటే, చూడకుండా రాయాలి. నేర్చుకున్న పాఠం వల్లెవేయడం కన్నా, చూడకుండా రాసే క్రమం లో మెదడు చదివింది గుర్తు చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫలితంగా పాఠం ఎక్కువ కాలంపాటు గుర్తుండిపోతుంది.

**నేర్పాలి :** చదివింది ఎంత వరకూ ఒంటబట్టిందో తెలుసుకోవా లంటే ఐదు నేర్చుకున్న పాఠాన్ని ఇంకొకరికి నేర్పాలి.

**బొమ్మలు, పేజీ నంబర్లు :** కొన్నిసార్లు పాఠం ఆ పాఠం ఉన్న పేజీ నంబరు లేదా ఆ పేజీలో ఉన్న బొమ్మతో సహా గుర్తుండిపోతుంది. ఇలాంటప్పుడు పాఠంలోని అంశం గుర్తురాకపోతే అక్కడ ఉన్న బొమ్మ లేదా పేజీ నంబరు స్ఫురణకు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి.



**కోడ్:** ఒక దీర్ఘమైన సమాధానాన్ని గుర్తు పెట్టు కోవడం కష్టం అయితే అదే సమాధానం లోని సబ్ హెడ్డిం గుల మదటి అక్షరాలన్నీ తెలిపి ఓ కెడ్ వర్డ్‌గా గుర్తుపెట్టుకుంటే, పరీక్ష హాలులో పూర్తి సమాధా నం తొందరగా జ్ఞాపకం వచ్చే వీలుది. ❑

# ఎముకలు దృఢంగా ..



ఎముకలు దృఢంగా ఉండాలంటే పెరుగు, జున్ను లాంటి పాల ఉత్పత్తులు తినాలి. సీతాఫలం, సపోటా పండ్లల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచూ తినాలి. బాదం, పిస్తా, నువ్వులు, పప్పుల్లో కూడా కాల్షియం బాగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. చిరు ధాన్యాల్లో కూడా కాల్షియం బాగా ఉంది. వీటిని తింటే కూడా ఎముకలు గట్టిగా ఉంటాయి.❑

# కరివేపాకు పచ్చడి..



**కావలసినవి :**

కరివేపనాకులు- రెండు కప్పులు, ఎండుమిర్చి-10, చింతపండు-పెద్ద ఉసిరికాయ అంత పరిమాణం, పొట్టు తీసిన మినపగుళ్లు - ఒకటిన్నర టేబుల స్పూను, నువ్వులు, టీ స్పూను, ఉప్పు రుచి సరిపడా, పచ్చికొబ్బరి తురరుము-ముప్పావు కప్పు, బెల్లం-టేబుల్ స్పూను,

**తయారీ :**

- బాణలిలో నూనెవేసి కాగనివ్వాలి. కాగిన నూనెలో మినపగుళ్లు, ఎండు మిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి.
- . ఇదే బాణలిలో నువ్వులు వేసి దోరగా వేయించాలి. ఇవి వేగిన తరవుఆత కరివేపాకు ఆకులు, చింతపండు , రుచి సరిపడా ఉప్పువేసి వేయించాలి.
- కరివేపాకు వేగిన తరువాత దించేసి, కొబ్బరి తురుము వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.
- కరివేపాకు మిశ్రమం వేడి తగ్గిన తరువాత బెల్లం వేసి మెత్తగా నూరుకుంటే కరి వేపాకు పచ్చడి రెడీ. అన్నం, చపాతీ, ఇడ్లీ, దోశవల్లోకి బావుంటుంది. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# మీ మధ్య డబ్బు గొడవలా..

మధ్య డబ్బు గొడవలా.. వైవాహిక జీవితంలో చికాకులు తలెత్తడానికి కారణం.. డబ్బు సమస్యలు కూడా. ఆ కారణంగా మీ బంధం విచ్ఛిన్నం కాకూడదంటే ఈ సూత్రాలను తప్పక పాటించాలంటారు నిపుణులు..

ఏ ఇంట్లో అయినా సరే. రాబడిని బట్టే ఖర్చులు ఉండాలి. లేదంటే ఆర్థిక క్రమశిక్షణ లోపించి ఒడుదొడుకులు తప్పకపోవచ్చు. ఇద్దరూ కలిసి కూర్చుని కుటుంబ అవసరాలను నిర్ణయించుకోండి. ఈ క్రమంలో ఇద్దరూ వేర్వేరు అభిప్రాయాలతో ఉండొచ్చు. కొన్ని సార్లు మీకు అవసరమనిపించింది మీ వారికి అనవసరంగా తోచొచ్చు. అలాగని వాదులాడుకోకండి. ఓపిగ్గా ఎదుటివారికి నచ్చచెప్పండి. అర్థం చేసుకుంటారు. దేనికైనా పట్టూ విడుపూ ఉండాలన్న విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు.

**క్రమశిక్షణ కావాలి: ...** మంచి జీవితం గడపాలన్నా, సమాజంలో మనుగడ సాధించాలన్నా డబ్బు కావాలి. అలాగని విచ్చలవిడిగా ఖర్చు చేయడం లేదంటే ప్రతి చిన్న విషయంలోనూ పిసినారితనం చూపించడం వంటివి వద్దు. చాలా సందర్భాల్లో ఇవే వాదులాటకు కారణమవుతాయి. చిన్న మొత్తాలను పొదుపు చేయడం, అనవసర ఖర్చులను తగ్గించుకోవడం, ఉన్నదానిలో సంతోషంగా ఉండటానికిప్రయత్నించడం వంటివి మీ భవిష్యత్తునే కాదు, మీ బంధాన్నీ సంతోషంగా ఉంచుతాయి.

**నమోదు చేయాల్సిందే :** ఇద్దరూ ఉద్యోగులైతే.. ఖాతాలో నెల జీతం జమ అయిన రోజు నుంచి తీసిన ప్రతి రూపాయి లెక్క రాయండి. అదనపు ఖర్చుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయండి ఈ పద్ధతి వల్ల డబ్బు ఎక్కడ వృథాఅవుతోందో అర్థమవుతుంది. చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఈ ఎమ్ఐలూ, బీమా పాలీలు, క్రెడిట్ కార్డు బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివన్నీ దగ్గర



ఉంచుకోండి. లేదంటే మీ ఖర్చుల్ని లెక్కేయడానికి, మీ పొదుపు వివరాలను పొందుపరచడానికి ఇప్పుడు ఎన్నో స్మార్ట్ యాప్‌లూ ఉన్నాయి. వాటిల్లో లాగిన్ అయితే సరి సులువుగా మీ లావాదేవీలు పట్టు చిక్కుతాయి. భవిష్యత్తు మీద భయంతో గొడవలు పడే పరిస్థితీ ఎదురుకాదు.

**. సంతోషాలూ ఉండాలి. ...** అలాగని సరదాలు కోల్పోవాల్సిన అవసరం లేదు. దానికీ కొత్త బడ్జెట్ పెట్టుకోండి. అలాగే అనుకోని అపదలూ ముంచుకురావచ్చు. ఇలాంటి వాటి కోసం కొంత సొమ్మును ప్రతి నెల పక్కన పెట్టండి. ❑





## బౌలింగ్ అటాక్‌కోసమే పేసర్లపై ఆర్సీబీ ఫోకస్

**బెంగళూరు:** ఐపిఎల్ మినీ వేలంలో ఆర్సీబీ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. బౌలింగ్ అటాక్ బలోపేతంచేసుకునేందుకు వేలంలోకి వచ్చిన ఫ్రాంచైజీ అంచనాలు లేని ప్లేయర్లపై భారీ ధర వెచ్చించింది. తమ నిర్ణయాలు సరైనవని ప్రణాళికప్రకారమే సొంతంచేసుకున్నామని ఆర్సీబీ కోచ్ ఆండీఫ్లవర్ అన్నాడు. వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ కోసం ఆర్సీబీ రూ.11.50 కోట్లు ఖర్చుచేసింది. అన్‌క్యాప్డ్‌ప్లేయర్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌యశ్‌దయాల్‌కోసంరూ.5 కోట్లు పెట్టింది. అలాగే లాకీ ఫెర్గుసన్‌పై రెండుకోట్లు, టామ్ కరన్‌పై 1.50 కోట్లు, సౌరభ్ చౌహాన్‌పై 20 లక్షలు, స్వప్నిల్ సింగ్ 20 లక్షలు పెట్టి వేలంలో కొనుగోలుచేసింది వేలంకంటే ముందే ముంబయి జట్టునుంచి కామెరాన్‌గ్రీన్‌ను ట్రేడింగ్‌చేసింది. గ్రీన్‌రాకతో మిడిలార్డర్ బలంపెరిగిందని, నాలుగైదు స్థానాల్లో గ్లెన్ మాక్స్‌వెల్, కామరెనాన్‌లు బ్యాటింగ్‌కు వస్తారన్నాడు ఆరోప్లేస్‌లో దినేశ్‌కార్తీక్, టాప్ ఆర్డర్‌లో డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్‌లు ఉంటారని గొప్ప బ్యాటింగ్‌ఆర్డర్ అని చెప్పుకొచ్చాడు. వేలానికి ముందు ఆర్సీబీ వదనద ఉన్న వారు ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్‌కోహ్లీ, కామరాన్‌గ్రీన్, రజత్‌పటీదార్, అనుజ్‌రావత్, దినేశ్‌కార్తీక్, సుయాస్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్‌శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్‌కుమార్, విజయ్‌కుమార్ వైషాక్‌లున్నారు. వదిలేసిన వారిలో హసరంగ, హర్షల్, హేజిల్‌వుడ్, పిన్ అలెన్, బ్రేస్‌వెల్, విల్లీ, పార్నెల్, సోనుయాదవ్, షాబాజ్ అహ్మద్, అవినాశ్‌సింగ్, సిద్ధార్థ్‌కౌల్, కేదార్‌జాదవ్‌లున్నారు.

## షమీ లేకున్నా భారత్‌తో పోటీ సవాలే!

### సఫారీ కెప్టెన్ టెంబా బవుమా



**సెంచూరియన్:** స్టార్‌పేసర్ మహ్మద్ షమీ జట్టులో లేకున్నా టీమిండియా బౌలింగ్ లైనప్ పటిష్ఠంగా ఉందని సౌతాఫ్రికా టీమ్ కెప్టెన్ టెంబా బవుమా అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్2023-25లో భాగంగా సొంతగడ్డపై జరిగేరెండు టెస్టల సిరీస్‌లో పరానయటకభారత్‌తో సౌతాఫ్రికా రెడీ అవుతోంది. ఈ సిరీస్‌లోని తొలిమానయచ్ మంగళవారం సెంచూరియన్ వేదికగా జరుగుతోంది. ఈ మ్యాచ్‌నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన టెంబా బవుమా మహ్మద్‌షమీ లేకున్నా భారత బౌలింగ్ దళం పటిష్ఠంగానే ఉందన్నాడు. గడచిన ఐదు పదేళ్లలో టెస్ట్‌ల్లో భారత్ అద్భుత విజయాలు సాధించిందన్నాడు. వారి బౌలింగ్ అటాక్‌పటిష్ఠంగా మారడం వల్లే ఇది సాధ్యమైందని బవుమాచెప్పాడు. భారత్‌ను ఓడించాలంటే తీవ్రంగా కృషిచేయాలని, క్రికెటర్లుగా మంచి ప్రత్యర్థితో ఆడాలనే కోరుతామని, షమీ బౌలింగ్‌లో మాజట్టులో చాలా మంది బ్యాటర్లు ఆడాలనే కోరతారని అయితే గాయం కారణంగా రానప్పటికీ టీమిండియా బలంగానే ఉందని అన్నాడు. బౌలింగ్ ఎవరుచేసినా మమ్మల్ని ఒత్తిడికి గురిచేస్తారని, సొంతగడ్డపై ఆడటం సానుకూల అంశమే అయినా బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న భారత్‌తో పోటీ సవాల్‌లాంటిదేనన్నాడు. ఇరుజట్లమధ్య జరిగే తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి వస్తోంది. ఈ మ్యాచ్ ఝరిగే సెంచూరియన్‌లో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం కూడా వర్షంపడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే సెంచూరియన్ మైదానాన్ని పూర్తిగా కవర్లతోకప్పి ఉంచారు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు ఉమన్ ఇండియా రెడీ

**న్యూఢిల్లీ:** వుమన్ ఇండియా మరో సిరీస్‌కు సిద్ధం అయింది ఇంగ్లండ్, ఆసీస్ టెస్టుల్లో ఆ జట్లను చిత్తుగా ఓడించి రికార్డుసృష్టించింది. స్వదేశంలో ఆసీస్‌తోజరిగే టి20 వన్డే సిరీస్‌లకు భారతమ హిళాజట్టును బిసిసిఐప్రకటించింద.ఇ నలుగురు అన్‌క్యాప్‌నడ ప్లేయర్లకు వన్డే జట్టులో చోటు దక్కింది. టి20ల్లో అరంగేట్రంచేసిన శ్రేయాంక పాటిల్, టిటాస్‌సాధు, సైకా ఇషాక్ వన్డేజట్టులోకి వచ్చారు. మరోవైపు 20 ఏళ్ల మన్నత్‌కశ్యకు వన్డే, టి20 జట్లలో ఛాన్స్ దక్కింది. స్వదేశంలో టీమిండియా ఆసీస్ జట్టుతోమూడు వన్డేలు, మూడు టి20లు ఆడుతుంది. ఈనెల 28 నుంచి వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది. అన్ని వన్డేలు ముంబయిలోని వాంఖడే స్టేడియంలోనే జరుగుతాయి. టి20 సిరీస్ జనవరి ఐదవ తేదీనుంచి ప్రారంభం కానుంది. అన్ని టి20 మ్యాచ్‌లు ముంబయిలోని డివై పటేల్‌స్టేడియంలో జరుగుతాయి. వన్డే జట్టులో హార్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తశర్మ, యస్తికాభాటియా, రిచాఘోష్, అమంజోత్‌కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, రేణుకాసింగ్ ఠాకూర్, టిటాస్ సాధు, పూజావస్త్రాకర్, స్నేహ్‌రాణా, హార్లీన్ డియోల్‌లు ఉన్నారు.



## ఎల్ఎస్జీ మెంటార్‌గా సురేష్ రైనా?



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌లో సురేష్‌రైనా కొత్త పాత్రలో కనిపిస్తున్నాడు. ఈసారి చెన్నైజట్టుకు కాకుండామరోజట్టుకు సేవలందిస్తున్నట్లు తెలిసింది. లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరున్న సురేష్‌రైనా ఇప్పటికే ఎల్ఎస్జీతో ఒపనపందంచేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికితోడు రైనా చేసిన ట్వీట్‌కూడా బలంచేకూరుస్తోంది. అది అంతా అబద్ధం అని నెట్టింట వైరల్ అయితే అది నిజం ఎందుకు కాకూడదు అని రైనా చేసిన ట్వీట్‌తో ఎల్ఎస్జీ మెంటార్‌గా వెళుతున్నాడన్నది నిజం అని తెలుస్తోంది. ఇప్పటివరరకూ మాజీ ప్లేయర్ గౌతమ్‌గంభీర్ ఉన్నాడు. వేలానికి ముందు ఆ పదవికి రాజీనామాచేసి తన పాతజట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో డీల్‌కుదుర్చుకున్నాడు.గంభీర్‌స్థానం రైనాతోభర్తీచేసేందుకు ఎల్ఎస్జీ సిద్ధం అవుతోంది. ఐపిఎల్‌లో రైనాకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకూ సీఎస్కే తరపున ఆడిన ఈ లెఫ్ట్‌హ్యాండర్ 2016, 2017లలో గుజరాత్ లయన్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సిఎస్కే బ్యాన్ పూర్తయ్యాక మళ్లీజట్టుతరపున వచ్చాడు. 2022 సీజన్‌కుముందు రిటైర్మెంట్ పలికాడు. అప్పటినుంచి వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు.

## దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లదే ఆధిపత్యం

### మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్



**సెంచూరియన్:** భారత్ ప్రొటీస్‌జట్లమధ్య జరిగే తొలిటెస్ట్‌పై మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్‌శర్మ మీడియాతోమాట్లాడాడు. ఈసిరీస్‌ను విజయంతోఆరంభించాలని చూస్తున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లు ఆధిపత్యంతో ఉంటారన్నాడు. సఫారీ పిచ్‌లు పేసర్లకు అనుకూలంగా ఉంటాయని, బౌన్స్ ఎకునకవగా ఉండే వికెట్‌పై పేసర్లు పట్టు సాధిస్తారన్నాడు. మానయచ్‌జరుగుతున్న కొద్దిపిచ్‌పై పగుళ్లు వల్లబానయటర్లకు కష్టం అవుతుందని,మ్యాచ్‌జరిగే ఐదురోజులు మొత్తంపిచ్ ఒకేలా ఉంటుందని, ఐదు రోజులూ బంతి బౌన్స్ అవుతూనే ఉంటుందన్నాడు. ప్రతిరోజూ బౌలర్లను ఎదుర్కొనడం సవాలేనని, గతంలో ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ప్రస్తుతంజట్టులో చాలామంది సీనియర్లు ఉన్నారని, ఇలాంటపరిస్థితుల్లోప్రొటీస్ క్వాలిటీ బౌలింగ్ అటాక్‌పైచేయి సాధించడం అంత ఈజీ కాదని, ఇలాంటిపరిస్థితుల్లోనే అద్భుతంగా పోరాడి విజయం సాధిస్తే సంతోషంగా ఉంటుందన్నాడు టెస్టుకు సిద్ధం కావడానికి మంచి సమయం ఉందని, విజయం సాధించేందుకుప్రయత్నిస్తామని రోహిత్ అన్నాడు.

## ధోనీ రికార్డుపై కన్నేసిన రోహిత్

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ ఓటమి తర్వాత రెస్ట్‌లో ఉన్న కెప్టెన్‌రోహిత్‌శర్మ మళ్లీ టెస్ట్ సిరీస్‌తో సిద్ధం అయ్యాడు. రోహిత్‌తోపాటు సీనియర్ ఆటగాల్లు విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా ఈసిరీస్‌లోభాగం కానున్నారు. మంగళవారంనుంచి సెంచరియన్ వేదికగా జరిగే తొలిటెస్టుతోసిరీస్ షురూ అవుతోంది. ఈటెస్టుకుముందు రోహిత్‌శర్మను అరుదైన రికార్డు ఊరిస్తోంది. మొదటి టెస్ట్‌లో హిట్‌మ్యాన్ రెండు సిక్స్‌లు కొడితే టెస్టుక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో భారత ఆటగాడిగా రికార్డుల కెక్కుతాడు. ఈక్రమంలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీని రోహిత్ అధిగమిస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ 77 సిక్స్‌లు, ధోనీ 78 సిక్స్‌లు బాదు. ఇక ఈ అరుదైన ఘనత సాధించిన జాబితాలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 90 సిక్స్‌లతో తొలిస్థానంలో ఉన్నాడు.

## బాక్సింగ్‌డే టెస్టుకు భారీ వర్షం ముప్పు


### నేడు టీమిండియా వర్సెస్ సౌతాఫ్రికా తొలిటెస్ట్



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 23-25లోభాగంగా ఆతిథ్య దక్షిణానరఫికాతో రెండు టెస్టల సిరీస్ ఆడనుంది. మంగళవారం జరిగే బాక్సింగ్‌డే టెస్ట్‌కు విజయమే లక్ష్యంగా బరిలోకి వస్తోంది.అయితే ఈ బాక్సింగ్ డే టెస్టుకు భారీ వర్షం అడ్డంకి అవుతోంది. మంగళవారం కూడా భారీ వర్షం పడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు.

వర్షం కారణంగా టీమిండియా తమ చివరి ప్రాక్టీస్ సెషన్‌ను రద్దుచేసుకుంది. మ్యాచ్‌జరిగే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షంకురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తొలిరోజు ఆటపూర్తిగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిరోజే కాకుండా రెండోరోజు ఆటకూడా రద్దయ్యే అవకాశాలున్నాయి. వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం కలిగి ప్రారంభం అయితే పిచ్‌పూర్తిగా బౌలర్లకు సహకరిస్తుంది. పేసర్లు స్వింగ్, రివర్స్ స్వింగ్‌తోనిప్పులు చెరుగుతారు పేస్‌కు అనుకూలంగా ఉండే దక్షిణాఫ్రికా పిచ్‌లపై బ్యాటింగ్ బ్యాటర్లకు సవాలే. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలు బరిలోకి దిగుతున్నారు.

## కార్పొరేట్ల డిమాండ్‌పై ఫిట్చ్ రేటింగ్ ఓకే!



**ముంబై, డిసెంబరు 25:** భారతదేశ స్థితిస్థాపక ఆర్థిక వృద్ధి కార్పొరేట్ల డిమాండ్‌ను పెంచుతుందని ఫిట్చ్ రేటింగ్ అంచనా వేసింది. ఇది 2023లో కార్పొరేట్ల పటిష్ఠ పనితీరును అనుసరిస్తుందని పేర్కొంది. భారత కార్పొరేట్ల కీలక విదేశీ మార్కెట్లలో వృద్ధి మందగించడం నుంచి బలహీనతను భర్తీ చేస్తుందని అంచనా వేసింది. ఈ విషయంపై క్రెడిట్ రేటింగ్ సంస్థ ఇండియా కార్పొరేట్లు సెక్టార్ ట్రెండ్స్ 2024 పేరుతో విడుదల చేసిన నివేదికలో ప్రస్తావించింది. పెరుగుతున్న డిమాండ్, ఇన్‌పుట్ ధర ఒత్తిడిని తగ్గించడం వల్ల వచ్చే ఆర్థిక సంవత్సరంలో మార్చి 2025 ముగిసే నాటికి కార్పొరేట్ల మార్జిన్లు పెరుగుతాయని ఫిట్చ్ పేర్కొంది. బలమైన దేశీయ డిమాండ్ వృద్ధితో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6.5శాతం జిడిపి వృద్ధితో భారత్, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా ఉంటుందని ఫిట్చ్ తన అంచనాల్లో తెలిపింది. ఇది సవాలుగా ఉన్న గ్లోబల్ బ్యాక్‌డ్రాప్, లిక్విడిటీ తగ్గినప్పటికీ సానుకూలతలను కొనసాగిస్తోంది. సిమెంట్, విద్యుత్, పెట్రోలియం, ఉత్పత్తులు వంటి రంగాలు 2023లో అధిక-ఫ్రీక్వెన్సీ డేటాతో బలమైన డిమాండ్‌ను కరోనా మహమ్మారి ముందు స్థాయిల కంటే ఎక్కువగా కొనసాగుతాయని భావిస్తోంది. భారత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకోవడం వల్ల స్టీల్ డిమాండ్ కూడా పెరుగుతుందని ఫిట్చ్‌పేర్కొంది. యుఎస్, యూరోజోన్‌లో మందగమనం ఐటిసేవలవృద్ధిని తగ్గించే అవకాశం ఉందని పేర్కొంది. దేశీయ ఆటోవిక్రయాల పరిమాణం పెరగడం ఆటో సరఫరాదారుల ఆదాయాలను పెంచుతుందని ఫిట్చ్ పేర్కొంది.

## కార్పొరేట్ రంగాన్ని షేక్ చేసిన సిఇఒలు వీరే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** భారత సంతతికి చెందిన సిఇఒలకు 2023 నిజంగా గొప్ప సంవత్సరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆల్ఫాబెట్, గూగుల్ సిఇఒ అయిన సుందర్ పిచాయ్‌కి 2023 సవాలుతో కూడిన సంవత్సరం అని



చెప్పుకోవచ్చు. తొలగింపులపై తన ఆందోళనను వ్యక్తం చేస్తూ, గూగుల్ చర్యలు పోటీని అణచి వేయడానికి ఉద్దేశించినవి కాదని సుందర్ పిచాయ్ ధృవీకరించారు. కార్పొరేట్ సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను చిత్తశుద్ధితో ఎదుర్కోవడం నాయకుడి బాధ్యత అని పిచాయ్ తన పారదర్శక చర్యల ద్వారా నిరూపించారు. మైక్రోసాఫ్ట్ గరిష్టస్థాయికి చేరుకున్న 2014 నుంచి సత్య నాదెళ్ల తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకున్నారు. అకస్మాత్తుగా సామ్ ఆల్ట్‌మన్‌ను ఓపెన్‌ఏఐ నుంచి తొలగించడంతో అతడిని నియమించుకోవడానికి అంగీకరించారు. వేగంగా నిర్ణయాలు తీసుకోవడం కార్పొరేట్ ప్రపంచంలో ఎంత ముఖ్యమో ఇది నిరూపిస్తోంది. అలాగే కంపెనీలో తలెత్తిన అనేక సమస్యలను సాఫీగా పరిష్కరించుకుంటూ విస్తరణను కొనసాగించారు. అలాగే కీలకంగా మారనున్న ఏఐ టెక్నాలజీ కోసం మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐ సంస్థలో దాదాపు 10 మిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేసింది. శంతను నారాయన్ ఫిగ్మాతో 20 బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసి కీలక పరిణామానికి తెరలేపారు. సాంప్రదాయక నిబంధనల నుంచి వైదొలగాలని, పని జీవిత సంబంధాన్ని సమతుల్యం చేసుకోవడానికి, నిర్ణీత కాలం పాటు పని చేయడానికి వ్యక్తి స్వేచ్ఛను నిర్ధారించడానికి అతను తన దూరదృష్టిని కూడా వ్యక్తం చేశారు. ఈ విధానం ఉద్యోగి అవసరాలు, ప్రాధాన్యతల చిక్కులపై అతని అవగాహనను ప్రతిబింబిస్తుంది. ఐఐటి కాన్పూర్ విద్యార్థి అరవింద్ కృష్ణ ఐబిఎం సిఇఒగా కొనసాగుతున్నరు. రిటర్న్-టు-ఆఫీస్ సమస్యపై అతన్ని మెచ్చుకోదగిన చర్యల్లో ఒకటి కంపెనీ కార్యాలయంలో నేరుగా పని చేసే విధాన్నా స్పష్టం చేయడం, వర్క్ ఫ్రమ్ హోం వంటి రిమోట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లుఉద్యోగుల పురోగతిని ప్రభావితం చేస్తున్నాయని సూచిస్తుంది. బెటర్ డాట్‌కామ్ సిఇఒ అయిన తర్వాత విశాల్ కార్గ్ ఉద్యోగులను ప్రభావితం చేసే నిర్ణయాలపై దృష్టిపెట్టారు. భారత్, యుఎస్‌లో 4వేల మందిని తొలగిస్తున్న సమయంలో విశాల్ గార్గ్ చర్యలకు మద్దతుతో పాటు విమర్శలు కూడా వచ్చాయి. నాయకత్వంలో అతని విస్తృతమైన అనుభవం నేర్చుకోవడం, ఆవిష్కరణల పట్ల నిబద్ధతను చూపింది.

## తుదిదశకు రిలయన్స్-డిస్నీ డీల్ !



**ముంబై, డిసెంబరు 25:** భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ బిజినెస్ విభాగంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత వారం లండన్‌లో వాల్ట్ డిస్నీ-రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య నాన్-బైండింగ్ ఒప్పందం జరిగింది. దీంతో రిలయన్స్ డిస్నీస్టార్ కొనుగోలు చివరి అంకానికి చేరుకున్నట్లవుతుంది. గతవారం రిలయన్స్-వాల్ట్ డిస్నీ మధ్య జరిగిన ఒప్పందం తర్వాత సంయుక్త ప్రకటన చేశాయి. వచ్చే యేడాది ఫిబ్రవరి నాటికి రిలయన్స్-డిస్నీస్టార్ మెర్జర్ పూర్తవుతుందని తెలిపాయి. మెగా విలీనం తర్వాత రిలయన్స్ యాజమాన్యంలోని వయాకామ్18కు స్టార్ ఇండియా సబ్సిడరీ అవుతుంది. దీంతో వయాకామ్18కు 51వాటా స్టార్ ఇండియాకు 49 శాతం వాటా చేరిపోతుంది. ఈ డీల్‌లో జియో సినిమా కూడా చేరనుంది. రెండు సంస్థలు విలీనంలో మేజర్ వాటా దక్కించుకోవాలని రిలయన్స్ భావిస్తోంది. ఇందులో భాగంగా కంట్రోలింగ్ స్టాక్స్ కోసం నగదు చెల్లించాలని రిలయన్స్ ప్రయత్నిస్తుందని సమాచారం. ఈ ఒప్పందం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌కు మరింత వృద్ధి జరగనుందని పరిశ్రమ వర్గాల ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వెయ్యి మందిని తొలగించిన పేటిఎం


**వాషింగ్టన్, డిసెంబరు 25:** స్టార్టప్ కంపెనీల్లో వరుస తొలగింపులు ఉద్యోగుల జీవితాల్లో విషాదాన్ని మిగులుస్తున్నాయి. ప్రధానంగా అనేక కంపెనీలు తమ ఖర్చుల తగ్గింపుపై దృష్టిసారిస్తూ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఫిన్‌టెక్ పేమెంట్స్ దిగ్గజం పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ అనేక విభాగాల్లో వెయ్యి మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ సంఖ్యపై వివాదం ఉన్నప్పటికీ తొలగింపులు జరిగినట్లు మాత్రం అంగీకరించింది. లిస్టెడ్ కంపెనీ తన వివిధ వ్యాపారాలను పునర్నిర్మించడంతో ఖర్చులను తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నందున తొలగింపులు వచ్చాయి. అయితే ఈ ప్రక్రియ గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నట్లు అంతర్గత సమాచారం ద్వారా వెల్లడైంది. విజయ్ శేఖర్ శర్మ స్థాపించిన పేటిఎంలో ఉద్యోగుల తొలగింపులు మొత్తం ఉద్యోగుల సంఖ్యలో కనీసం 10శాతాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. కంపెనీ రుణ వ్యాపారం గత సంవత్సరం లేదా అంతకంటే



ఎక్కువ కాలంగా పెద్ద ఎత్తున విస్తరించిన తర్వాత ఉద్యోగాల కోతలో ఎక్కువ భాగం కనిపించిందని నమ్ముతారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిబ్బంది ఖర్చులలో 10-15శాతం ఆదా చేయాలని పేటిఎం భావిస్తున్నట్లు చెప్పారు. పేటిఎం ప్రధాన పేమెంట్స్ వ్యాపారం రాబోతే యేడాదిలో మ్యాన్‌పవర్ 15 వేలు పెరగవచ్చని ప్రతినిధి సూచించారు. కంపెనీ తన కార్యకలాపాలను ఏఐ-పవర్డ్ ఆటోమేషన్‌తో మారుస్తోందని, వృద్ధి, ఖర్చుల విషయాల్లో సామర్థ్యాన్ని పెంచడానికి పునరావృతమయ్యే టాస్క్‌లు, పాత్రలను తొలగిస్తోందని ఆయన తెలిపారు. కంపెనీ ఇప్పుడు తన సంపద నిర్వహణ నిలుపు కోసం కొత్త ఉత్పత్తులను నిర్మించడంపై దృష్టిసారిస్తోందని నివేదిక పేర్కొంది.

## ప్రగతిపథంలో 'ఎన్‌ఐఎన్‌ఎల్'

**ముంబై, డిసెంబరు 25:** ప్రభుత్వం నుంచి టాటా గ్రూప్ చేతికి వచ్చిన తర్వాత నీలాచల్ ఇస్పాత్ నిగమ్ (ఎన్‌ఐఎన్‌ఎల్)కు మంచి రోజులు వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో కంపెనీ ఆవరణలో పాములు, తేళ్లు తిరిగేవని సంస్థ ఎండి అండ్ సిఇఒ సుధీర్ కుమార్ మెహతా గుర్తు చేసుకున్నారు. స్థలమంతా పొదలతో నిండి, యంత్రాలు తుప్పుపట్టినట్లు చెప్పారు. పలు సవాళ్లను ఎదుర్కొని కేవలం 90 రోజుల్లోనే మూలనపడిన యూనిట్‌ను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు. అప్పుడు అప్పులతో సతమతమవుతున్న ఎన్ఐ ఎన్ఎల్ ఇప్పుడు ఆర్థికంగా మంచి పనితీరు కనబరుస్తోందని తెలిపారు. ఏప్రిల్-సెప్టెంబర్ లేదా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో దాదాపు 3వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు వెల్లడించారు. ఆగస్టులో టేక్ ఓవర్ అగ్రిమెంట్ ప్రకారం ఉద్యోగులందరికీ మొత్తం జీతం చెల్లించామని స్పష్టం చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు 120 కి.మీ. దూరంలోని కళింగనగర్‌లో



ఎన్‌ఐఎన్‌ఎల్ ఉంది. సంవత్సరానికి ఒక మిలియన్ టన్నుల ఉక్కు తయారీ సామర్థ్యం కలిగిన ఈ యూనిట్ నిధుల కొరత సహా పలు కారణాలతో మూడేళ్లపాటు మూతపడింది. టాటా గ్రూప్ దీన్ని చేజిక్కించుకున్న అనంతరం జంషెడ్‌పూర్, మేరమండలిలోని టాటా స్టీల్‌కు చెందిన సాంకేతిక మరియు మెకానికల్ నిపుణులు ఎన్‌ఐఎన్‌ఎల్ బ్లాస్ట్ ఫర్నేస్‌ను అక్టోబర్ 11, 2022న పునఃప్రారంభించారు.

## వాణిజ్యం

### రాజకీయ పార్టీలకు వేదాంత 200 కోట్లు విరాళం!

**ముంబై, డిసెంబరు 25:** భారీ అప్పులతో వేదాంత లిమిటెడ్ సతమతమవుతోంది. దీంతో డీమెర్జర్, నిధుల సమీకరణ వంటి దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇవి కొంతమేర ఉపశమనం కలిగించినట్లే కనిపిస్తోంది. అయితే ఆ కంపెనీ చేసిన ఓ పని ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయ పార్టీలకు 200 కోట్లు విరాళం ఇచ్చేందుకు వేదాంత బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకోసం గతేడాది జూన్‌లో అంగీకరించిన 57కోట్ల పరిమితిని పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. నేరుగా ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా మరియు ఎలక్టోరల్ బాండ్‌లకు సబ్‌స్క్రిప్షన్ ద్వారా ఈ వ్యవహారాన్ని పూర్తి చేసేందుకు కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ మరియు వైస్



చైర్మన్ నవీన్ అగర్వాల్‌కు అధికారం ఉన్నట్లు వెల్లడించింది. 29వ విడత ఎలక్టోరల్ బాండ్ విక్రయాలను ప్రారంభించేందుకు రెండు రోజుల ముందు అంటే నవంబరు 4న వేదాంత బోర్డు ఈ తీర్మానాన్ని ఆమోదించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిల మధ్య నవంబర్ 20న ఎలక్టోరల్ బాండ్ల విక్రయాలు ముగిసినట్లు నివేదిక పేర్కొంది. రాజకీయ నిధుల్లో పారదర్శకత తీసుకొచ్చే ప్రయత్నాల్లో భాగంగా పార్టీలకు ఇచ్చే నగదు విరాళాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్టోరల్ బాండ్ల పథకం 2018లో నోటిఫై చేయబడింది. ఇలా మొత్తం మీద ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు వేదాంత 457 కోట్లు అందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 155 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.